తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నిజామాబాద్ fb.com/vaartha

PUBLISHED FROM NIZAMABAD, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA,ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

27-4-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 86 పేజీలు : 10+4 వెల : 6.50


మాయిల్ గత వారంతో జిల్లా పై టెస్ట్స్

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు

సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు

ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

విద్యుత్ ఆర్టిజన్ల సమ్మెవిరమణ

తెలంగాణ 'సోనా'కు దేశవ్యాప్త డిమాండ్

6లో




# పేలిన పాతర

## ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఘాతుకం

## 10 మంది జవాన్లు, డ్రైవర్ హతం

## దురదృష్టకర చర్య: సిఎం భూపేష్ బఘేల్

## కేంద్రహోంమంత్రి అమిత్‌షా ఆరా



పాతర దాడిలో ధ్వంసమైన వాహనం

**భద్రాచలం, ప్రభాతవార్త:** ఛత్తీస్‌ఘడ్‌లో మావోయిస్టులు మరోసారి పంజా విసిరారు. అదును చూసి భద్రత బలగాలపై దాడులకు దిగిన మావోయిస్టులు మరో ఘాతుకానికి పాల్పడ్డారు. దంతేవాడు జిల్లాలోని అరన్‌పూర్ ప్రాంతంలో బుధ వారం జవాన్లు ప్రయాణిస్తున్న మినీ బస్సును ఐఈడీ మందు పాతర పెట్టి పేల్చేశారు. ఈ ఘటనలో 11 మంది జవాన్లు అక్కడిక్కడే మృతిచెందారు. మరికొందరు క్షతగాత్రులయ్యారు. మరణించిన జవాన్లను డిఫెన్స్ రీసెర్చ్‌కు ≫7

తెలంగాణ రోల్ మోడల్



యాజిటేటర్‌గా, అడ్మినిస్ట్రేటర్‌గా తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసి చూపించిన సిఎం కెసిఆర్ దేశానికే రాష్ట్రాన్ని ఒక రోల్ మోడల్‌గా నిలబెట్టారు. -మంత్రి కెటిఆర్

# హ్యాట్రిక్ ఖాయం



## 100 సీట్లు గెలుస్తాం

### పార్టీ పేరు మారినా.. అజెండా మారలేదు

### సిఎం కెసిఆర్ నీడను తాకే స్థాయి కూడా విపక్ష నేతలకు లేదు

### జూన్ నుంచి విద్యార్థి, యువజన సమ్మేళనాలు

### మే1న కార్మిక దినోత్సవం నిర్వహించి కేంద్రాన్ని ఎండగడతాం

### 'వార్త'కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో మంత్రి కెటిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఏప్రిల్26:** 'మా పార్టీ పేరు మారవచ్చు గానీ, లక్షణం మారలేదు, మా పార్టీ డిఎన్ఎ మారలేదు. మా నాయకుడు మారలేదు, మా అజెండా మార లేదు. మా సిద్ధాంతం మారలేదు, మా పనితీరు మార లేదు. ఎన్నికల గుర్తు కూడా మారలేదు. దూడ పుట్టినప్పుడు లేగ దూడ అంటాం, పెరిగి పెద్దయ్యాక కోడె గిత్త అంటాం, కానీ లక్షణం మారదు. మా పార్టీ విషయం అంతే, హైదరాబాద్ కేంద్రంగా జాతీయ రాజకీయాలు చేయొద్దని ఎక్కడా నిబంధన కూడా లేదు. ఇటీవల ప్రకాశ్ అంబేడ్కర్ హైదరాబాద్‌కు వచ్చినప్పుడు హైదరాబాద్‌ను రెండోరాజధాని చేయాలని అంబేడ్కర్ చెప్పిన విషయాన్ని ≫2

# అన్నదాత ఆగమాగం

### రైతులను వెంటాడుతున్న వర్షాలు

### కుంభవృష్టి వానలతో చేతికి వచ్చిన పంటనష్టం

### మరో ఐదు రోజుల వర్షసూచనతో ఆందోళన

7లో

# 9 లక్షల ఎకరాల్లో పంటనష్టం

### రైతాంగాన్ని తక్షణమే ఆదుకోండి

### యాసంగి సీజన్‌లోనే ఇంతనష్టం ఇది రెండోసారి

### సిఎం కెసిఆర్‌కు బండి సంజయ్ బహిరంగ లేఖ




**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో అకాల వర్షాలతో తీవ్రంగా నష్టపోయిన రైతాంగాన్ని తక్షణమే ఆదుకోవాలని బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండిసంజయ్‌కుమార్ సిఎం కెసిఆర్‌ను కోరారు. ఈ మేరకు సిఎం కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. యాసంగి సీజన్‌లోనే రైతులు పంట నష్టపోవడం ఇది రెండోసారి అన్నారు. ఈ సీజన్‌లో తొమ్మిదిలక్షలకు పైగా ఎకరాల్లో పంట దెబ్బతిన్నదని, గత మూడు సంవత్సరాలలో మొత్తం 37 లక్షలకు పైగా ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందన్నారు ≫2

# అవినాష్ విచారణ నేటికి వాయిదా

### ఎర్ర గంగిరెడ్డి బెయిల్ రద్దుపై నేడు హైకోర్టు తీర్పు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో సహ నిందితుడుగా వున్న కడప ఎంపి అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో విచారణ మరోసారి వాయిదా పడింది. దీనిపై మంగళవారం నాడు విచారణ జరగాల్సి వుండగా సుప్రీం కోర్టు ఆదేశాలు అందని కారణంగా బుధవారానికి వాయిదా పడడం తెలిసిందే. కాగా బుధవారం ఉదయం అవినాష్‌రెడ్డి తరపు న్యాయ వాదులు తమ క్లయింట్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ ≫2

## వారం - వర్జ్యం

**27-4-2023 గురువారం**

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం, వైశాఖ మాసం, శుక్ల పక్షం, కార్తి అశ్వని
సప్తమి మ.12-45; పునర్వసు ఉ.06-26
వర్జ్యం మ.03-17 ల 05-03
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** విదేశీ వస్తువులు కొనుగోలు. విలాసవంతమైన జీవితం పట్ల ఆసక్తి.

**వృషభం:** ఆకస్మిక ధన లాభం. ధార్మిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**మిథునం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. చర్చలు ఫలిస్తాయి.

**కర్కాటకం:** క్రయ-విక్రయాలు సామాన్యం. రుణాలు తీరుస్తారు. స్త్రీలకు సమస్యలు.

**సింహం:** ఉన్నతాధికారం లభిస్తుంది. శత్రువులపై విజయం సాధిస్తారు.

**కన్య:** సంతానాభివృద్ధి సంతృప్తికరం. ఆదాయానికి మించిన ఖర్చులుంటాయి.

**తుల:** ఆర్థికంగా బాగుంటుంది. శుభ కార్యాల్లో పాల్గొంటారు. ఉద్యోగులకు పదోన్నతి.

**వృశ్చికం:** వాహన యోగం. దంపతుల మధ్య అన్యోన్యత ఏర్పడుతుంది.

**ధనుస్సు:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్య సమస్యలుంటాయి.

**మకరం:** భోజన సౌఖ్యం. ఆరోగ్యం కుదుట పడుతుంది. ఆర్థిక లాభం.

**కుంభం:** దూర ప్రాంత ప్రయాణ సూచన. కుటుంబ గౌరవం వృద్ధి.

**మీనం:** చిరు వ్యాపారులకు లాభం. ఉద్యోగులకు ప్రశంసలు లభిస్తాయి.

*- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్*

# బాదల్‌కు ఘనంగా నివాళులు అర్పించిన ప్రధాని మోడీ



బుధవారం చండీఘర్‌లో బాదల్ భౌతికకాయం వద్ద ఘనంగా నివాళులర్పిస్తున్న ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** పంజాబ్ సిక్కు దివంగతనేత మాజీ ముఖ్యమంత్రి ప్రకాశ్‌సింగ్ బాదల్ భౌతికకాయాన్ని ప్రధాని మోడీ బుధవారం సందర్శించి నివాళులర్పించారు. మొహాలిలోని ప్రైవేటు ఆసుపత్రిలో తుదిశ్వాస విడిచిన మహానేతకు ఆయన ఘననివాళి అర్పించారు. బాదల్‌మృతికి సంతాపసూచకంగా పంజాబ్‌ప్రభుత్వం బుధవారం శెలవు ప్రకటించింది. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థలు, బ్యాంకులు రాష్ట్రంలో ఒక్కరోజు బాదల్‌కు గౌరవ సూచకంగా మూసివేసారు. చండీఘర్‌పోలీసులు కూడా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు పలు మార్గదర్శకాలు జారీచేసారు. అకాలిధల్‌పార్టీ కేంద్ర కార్యాలయం సెక్టార్ 28 నుంచి ఈ ట్రాఫిక్ సూచనలు అమలుకువస్తాయి. బాదల్‌భౌతిక కాయాన్ని కేంద్ర పార్టీకార్యాలయానికి సందర్శకుల వీక్షణార్థం తీసుకువస్తున్నారు. గురువారం ఆయన స్వగ్రామం ముఖ్త్‌సర్ జిల్లాలోని బాల్‌గ్రామంలో అంత్యక్రియలు నిర్వహిస్తారు. బాదల్ పంజాబ్‌కు ఐదుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేసారు. 1970ల్లో కేంద్ర మంత్రిగా కూడా పనిచేసారు. పార్టీరహితంగా ఆయన మృతికి వివిధ ప్రముఖులు,నాయకులు సంతాపాలుప్రకటించారు. ప్రధానిమోడీతోపాటు పంజాబ్ సిఎం భగవంత్‌సింగ్‌మాన్ ఇతర ప్రముఖులు సంతాపం ప్రకటించారు. రాష్ట్రంలో దిగ్గజనేతగా వెలుగొందన ప్రముఖ నేత తమకు లేకుండాపోయారని పంజాబ్‌సిఎం నివాళి అర్పించారు.

## ఇనయతుల్లా విచారణ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** సంచలనం రేపిన వై.ఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప జిల్లాకు చెందిన ఇనాయతుల్లా అనే వ్యక్తిని సిబిఐ అధికారులు బుధవారం విచారించారు. వివేకానంద రెడ్డి హత్య జరిగిన తరువాత ఆయన శవాన్ని ఇంటిలోని బాత్‌రూం నుంచి బయటకు తీ సుకు వచ్చిన వ్యక్తుల్లో ఇనాయతుల్లా కూడా ఒకరు. ఈ క్రమంలో వివేకానందరెడ్డి హత్య జరి గిన రోజున ఏం జరిగిందనే విషయాలను, వివేకా ఇంటికి ఎవరెవరు వచ్చారు...? అనే వివరాలను సిబిఐ అధికారులు ఇనాయతుల్లాను అడిగి తెలుసుకున్నట్లు సమాచారం. ఇందుకోసం కడప జిల్లాకు చెందిన ఇ నాయతుల్లాను సిబిఐ అధి కారులు ప్రత్యేకంగా హైదరాబాద్‌కు పిలిపించు కుని 3 గంటలకు పైగా ప్రశ్నించారని తెలిసింది. ఈ క్రమంలో ఇనాయతుల్లా వాంగ్మూలాన్ని సిబిఐ అధికారులు నమోదు చేశారని తెలిసింది.

# అవినాష్ విచారణ నేటికి వాయిదా

≫ చేబట్టాలని హైకోర్టు ధర్మాసనాన్ని కోరారు. అయితే దీనిపై స్పందించిన హైకోర్టు బుధవారం నాడు విచారించాల్సి న కేసు ల జాబితాలో అవినాష్ రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్ లేదని, దీంతో ఈ కేసును విచారించలేమని, గురువారం మధ్యాహ్నం మూడున్నర గంటల ప్రా ంతంలో విచారిస్తామని పేర్కొంది. ఇదిలావుండగా వివేకానంద రెడ్డి హత్య కేసులో ఎ1 ముద్దాయిగా వున్న ఎర్ర గంగి రెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో బుధవారం వాదనలు ముగిశాయి. వివేకా హత్య కేసులో గంగిరెడ్డి సాక్ష్యాలను తారుమారు చేస్తున్నాడని, సాక్షులను బెదిరిస్తున్నా డని, విచారణకు ఎంత మాత్రం సహకరించడం లేదని సిబిఐ తరపు న్యాయవాదులు పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. గంగిరెడ్డి బయట వుండడం మంచిది కాదని, సాక్షులను ప్రభావితం చేస్తున్నాడని, కేసును నీరుగార్చేందుకు ప్రయత్నిస్తున్నాడని సిబిఐ తరపు న్యాయవాదులు కోర్టుకు తెలిపారు. అ యితే ఈ వాదనలను గంగిరెడ్డి తరపు న్యాయవాది ఖండించారు. సిబిఐ న్యాయవాదులు చెబుతున్నదంతా కట్టుకథలని, ఇందులో ఎలాంటి వాస్తవాలు లేవని గంగిరెడ్డి తరపు న్యాయవాదులు వాదించారు, సిబిఐ అధికారులు విచారణకు పిలిచిన ప్రతీసారి తమ క్లయింట్ హాజరయ్యాడని, ఇప్పటి వరకు 72 సార్లు గంగిరెడ్డిని విచారించారని వారు హైకోర్టుకు విన్నవించారు. ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు దీనిపై గురువారం తీర్పు చెబుతామని పేర్కొంది. కాగా గతంలో గంగిరెడ్డి బెయిల్‌ను రద్దు చేయాలని సిబిఐ అధికారులు ఎపి హైకోర్టును కోరగా అక్కడి ధర్మాసనం తిరస్కరించడం తెలిసిందే. ఎపి హైకో ర్టు తీర్పుపై సిబిఐ సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. అయితే ఈలోపే వివేకా హత్య కేసు తెలంగాణకు బదిలీ అవడంతో సిబిఐ అధికారులు గంగిరెడ్డి బె యిల్ రద్దుపై ఇక్కడి హైకోర్టును ఆశ్రయించారు. గంగిరెడ్డి బెయిల్ రద్దుపై తెలంగాణ హైకోర్టు ఎలాంటి తీర్పు ఇవ్వనుందనే దానిపై ఉత్కంఠ నెలకొంది.

**ఉదయ్ కుమార్ రెడ్డి రిమాండు పొడిగింపు**

మరోవైపు వివేకానంద రెడ్డి హత్య కేసులో కడప ఎంపి అవినాష్ రెడ్డికి ముఖ్య అనుచరుడుగా వున్న ఉదయ్ కుమార్ రెడ్డి రిమాండును నాంపల్లిలోని సిబిఐ కోర్టు మరో రెండు వారాలు పొడిగించింది. వివేకా హత్య కేసులో రెండు వారాల క్రితం ఉదయ్ కుమార్ రెడ్డిని సిబిఐ అధికారులు అరెస్టు చేయడం తెలిసిందే. ఉదయ్ కుమార్ రెడ్డి ని అరెస్టు చేసిన తరువాత అవినాష్ రెడ్డి తండ్రి భాస్కర్ రెడ్డిని కూడా సిబిఐ అరెస్టు చేయడం విదితమే. వీరిద్దరిని ఆరు రోజుల పాటు కస్టడీలోకి తీసుకుని సిబిఐ అ ధికారులు విచారించి, ఆ తరువాత ఇద్దరిని తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

ఈ క్రమంలో సిబిఐ కోర్టు ఉదయ్ కుమార్ రెడ్డికి ఈ నెల 26వ తేదీ వరకు భాస్కర్ రెడ్డికి 28వ తేదీ వరకు రిమాండు విధించింది. ఉదయ్ కుమార్ రెడ్డి రిమాండు గడువు ముగియడంతో సిబిఐ అధికారులు బుధవారం ఉదయం సిబిఐ కోర్టులో న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. ఈ కేసును విచారించిన న్యాయమూర్తి ఉదయ్ కుమార్ రెడ్డికి మరోసారి రెండు వారాల రిమాండు విధించడంతో సిబిఐ అధికారులు తిరిగి చంచల్‌గూడ జైలుకు తరలించారు.

# హ్యాట్రిక్ ఖాయం

≫ కూడా గుర్తు చేశారు. జాతీయ పార్టీగా పురుడు పోసుకుని హైదరాబాద్ గడ్డ మీద నుంచే జాతీయ రాజకీయాలను శాసించే పరిస్థితి కూడా రావచ్చుని, ఈ దేశంలో ప్రజల దయ ఉంటే ఏదైనా సాధ్యమే' అంటూ భారత్ రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కల్వకుంట్ల తారాక రామారావు స్పష్టం చేశారు. బుధవారం ఆయన ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. మూడు మాసాలుగా మహారాష్ట్రలో బిఆర్ఎస్‌లో జిల్లా పరిషత్ ఛైర్మన్లు, మాజీ ఎంపీలు,మాజీ ఎమ్మెల్యేలు ఇలా అనేక మంది నేతలు చేరుతున్నారని, ఒక్క మహారాష్ట్రలోనే కాదు, దేశంలోనే రాజకీయ శూన్యత ఉందని, ప్రతిపక్ష పాత్ర నిర్వహణలో కాంగ్రెస్ విఫలమైందని పేర్కొన్నారు. దేశంలో కాంగ్రెస్,బిజెపి కాకుండా సరైన ప్రత్యామ్నాయ నాయకత్వం కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారని పేర్కొన్నారు. 2010లో మోడీ ఎవరు, గుజరాత్ మోడల్ పేరు చెప్పి 2014లో ఆయన కేంద్రంలో పిఎంగా గద్దెను ఎక్కి కూర్చున్నారని, కానీ ఆయనే శాశ్వతం కాదన్నారు. తెలంగాణ మోడల్‌ను ఇప్పుడు దేశ ప్రజలంతా కోరుకుంటున్నారని, ఉద్యమకారుడే,ఉత్తమ పరిపాలదక్షుడిగా ఉండి తెలంగాణను ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. రెండుసార్లు ముఖ్యమంత్రిగా ఉన్న సిఎం కెసిఆర్ ఈసారి మూడో సారి కూడా సిఎంగా అధికారంలోకి రానున్నారని, దక్షిణ భారత్‌లో మూడోసారి వరుసగా అధికారంలోకి వచ్చిన ఏకైక నేతగా కెసిఆర్ రికార్డుల్లోకి ఎక్కనున్నారని ఆయన పేర్కొన్నారు. మూడోసారి అధికారంలో రానుండటంతో దేశం మొత్తం మీద బిఆర్ఎస్‌కు మరింత ప్రతిష్ట పెరుగుతుందని స్పష్టం చేశారు. ఈసారి ఎన్నికల్లో 90 సీట్లకు తగ్గకుండా వంద సీట్ల వరకు బిఆర్ఎస్ గెలుస్తుందని, ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. తమకు ప్రధాన ప్రతిపక్షం కాంగ్రెస్ పార్టీయేనని, బిజెపికి ఈసారి 100 స్థానాల్లో కూడా డిపాజిట్లు రావని, క్రితంసారి ఆ పార్టీకి 108 స్థానాల్లో డిపాజిట్లు రాలేదని పేర్కొన్నారు. మేము చేసిన పనిని గడపగడపకు తీసుకెళ్ల గలిగితే తప్పకుండా 2023 అసెంబ్లీ ఎన్నికలో గెలుస్తామన్నారు.

**తెలంగాణ మాడల్ అంటే ఏమిటీ?**

అరుణ్ జైట్లీ బ్రతికి ఉన్నప్పుడు తామంతా ఆయనను కలిసేందుకు ఢిల్లీకి వెళ్లినప్పుడు ఉత్తమ ఉద్యమ కారుడు అధికారంలో ఉంటే ఉత్తమ పారిపాలనా దక్షుడు కాగలడు. ఈ విషయం కెసిఆర్‌లో చూస్తున్నానని, ఇలాంటి అవకాశం రావడం చాలా అరుదని చెప్పారు. తెలంగాణ మోడల్ అంటే 24 గంటల విద్యుత్‌ను రైతులకు ఉచితంగా ఇవ్వడం, తెలంగాణ తలసరి ఆదాయం జాతీయ స్థాయిలో 28 రాష్ట్రాల్లో అత్యధికంగా ఉండటం. ఒక లక్షా 24 వేల రూపాయల వరకు ఉన్న తలసరి ఆదాయాన్ని రూ. 3లక్షల వరకు తీసుకొచ్చాం. ఐటీ సెక్టార్‌లో 33శాతం ఉద్యోగాలు సృష్టించాం, 4లక్షల 50వేల ఉద్యోగాలు నిరుద్యోగులకు లభించడం తెలంగాణ మోడల్, ఇంటింటికి నీళ్ల ఇవ్వడం, విద్యుత్ సంక్షోభంలో ఉన్న రాష్ట్రాన్ని విద్యుత్ మిగులు రాష్ట్రంగా మార్చాం, అభివృద్ధికి సంబంధించి సమతుల్యమైన సమగ్ర,సమీకృత,సమ్మిళిత తెలంగాణలో సాధించాం. దేశంలో మూడు శాతం కంటే తక్కువగా ఉన్న తెలంగాణ పల్లెలు 30శాతం అవార్డులు గెలుచుకున్నాయి. 141 మున్సిపాలిటీలు ఉన్న తెలంగాణ 350కు పైగా మున్సిపాలిటీలు ఉన్న మహారాష్ట్రతో పోటీ పడి పట్టణ ప్రగతిలో అత్యధిక అవార్డులు సాధించాం. ఐటీ ఎక్స్‌పోర్ట్స్‌లో 50వేల కోట్ల నుంచి లక్షన్న కోట్ల వరకు పెరిగాం, వ్యవసాయ విస్తరణ కూడా అలాగే తెలంగాణలో పెరిగింది. పరిశ్రమల ప్రగతి కూడా బాగా పెరిగింది. ఇదంతా తెలంగాణ మోడల్ అని కెటిఆర్ వివరించారు. గ్రీన్ కవర్ గ్రోత్ కూడా 7.7శాతం దేశంలో ఏ రాష్ట్రం సాధించలేదన్నారు.

**తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సహకారం అందుతుందా?**

తెలంగాణ అభివృద్ధికి కేంద్ర సహకారం ఏమాత్రం అందడం లేదని కెటిఆర్ తెలిపారు. కేంద్రం తెలంగాణను శత్రు దేశంగా చూస్తుందన్నారు. రకరకాల వ్యవస్థలను అడ్డుపెట్టుకుని ఇబ్బంది పెడుతుందన్నారు. ఇంతా అడ్డుపడినా తెలంగాణను కేంద్రం గుర్తించక తప్పడం లేదన్నారు. తెలంగాణ ఫ్లోరైడ్ రహిత రాష్ట్రంగా మారిందని కేంద్రమే చెప్పింది. ఈ విషయాన్ని స్వయంగా కేంద్ర జలవనరుల శాఖ మంత్రి పార్లమెంట్‌లో ప్రకటించారు. రాష్ట్రం ఎంత అభివృద్ధి చెందినా ఎంత కొంత సమస్యలు ఉంటాయని, వాటిని పరిష్కరించుకుంటూ ముందుకు పోతామన్నారు. 22 ఏళ్లలో 14 సంవత్సరాల పాటు తెలంగాణ సాధన ఉద్యమాన్ని నడిపారు. దేశంలో రెండున్న శాత జనాభా ఉన్న తెలంగాణ ఇవ్వాల 5శాతం జిడిపి దేశానికి అందజేస్తుందన్నారు. జాతి నిర్మానానికి తెలంగాణ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రం పన్నులు జాతి నిర్మాణంలో పలు రాష్ట్రాలకు ఉపయోగపడుతున్నాయి, ఇది తెలంగాణకు గర్వకారణం కాదా? అని పేర్కొన్నారు. తెలంగాణ అనేది ప్రొడక్టివ్, కన్‌స్ట్రక్టీవ్, డైనమిక్ స్టేట్, డైనమిక్ లీడర్ కూడా ఉన్నారని పేర్కొన్నారు.

**జాతీయ పార్టీగా దేశంలో అన్ని చోట్ల పోటీ చేస్తారా?**

అజిటేటర్‌గా, అడ్మినిస్ట్రేటర్‌గా ఉండి తెలంగాణను ఎంతో అభివృద్ధి చేసి చూపించిన సిఎం కెసిఆర్ దేశానికే తెలంగాణను ఒక రోల్ మాడల్‌గా నిలబెట్టారని, దేశంలో ప్రజలు తెలంగాణ మోడల్‌ను కోరుకుంటున్నారు. అన్ని స్థానాల్లో పోటీ చేయాలనే నిబంధన కూడా లేదన్నారు. 75 ఏండ్లలో కాంగ్రెస్,బిజెపి పార్టీలు దేశానికి చేసిందేమీ లేదన్నారు. దేశాన్ని వినాశనం చేయడం ఆ పార్టీల పని, ఈ రెండు జాతీయ పార్టీల తీరును దేశ ప్రజలంతా ఇప్పటి వరకు చూశారు. ప్రత్యామ్నాయ దిశగా ప్రజలు చూస్తున్నారు. అంతెందుకు కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో గవర్నర్లతో ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఇబ్బందులు రావడం లేదు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో ఎలాగో గవర్నర్లతో ఇబ్బందే ఉండదు, బిజెపి,కాంగ్రెస్‌లకు దూరంగా ఉన్న ఇతర పార్టీల పాలిత రాష్ట్రాలకు గవర్నర్లతో ఇబ్బందులు వస్తున్నాయి. బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలు మినీ బహిరంగ సభల స్థాయిలో జరిగాయని, 27న తెలంగాణ భవన్‌లో పార్టీ ప్లీనరీ ఉంటుందని, ఈ సమావేశంలో పలు తీర్మానాలను ఆమోదిస్తామన్నారు.

**కాంగ్రెస్‌తో పొత్తు ఉంటుందా?**

కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ బిఆర్ఎస్‌తో పొత్తు ఉండదని చెబుతున్నారు. పొత్తు ఉంటదని ఆయనకు ఎవరు చెప్పారు. జాతీయ పార్టీలైన బిజెపి, కాంగ్రెస్ దేశానికి మంచి పాలన అందించడంలో పూర్తిగా విఫలమయ్యాయి. ఎట్టి పరిస్థితిలో బిజెపిని పక్కన పెట్టాలనే పేరుతో కాంగ్రెస్‌తో కలిసే ప్రసక్తే లేదని, ఈ రెండు పార్టీలకు ప్రత్యామ్నాయంగా తాము ముందుకు వెడతామన్నారు. దేశంలో ప్రజలంతా ఇది కోరుకుంటున్నారు. కెసిఆర్ దేశ నిర్మాణం మీద దృష్టి పెడితే, కాంగ్రెస్,బిజెపి నేతలు విధ్వంసాలను సృష్టించే పనిలో ఉన్నారన్నారు. ఒకరు సెక్రటేరియట్ కూలగడుతామంటే, ఇంకొకరు మరోటి కూలుస్తామంటారు. రాష్ట్రంలో విపక్షాలు తమ పార్టీలకు సిఎం అభ్యర్థి ఎవరో నిర్ధారించుకోలేకపోతున్నాయి. మాకు సిఎం అభ్యర్థి కెసిఆర్, మళ్లీ గెలుస్తున్నాం, బిజెపి,కాంగ్రెస్‌లకు ఎవరు ఉన్నారు. ఆ పార్టీల నేతలు సిఎం కెసిఆర్ నీడను కూడా తాకలేరని కెటిఆర్ వ్యాఖ్యానించారు. వారివి మరుగుజ్జు రాజకీయాలని పేర్కొన్నారు.

**ఢిల్లీలో ప్రధాని సీటు ఖాళీ లేదని అమిత్ షా అన్నారుగా?**

ఢిల్లీలో ప్రధాని సీటు ఖాళీ లేదని కేంద్ర మంత్రి అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై కెటిఆర్ స్పందిస్తూ, ఎవరూ శాశ్వతం కాదు, 2010 కంటే ముందు మోడీ ఎవరు? 2014 గుజరాత్ మోడల్ అంటూ ఊకదంపుడు ప్రచారాలు చేసుకుని పిఎం అయ్యారుగా అని అన్నారు. ఎందుకు సీటు ఖాళీ కాదు, ఎవరైనా ప్రజలు దయ దలిచినంత కాలమే. ప్రజలు నిర్దయ చూపితే అన్నీ సీట్లు ఖాళీ అవుతాయి. బిఆర్ఎస్ విస్తరణపై సిఎం కెసిఆర్ పూర్తి దృష్టి పెట్టారని, తెలంగాణ పథకాలపై దేశంలో అన్ని రాష్ట్రాల్లో చర్చ జరుగుతుందన్నారు. పలు రాష్ట్రాల్లో బిఆర్ఎస్ కార్యాలయాలను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు.

**టిఎస్‌పిఎస్సీ పేపర్ లీక్‌పై జ్యుడిషియల్ విచారణ జరిపిస్తారా?**

టిఎస్‌పిఎస్సీ పేపర్ లీక్‌పై జ్యుడిషయల్ విచారణ అవసరం లేదు. గుజరాత్‌లో వంద సార్లకు పైగా పేపర్ లీక్‌లు అయ్యాయి. అక్కడ జ్యుడిషియల్ విచారణ జరుపలేదు కదా. మంత్రులెవ్వరూ రాజీనామా చేయలేదు. అక్కడ కూడా సిట్‌నే వేశారు. అంతెందుకు మీడియా ముందే గ్యాంగ్‌స్టర్ కాల్చి చంపిన ఘటనపై కూడా విచారణ కోసం ఉత్తరప్రదేశ్ సిఎం యోగి ఆదిత్యానాథ్ కూడా సిట్‌నే నియమించారు. జూన్ మాసం నుంచి విద్యార్థి,యువజన సమ్మేళనాలు జరుపుతామని, రాష్ట్రంలో విద్యార్థులకు, యువజనులకు ప్రభుత్వం చేసిన పనులను చేపట్టడంతో పాటు, కేంద్రం యువతను ఎలా మోసం చేసిందో తెలియజేస్తూ వివరిస్తామన్నారు. మే 1న మేడే ఉత్సవాలు నిర్వహిస్తామని, కార్మిక సంక్షేమ రంగానికి సిఎం కెసిఆర్ చేపట్టిన కార్యక్రమాలను వివరిస్తామని తెలిపారు. ఇదే సమయంలో కేంద్రం ప్రభుత్వ రంగ సంస్థలను మూసివేసి ఉద్యోగాలను పోగొడుతున్న తీరును ఎండగడుతామన్నారు. ప్రతి వర్గానికి దగ్గరై 2023 అసెంబ్లీ ఎన్నికల్లో గెలుస్తామన్నారు.

**SINGAM KUIL RED WEDNESDAY**
DrawDate on:26/04/23

DAY - SINGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 734896
2nd Prize Rs.7000/- 05281
3rd Prize Rs.3500/-
00796 24143 31860 36373 39504
57136 64163 81032 92761 98927
4th Prize Rs.200/-
1935 1945 3912 4062 4340 4854 5607
5628 5813 7858
5th Prize Rs.100/-
0417 1980 3245 3779 4064 4694 5512
7033 8289 9044
6th Prize Rs.50/-
0080 1508 3022 3802 5744 7672 8972
0142 1517 3160 3980 5909 7886 9154
0292 1654 3279 4413 5915 7920 9351
0476 1801 3284 4445 6053 7926 9369
0538 1897 3348 4465 6182 7949 9580
0717 1974 3364 4787 6206 8023 9728
0719 2195 3408 5148 6245 8094 9791
0810 2201 3433 5202 6280 8142 9799
0838 2465 3463 5245 6536 8436 9809
0864 2629 3673 5262 6801 8478 9918
0890 2656 3685 5484 6983 8628
0944 2730 3716 5505 7001 8640
1021 2907 3725 5613 7011 8852
1245 2952 3781 5668 7068 8884
1289 2967 3796 5736 7141 8934

DAY - KUIL SERIES Dr No:184
1st Prize Rs.100000/- 229753
2nd Prize Rs.7000/- 81905
3rd Prize Rs.3500/-
08084 28344 32940 37095 43585
49393 52161 83712 83911 87464
4th Prize Rs.200/-
0141 0749 0934 2188 2250 3580 4614
6367 7234 8438
5th Prize Rs.100/-
0611 0922 2319 4513 5377 5422 6109
6916 7074 9251
6th Prize Rs.50/-
0102 1978 3844 5269 6948 8369 9338
0225 2022 3857 5303 6968 8398 9345
0374 2136 3975 5341 6990 8475 9361
0559 2148 4015 5369 7109 8544 9394
0743 2175 4030 5512 7119 8545 9722
0938 2318 4289 5579 7378 8724 9724
1005 2418 4344 5584 7446 8826 9743
1035 2539 4499 5909 7505 8831 9889
1291 2706 4508 6235 7535 8862 9944
1353 2900 4610 6249 7691 8864 9979
1357 3032 4689 6415 7720 8939
1526 3104 4795 6420 7831 9024
1683 3110 4907 6532 8181 9186
1906 3134 5160 6810 8293 9213
1950 3464 5206 6938 8296 9249

**ROSA DEAR PEARL WEDNESDAY**
DrawDate on:26/04/23

DAY - ROSA SERIES Dr No:184
1st Prize Rs.100000/- 513864
2nd Prize Rs.7000/- 92600
3rd Prize Rs.3500/-
03577 08277 28559 48015 49657
54012 55561 57109 62595 78907
4th Prize Rs.200/-
0708 1916 2320 2778 4219 6876 7065
7245 7448 7955
5th Prize Rs.100/-
0043 0729 0921 1375 3597 4807 6439
6550 8475 8691
6th Prize Rs.50/-
0291 2133 3321 4851 6011 7120 8717
0417 2237 3366 4862 6153 7195 8892
0435 2268 3453 4967 6178 7196 8979
0489 2461 3538 5015 6302 7215 9237
0569 2491 3743 5055 6313 7365 9274
0584 2592 3813 5060 6453 7486 9630
0839 2647 3965 5177 6511 7659 9699
0906 2671 4023 5191 6542 7730 9711
1051 2686 4040 5291 6588 7748 9781
1078 2771 4178 5294 6926 7792 9852
1091 2846 4191 5335 6952 7984
1172 2929 4349 5400 7007 8163
1380 3043 4400 5437 7022 8438
1715 3095 4401 5584 7079 8521
1883 3143 4809 5672 7082 8658

DAY - DEAR SERIES Dr No:184
1st Prize Rs.100000/- 342414
2nd Prize Rs.7000/- 95518
3rd Prize Rs.3500/-
29002 41488 46111 48451 59037
60661 82202 87248 87655 92854
4th Prize Rs.200/-
0322 0540 2032 2197 2684 3381 4547
5822 7905 8415
5th Prize Rs.100/-
0234 0244 0333 0656 1258 2733 3037
4687 5567 7568
6th Prize Rs.50/-
0003 1554 2579 3863 5404 7594 9275
0183 1611 2658 3923 5572 7671 9355
0260 1684 2890 4001 6010 7891 9433
0290 1819 2929 4105 6340 7917 9488
0317 1884 3114 4246 6386 7988 9552
0342 1947 3157 4291 6388 8091 9575
0475 1983 3230 4341 6401 8195 9712
0553 1998 3327 4415 6498 8444 9750
0722 2189 3388 4529 6534 8472 9790
0787 2219 3425 4675 6603 8536 9854
1087 2257 3550 4783 6726 8566
1162 2267 3637 5147 7280 8838
1497 2322 3669 5155 7440 9041
1515 2328 3718 5198 7515 9042
1534 2389 3787 5397 7570 9141

**THANGAM VAIRAM FORTUNE WEDNESDAY**
DrawDate on:26/04/23

DAY - THANGAM SERIES Dr No:184
1st Prize Rs.100000/- 654489
2nd Prize Rs.7000/- 52993
3rd Prize Rs.3500/-
00050 09381 15926 23788 30980
31193 46113 57256 68822 88720
4th Prize Rs.200/-
0826 1904 2131 2787 3022 5541 8371
9202 9310 9840
5th Prize Rs.100/-
0027 1896 2537 3266 4445 5163 6348
7365 8724 9388
6th Prize Rs.50/-
0127 1833 2828 4307 6425 7466 8760
0272 1836 2896 4528 6632 7469 8778
0401 1909 2958 4949 6676 7495 8974
0514 2086 3156 5030 6781 7516 9184
0516 2237 3187 5085 6830 7537 9242
0716 2328 3323 5218 6840 7550 9371
0762 2382 3326 5279 6898 7681 9389
1085 2436 3709 5286 6947 7722 9489
1142 2464 3765 5362 6998 7740 9572
1224 2524 3849 5581 7015 7879 9755
1277 2541 3868 5651 7019 7919
1287 2586 3940 5657 7143 7921
1477 2598 4031 5869 7215 8009
1609 2620 4080 6123 7336 8380
1798 2650 4299 6352 7338 8578

DAY - VAIRAM SERIES Dr No:43
1st Prize Rs.50000/- 158247
2nd Prize Rs.7000/- 65171
3rd Prize Rs.3500/-
13034 14808 17147 34695 37915
63660 68712 69411 70417 94048
4th Prize Rs.200/-
0588 5296 5449 5588 6167 6648 6738
7820 8192 8893
5th Prize Rs.100/-
0624 1713 3367 4123 4717 7738 8199
8424 9178 9952
6th Prize Rs.50/-
0064 1440 2416 3276 5113 6382 8875
0250 1575 2490 3310 5150 6683 8920
0341 1582 2523 3373 5214 6973 9156
0403 1595 2575 3467 5243 7415 9282
0471 1615 2638 3676 5410 7502 9395
0545 1675 2775 3799 5492 7512 9652
0578 1778 2827 3800 5590 7694 9745
0609 2045 2921 4031 5954 8061 9886
0803 2064 2932 4298 6000 8105 9908
0904 2107 3003 4327 6107 8207 9933
1032 2143 3036 4476 6116 8230
1172 2244 3081 4561 6211 8252
1189 2386 3102 4594 6264 8502
1244 2387 3150 4655 6334 8671
1391 2408 3172 5072 6370 8771

**NALLANERAM MANI FORTUNE WEDNESDAY**
DrawDate on:26/04/23

DAY - NALLANERAM SERIES Dr No:184
1st Prize Rs.50000/- 194267
2nd Prize Rs.7000/- 55412
3rd Prize Rs.3500/-
09847 25770 35679 37418 38792
49015 54127 68535 84158 88334
4th Prize Rs.200/-
0072 2991 3980 4486 4556 5558 6359
7544 7719 7924
5th Prize Rs.100/-
0605 1141 2031 3527 4132 4865 6498
7958 8356 8804
6th Prize Rs.50/-
0099 1498 3640 4480 5781 7058 8951
0282 1727 3713 4517 5865 7097 8998
0297 1739 3714 4594 6097 7143 9349
0459 1751 3717 4694 6106 7181 9451
0487 1813 3738 4832 6258 7182 9547
0798 1818 3876 4935 6350 7230 9563
0805 2077 3879 5074 6400 7338 9638
0845 2144 3940 5119 6408 7800 9737
0903 2220 3983 5163 6472 8074 9902
0936 2443 4090 5323 6544 8096 9910
1133 2712 4128 5500 6645 8323
1136 2726 4136 5564 6914 8413
1205 2940 4147 5640 6971 8439
1260 3147 4350 5645 7014 8463
1486 3263 4389 5732 7021 8656

DAY - MANI SERIES Dr No:43
1st Prize Rs.50000/- 583143
2nd Prize Rs.7000/- 28123
3rd Prize Rs.3500/-
00700 01557 04706 30042 41435
50218 54195 60816 85403 96508
4th Prize Rs.200/-
0273 0844 0945 1399 1950 5909 7915
8757 9327 9762
5th Prize Rs.100/-
0185 0312 0569 1100 4928 4965 6820
8340 9688 9995
6th Prize Rs.50/-
0025 1556 3650 5345 6448 7647 9164
0174 1576 3667 5415 6469 7797 9189
0231 1797 3702 5549 6686 7961 9190
0325 2043 3931 5589 6698 8041 9274
0775 2084 4112 5590 6907 8064 9319
0808 2359 4183 5771 7045 8085 9466
0862 2366 4413 5772 7052 8140 9511
0911 2377 4422 5866 7083 8554 9567
0923 2462 4676 6011 7112 8705 9701
1010 2747 4689 6118 7216 8743 9986
1200 2823 4806 6134 7227 8926
1261 3199 4889 6146 7293 8960
1274 3257 4978 6154 7294 9104
1288 3538 4988 6189 7457 9143
1475 3562 5045 6437 7474 9152

**KUMARAN VISHNU STAR WEDNESDAY**
DrawDate on:26/04/23

DAY - KUMARAN SERIES Dr No:184
1st Prize Rs.50000/- 663435
2nd Prize Rs.7000/- 42302
3rd Prize Rs.3500/-
11565 15202 22445 44312 54880
69449 73003 85398 87980 91558
4th Prize Rs.200/-
2569 4659 5790 7506 7886 8072 8126
8433 8681 8688
5th Prize Rs.100/-
0052 0886 2636 2697 2941 3787 4366
6547 9063 9609
6th Prize Rs.50/-
0048 1049 2782 4346 6128 8160 9576
0054 1191 2996 4475 6221 8233 9591
0064 1256 3015 4626 6389 8254 9636
0165 1385 3391 4708 6456 8637 9701
0190 1507 3651 4791 6650 8698 9794
0235 2092 3652 4925 6799 8852 9804
0239 2141 3658 5112 6915 8903 9846
0360 2162 3676 5156 6978 8939 9894
0487 2201 3805 5561 7069 8973 9921
0502 2242 3894 5590 7088 9110 9980
0558 2312 4010 5662 7250 9253
0564 2443 4051 5863 7422 9267
0662 2544 4110 5939 7468 9364
0909 2549 4201 6010 7639 9392
0952 2567 4242 6104 7769 9454

DAY - VISHNU SERIES Dr No:184
1st Prize Rs.50000/- 742224
2nd Prize Rs.7000/- 53477
3rd Prize Rs.3500/-
15400 39856 48057 52368 66269
70376 79003 80138 86316 96987
4th Prize Rs.200/-
1286 1445 1651 3438 3922 6131 8167
8925 9074 9275
5th Prize Rs.100/-
0341 3781 3886 4314 4668 4760 5249
6087 9324 9664
6th Prize Rs.50/-
0003 1172 2714 4758 6126 7688 9186
0239 1179 2823 4994 6305 7751 9332
0255 1475 3075 5009 6319 7793 9355
0275 1681 3275 5067 6384 7802 9388
0350 1748 3312 5167 6736 8063 9434
0411 1785 3412 5244 6950 8106 9599
0462 1849 3482 5248 7110 8160 9700
0481 1871 3571 5313 7283 8355 9761
0492 1972 3699 5426 7295 8423 9872
0567 2047 3841 5502 7342 8432 9984
0695 2153 4048 5543 7563 8553
0889 2175 4211 5733 7580 8751
0907 2336 4409 5746 7597 8826
0948 2463 4448 5894 7645 8865
0984 2513 4551 5954 7650 9020

**SWARNALAXMI LION EMERALD WEDNESDAY**
DrawDate on:26/04/23

SWARNALAXMI SERIES Dr No:184
1st Prize Rs.50000/- 965621
2nd Prize Rs.7000/- 76634
3rd Prize Rs.3500/-
19600 21239 32411 32717 43536
54380 65114 76245 87802 98988
4th Prize Rs.200/-
0975 1886 2203 4721 5263 5310 5455
6921 7565 9759
5th Prize Rs.100/-
1388 2543 7268 8163 8403 8496 8597
8738 8959 9433
6th Prize Rs.50/-
0078 1032 2864 4179 5410 7110 9223
0173 1112 3109 4230 5461 7181 9262
0177 1211 3169 4263 5480 7407 9385
0227 1387 3172 4278 5622 7556 9490
0446 1492 3366 4281 5912 7844 9639
0450 1642 3403 4284 6026 8124 9668
0511 1729 3408 4337 6159 8375 9702
0568 1753 3547 4351 6294 8379 9729
0651 1968 3551 4432 6383 8545 9874
0732 2124 3566 4468 6430 8795 9955
0825 2412 3571 4697 6569 8823
0862 2578 3593 4795 6640 8843
0917 2600 3604 4938 6685 8856
0967 2682 3674 4986 6744 8984
1005 2713 4042 5324 6909 9175

DAY - LION SERIES Dr No:43
1st Prize Rs.50000/- 831730
2nd Prize Rs.7000/- 42791
3rd Prize Rs.3500/-
18315 29108 29830 31337 31995
42624 53607 64932 86420 97343
4th Prize Rs.200/-
0651 1860 3100 4154 5180 7221 7529
8559 9133 9562
5th Prize Rs.100/-
3741 5066 5146 5215 6026 6350 7357
7780 7858 8598
6th Prize Rs.50/-
0227 1643 3320 4730 5720 6821 8980
0282 1816 3364 4771 5944 6921 8990
0354 2297 3386 4782 6047 6930 8991
0393 2368 3393 4804 6060 7329 9159
0406 2385 3477 4879 6080 7548 9235
0470 2478 3573 4919 6208 7809 9312
0540 2483 3783 5104 6249 7915 9420
0627 2500 3849 5204 6275 7945 9542
0742 2572 3867 5277 6446 8076 9643
0829 2649 3955 5494 6488 8205 9858
0841 2734 3970 5515 6523 8317
1042 2812 4109 5520 6540 8341
1051 2860 4201 5565 6550 8648
1225 2894 4614 5641 6588 8921
1571 3019 4627 5667 6674 8952



న్యూఢిల్లీలోని విజ్ఞాన్‌భవన్‌లో 100వ మన్‌కీబాత్ సందర్భంగా జరిగిన జాతీయ సదస్సుకు హాజరైన హిందీనటుడు అమీర్‌ఖాన్, రవీనాటాండన్ తదితరులు

# 9 లక్షల ఎకరాల్లో పంటనష్టం

≫ లక్షలాది మంది రైతులపై కోలుకోలేని దెబ్బపడిందన్నారు. కౌలు రైతుల పరిస్థితి వర్ణణాతీతం అన్నారు. ప్రభుత్వం ఆదుకోకుంటే ఆత్మహత్య శరణ్యమని రోదిస్తున్నారన్నారు. గత నెలలో ఇస్తామన్న రూ.228కోట్ల రూపాయల పంట నష్టపరిహారం ఇప్పటి వరకు ఇవ్వలేదన్నారు. గత నాలుగైదు రోజులుగా వర్షాలతో రైతులు అల్లాడుతుంటే మీరు, వ్యవసాయశాఖ మంత్రి ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. రైతులు నీటమునగిరి వరి, కంకులపై పడి రోధిస్తుంటే మీ మనసు కరగడం లేదా అన్నారు. రైతులు ఏడుస్తుంటే మీ మంత్రులు ఎమ్మెల్యేలు డాన్సులు చేస్తూ ఎంజాయ్ చేస్తున్నారన్నారు. రైతుల కంటే మీకు రాజకీయాలు ఎక్కువయ్యాయా అంటూ ప్రశ్నించారు. గడిచిన మూడు సంవత్సరాలలో 37లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగిందన్నారు. పంట నష్టం విలు రూ.18500కోట్లు అన్నారు. పంట నష్టం సాయం చేయని మీది కిసాన్ సర్కార్ అంటే నమ్మేది ఎలా అన్నారు. ఎన్నికల యేడాది కావడంతో పంట నష్టం అంచనా పేరుతో రైతులపై మొసలి కన్నీరు కారుస్తున్నారన్నారు. తక్షణమే ఉన్నతస్థాయి సమావేశం నిర్వహించి యుద్ద ప్రాతిపదికన పంటనష్టం అంచనా నివేదిక తెప్పించాలన్నారు. తీవ్రమైన సంక్షోభంఓ ఉన్న రైతాంగాన్ని ఆదుకోవాలని, భూమని నమ్ముకుని సేద్యం చేస్తున్న 14లక్షల మంది కౌలు రైతులను కూడా ఆదుకోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ అమలుచేయాలన్నారు. వచ్చే ఖరీఫ్ సీజన్‌లోనైనా ఉచిత ఎరువులు, విత్తనాలు అందజేసి రైతులకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. గత మూడు సంవత్సరాలలో అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులందరికి పరిహారం అందించాల్సిందేనని, తక్షణమే సమగ్ర పంటల భీమా పథకాన్ని రూపొందించాలని బహిరంగ లేఖలో పేర్కొన్నారు.

# 1500 కోట్లతో 157 కొత్త నర్సింగ్ కళాశాలలు

## జాతీయ వైద్యపరికరాల పాలసీకి కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** జాతీయ స్థాయిలో కొత్త మెడికల్ డివైసెస్ పాలసీని కేబినెట్ ఆమోదించింది. ప్రధాని అధ్యక్షతన జరిగిన కేబినెట్ సమావేశంలో కొత్తపాలసీకి ఆమోదం లభించిందని కేంద్ర ఆరోగ్యశాఖమంత్రి మన్సుక్ మాండవీయ తెలిపారు. గత ఏడాదే ఈ కొత్త వైద్యసామగ్రి పాలసీ 2022పై ముసాయిదాను విడుదలచేసి సంప్రదింపులకు గడువు ఇచ్చిందన్నారు. ప్రస్తుతం 11 బిలియన్ డాలర్లుగా ఉన్న ఈ వైద్యసామగ్రి ఉత్పత్తిరంగం రానున్న ఐదేళ్లకాలంలో 50 బిలియన్ డాలర్లకు పెరుగుతుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం ఇప్పటికేఈ రంగానికి ఉత్పత్తి అనుసంధానిత ప్రోత్సాహక స్కీంను అమలుచేస్తోంది. మరో నాలుగు మెడికల్ డివైస్ పార్కులను కూడా ఏర్పాటుచేయాలని నిర్ణయించిందని ఆరోగ్యమంత్రి తెలిపారు. హిమాచల్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల్లో ఈపార్కులు ఏర్పడతాయన్నారు. ఈరంగానికి ఇప్పటివరకూ 26 ప్రాజెక్టులకు పిఎల్ఐ స్కీంకు ఆమోదం లభించిందని, దీనివల్ల 1206 కోట్ల రూపాయల విలువైన పెట్టుబడులు వస్తాయన్నారు.

## బీహార్ ఐఏఎస్ ఆఫీసర్ హత్య కేసులో దోషులను విడుదల చేయొద్దు

### సుప్రీంకోర్టును, సిజెఐని అభ్యర్థించిన సీనియర్ అధికారి స్మితా సబర్వాల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్26:** బిహార్ ఐఏఎస్ అధికారి జి.కృష్ణయ్య హత్య కేసులో ప్రమేయం ఉన్న దోషుల విడుదలపై జోక్యం చేసుకోవాలని భారత అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్(ఐఏఎస్) సీనియర్ అధికారి స్మితా సబర్వాల్ సుప్రీంకోర్టుతో పాటు భారత ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్‌ని అభ్యర్థించారు. కృష్ణయ్య కుటుంబానికి తెలంగాణ సిఎం కార్యదర్శి స్మిత సబర్వాల్ బుధవారం సంఘీభావం తెలిపారు.' ఈ నిర్ణయం కనుక అమలైతే సివిల్ సర్వెంట్‌గా ఉండటం మంచిదేనా? అని కొన్నిసార్లు ఎవరైనా ఆశ్చర్య పోతారు. ఇట్లాంటి విషయాల్లో జోక్యం చేసుకోవాలని సుప్రీంకోర్టు సీజేఐని అభ్యర్థించండి' అని స్మిత సబర్వాల్ తన అభిప్రాయాలను ట్వీట్ ద్వారా వెల్లడించారు. గోపాల్‌గంజ్ జిల్లా మాజీ మేజిస్ట్రేట్ ఆయిన జి.కృష్ణయ్యను దారుణంగా హత్య చేసిన కేసులో దోషులను విడుదల చేయాలనే బీహార్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంపై సెంట్రల్ ఐఏఎస్ అసోసియేషన్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. కాగా, ఆ ప్రకటనను స్మితా సబర్వాల్ రీట్వీట్ చేశారు. విధి నిర్వహణలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగిని హత్య చేసినట్లు అభియోగాలు మోపబడిన దోషిని విడుదల చేయడం తగదని, దోషి విడుదలకు దారి తీసే ప్రస్తుత చట్టాను సవరించడం న్యాయాన్ని తిరస్కరించినట్లేనని ఐఏఎస్ అసోసియేషన్ పేర్కొంది. హైదరాబాద్‌లో నివసిస్తున్న కృష్ణయ్య కుటుంబం... బ్యూరోక్రాట్‌పై దాడికి ప్రేరేపించిన మాజీ ఎంపీ ఆనంద్ మోహన్ సింగ్‌ను విడుదల చేయడంలో జోక్యం చేసుకుని, తక్షణమే ఆపాలని ప్రధాని నరేంద్రమోడీని ఐఏఎస్ అసోసియేషన్ అభ్యర్థించింది. బిహార్ జైలు మాన్యువల్‌ను సవరించడంద్వారా మాజీ ఎంపీ ఆనంద్ మోహన్‌సింగును విడుదల చేయాలని అక్కడి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం తనను దిగ్భ్రాంతికి గురి చేసిందని, హత్యకు గురైన దళిత ఐఏఎస్ అధికారి భార్య ఉమ పేర్కొన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోడీ జోక్యం చేసుకని సిఎం నితీష్‌కుమార్ తన నిర్ణయాన్ని ఉపసంహరించుకునేలా చేయాలని, ఇది ఒక చెడు నిర్ణయంగా మారకూడదని, మొత్తం సమాజానికి తీవ్రమైన పరిణామాలను కలిగిస్తుందని ఉమ అన్నారు. తన భర్త ఐఏఎస్ అధికారి అని, న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత కేంద్రంపై ఉందని ఆమె పేర్కొన్నారు. రాజ్‌పుత్‌ల ఓట్ల కోసం మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు బిహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ తన భర్తను చంపిన వ్యక్తిని విడుదల చేస్తున్నారని ఆమె ఈ సందర్భంగా ఆరోపించారు.

## దమ్ముంటే పేపర్ లీకేజిపై సిబిఐ విచారణ జరిపించండి

### కెటిఆర్‌కు సవాల్ విసిరిన షర్మిల

### టి-సేవ్ ఆధ్వర్యంలో నిరుద్యోగ నిరాహారదీక్ష చేపట్టిన వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల

### మద్దతు తెలిపిన ప్రజాగాయకుడు గద్దర్, ప్రొఫెసర్ కాశీం




బుధవారం ఇందిరాపార్కువద్ద నిరుద్యోగ దీక్షలో ప్రసంగిస్తున్న షర్మిల

**హైదరాబాద్ (ధర్నాచౌక్) ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** కేటీఆర్‌కు దమ్ముంటే టీఎస్ పీఎస్‌సీ పేపర్ లీకేజీపై సిబీఐ విచారణ జరిపించాలని వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వై.ఎస్.షర్మిల సవాల్ విసిరారు. బుధవారం టి-సేవ్ ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద నిరుద్యోగ నిరాహారదీక్ష ఆమె చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పథకం ప్రకారమే తనను అడ్డుకుంటోందని ఆరోపించారు. నిరుద్యోగుల కోసం, తెలంగాణ బిడ్డల ఉద్యోగాల కోసం, ప్రభుత్వ పథకాలు అమలు కావాలని తాను పోరాటం చేస్తూ ఉంటే అడ్డుకోవాలని హౌస్‌అరెస్ట్ చేయటం, సిట్ ఆఫీస్‌కు వెళ్తుంటే రసాభాస చేయటం చేశారని, ఒక్క మహిళను అడ్డుకోవటానికి మొత్తం పోలీస్‌ఫోర్స్ దిగారని మండిపడ్డారు. ఈ ప్రభుత్వానికి మహిలలు అంటే లెక్కేలేదని, మాజీ ముఖ్యమంత్రి భార్య విజయమ్మకు కూడా గౌరవం ఇవ్వకుండా అడ్డుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వైఎస్ఆర్ హయాంలో పోలీస్ శాఖ ఒక వెలుగు వెలిగిందని, ఇప్పుడు పోలీసులు కేసీఆర్‌కు తొత్తులుగా మారి, కేసీఆర్‌కి పనివాళ్లలాగా ఉంటున్నారని ఆరోపించారు. నాఇంటి దగ్గర నామీద పడాలని చూస్తే సెల్ఫ్ డిఫెన్స్ కోసం తోయాల్సి వచ్చింది తప్ప పోలీసులపై చేయిచేసుకోవాలనే ఉద్దేశ్యం తనకు లేదని, పోలీస్‌శాఖ అంటే తనకు గౌరవం ఉందని పేర్కొన్నారు. 'సిట్ దర్యాప్తు కొండను తవ్వి ఎలుకను పట్టిన రీతిలో విచారణ చేస్తున్నారని, అసలైన సూత్రధారులను వదిలేసి కేవలం 19 మంది పాత్రధారులను మాత్రమే దోషులుగా చిత్రీకరిస్తున్నారని ధ్వజమెత్తారు. 2000 ఐటీ శాఖ చట్టం ప్రకారం ప్రభుత్వ పరిధిలో వాడే ప్రతి కంప్యూటర్‌కు ఆడిట్ జరగాలని, ప్రతి ఏడాది సెక్యూరిటీ సర్టిఫికేట్ తీసుకోవాలని, డిజిటల్ సెక్యూరిటీ ఉండాలని, ఏశాఖ సిస్టం వాడినా దాని భద్రత ఐటీ శాఖ పరిధిలోనే ఉంటుందని గుర్తు చేశారు.

ప్రభుత్వ పరిధిలో వాడుతున్న కంప్యూటర్లకు ఎన్నింటికి భద్రత సర్టిఫికెట్లు ఉన్నాయో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. అమెరికాలో ఐటీ ఉద్యోగం చేసిన కేటీఆర్‌కు ఫైర్ వాల్స్ అంటే తెలియదా అని ప్రశ్నించారు. టీసేవ్ పక్షాన కేసీఆర్‌కు పది ప్రశ్నలు పంపుతున్నామని, వాటికి కేసీఆర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రజాగాయకుడు గద్దర్ మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని షర్మిళ చేస్తున్న పోరాటా నికి తన మద్దతు ఉంటుందన్నారు.

కేంద్రాన్ని విమర్శిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో మూతపడ్డ పరిశ్రమలు ఎన్నింటిని పునరుద్ధరిం చారని ప్రశ్నించారు. ఈటెల రాజేందర్ ఆర్థిక శాఖా మంత్రిగా ఉన్నప్పుడే 1,93,000 ఉద్యోగాలు ఖాళీ ఉన్నాయని చెప్పారని, ఇంకా ఇప్పుడు పెరిగిన జిల్లాలకు కలెక్టర్‌లు, ఇతర సిబ్బంది, ప్రభుత్వ పాఠశాలలో నాన్‌టీచింగ్ పోస్టు లు అన్నీ ఖాళీగానే ఉన్నాయని గుర్తుచేశారు. టీఎస్‌పిఎస్‌సీ పేపర్ లీకేజి వల్ల నష్టపోయిన విద్యార్థుల గురించి ప్రభుత్వం ఆలోచన చేసి, వారికి నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షా కార్యక్రమంలో వివిధ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు, నిరుద్యోగులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.


MAHADHAN

**NOTICE**

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited & Mahadhan Farm Technologies Pvt. Ltd., brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Name of Fertiliser | Total N (%) | Total $P_2O_5$ (%) | Total $K_2O$ (%) | Total S (%) |
|---|---|---|---|---|
| NPK 14:26:13 | 14 | 26 | 13 | - |
| NPK 8:27:22 | 8 | 27 | 22 | - |
| NPKS 7:0:40:12 | 7 | 0 | 40 | 12 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing :** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

*Manufactured by -* MAHADHAN FARM TECHNOLOGIES PVT. LTD. Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

*Marketed / Imported & Marketed by -* MAHADHAN AGRITECH LIMITED Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

www.mahadhan.co.in


# తెలుగుకు పర్యాయపదం ఎన్టీఆర్

### పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు


### ప్రారంభమైన ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు



ఎన్టీరామారావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటిస్తున్న కిషన్‌రావు, రమేష్, హనుమంతరావు, కళాకృష్ణ, వనజ ఉదయ్, రామమూర్తి తదితర అతిథులు

**హైదరాబాద్ (నాంపల్లి), ఏప్రిల్ 26 ప్రభాతవార్త :** తెలుగుభాషా, సంస్కృతి, సంప్రదాయాలకు పర్యాయపదంగా డా. నందమూరి తారక రామారావు విశ్వ వ్యాప్తంగా తెలుగుజాతి హృదయాల్లో నిలిచిపోతారని తెలుగు విశ్వవిద్యాలయం ఉపాధ్యక్షుడు ఆచార్య తంగెడ కిషన్‌రావు అన్నారు. బుధవారం నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ వద్దనున్న పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 29 శనివారం వరకు జరుగుతున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా విచ్చేసి రిజిస్ట్రార్ భట్టురమేష్, రింగు రామమూర్తి, డా. కళాకృష్ణ, డా. కోట్ల హనుమంతరావు, డా.వనజ ఉదయ్ తది తరులతో కలిసి ఎన్టీఆర్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జ్యోతిప్రజ్వలన చేసి శతజ యంతి ఉత్సవాలను ప్రారంభించి ప్రసంగిస్తూ అన్నారు. ఆచార్య భట్టు రమేష్ ఎన్టీఆర్ మానసపుత్రిక తెలుగు విశ్వవిద్యాలయమని, వారే ప్రప్రథమ అధ్యక్షుడుగా పనిచేసి విశ్వవిద్యాలయ నిర్మాణ రూపశిల్పి, దిక్సూచి, మార్గదర్శి అయ్యారని, ఆయన శతజయంతి ఉత్సవాలను నిర్వహించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాల్లో మొదటిరోజు విశ్వవిద్యాలయ విద్యార్థులకు సంగీత, నృత్య, శిల్ప, చిత్రలేఖనం పోటీలను నిర్వహించారు. ముందుగావిశ్వవిజేత తారకరామారావుడాక్యుమెంటరీని ప్రదర్శించారు. జర్నలిజం, కమ్యూనికేషన్‌శాఖ పక్షాన విశ్వవిద్యాలయం లోని సమావేశ మం దిరంలో ప్రముఖ చలనచిత్ర విమర్శకుడు ఎస్.వి.రామారావు సభాధ్యక్షతన డా. తారక రామారావు నటా వైదుష్యం-సమాలోచన అనే అంశంపై మొదటి సదస్సు జరిగింది. ఇందులో ప్రముఖ రచయిత డా. వి.వి. రామారావు, ప్రముఖ రచయిత ఎం.బి.ఎస్.ప్రసాద్, ప్రముఖకవి, దర్శకుడు వడ్డేపల్లి కృష్ణ ,ప్రముఖ సినీచరిత్రకారిణి పి.జ్యోతిలు ప్రసంగించారు. ఈ సదస్సుకు ఆచార్య కడియాల సుధీర్‌కుమార్ కన్వీనర్‌గా వ్యవహరించారు. ఎన్.టి.రామారావు ఛాయాచిత్ర ప్రదర్శనను విశ్వవిద్యాలయ ఉపాధ్యక్షుడు టి.కిషన్‌రావు, పూర్వ ఉపాధ్యక్షుడు హనుమాండ్ల భూమయ్య, రిజిస్ట్రార్ భట్టురమేష్, పీఠాధిపతి వై.రెడ్డిశ్యామలతో కలిసి ప్రారంభించి వీక్షించి ఔత్సాహికుల, విద్యార్థుల సందర్శనార్థం ఈ ప్రదర్శన ఈ నెల 29 శనివారం సాయంత్రం వరకు తెరిచి ఉంటుందని తెలియజేశారు.

## నిరంకారీ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** సంత్ నిరంకారి ఛారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేశ వ్యాప్తంగా రక్త దాన శిబిరాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ బుధవారం ఒక ప్రకటన విడుదల చేసింది. ఢిల్లీలోని నిరంకారీ చౌక్‌లో మానవ్ ఏక్తా దివస్‌లో రక్తదాన శిబిరాన్ని ఉద్దేశించి నిరంకారి సద్గురు మాతా సుదీక్షా జీ మహరాజ్ మాట్లాడుతూ రక్తదానం అనేది సామాజిక అంశం కాదని, మానవత్వం యొక్క దైవిక గుణాన్ని ప్రతిబింబిస్తుందన్నారు. దేశ వ్యాప్తంగా 50 వేల యూనిట్లకు పైగా రక్తాన్ని సేకరించడం జరిగిందని చెప్పారు. రక్తదానం అనేది నిస్వార్థ సేవ అన్నారు. మానవ్ ఏక్తా దివస్ అనేది బాబా గుర్బచన్ సింగ్‌జీ స్ఫూర్తిదాయకమైన బోధనలకు అంకితం చేయడబడిందని తెలిపారు. అంతేకాకుండా అంకిత భావంతో ఉన్న చాచా ప్రతాప్‌సింగ్, ఇతర గొప్ప అమరవీరుల నిస్వార్థ సేవ కూడా ఈ రోజున జ్ఞాపకం చేసుకోబడుతుందన్నారు. మానవ్ ఏక్తా దివస్ సందర్భంగా సంత్ నిరంకారి మిషన్‌లోని దాదాపు అన్ని శాఖల్లో సత్సంగ్ కార్యక్రమాలతో పాటు, రక్తదాన శిబిరాల శ్రేణిని పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగిందని వివరించారు.



టీ.మాందాపూర్ వద్ద విరిగిన విద్యుత్తు స్తంభం, చిన్నశంకరంపేటలో మెదక్-చేగుంట ప్రధాన రహదారిపై విరిగిన చెట్టు, అగ్రహారం శివారులో నేల వాలిన వరి పైరును చూపుతున్న రైతు కొమరయ్య

## అన్నదాతకు తీరని నష్టం

**చిన్నశంకరంపేట,ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఆకాలవర్షానికి తోడు ఈదురు గాలులు బీభత్సం సృష్టించడంతో ఇటు రైతులు, అటు ప్రజలు తీవ్ర నష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మంగళవారం సాయంత్రం ఆకస్మత్తుగా వాతావరణం మారిపోవడంతో పాటు ఈదురు గాలులతో పాటు భారీగా వర్షం కురిసింది. దీంతో అన్నధాత తీవ్రంగా నష్టపోయాడు. మండల పరిధి టీ.మాందాపూర్ గ్రామంలో విద్యుత్తు స్తంభాలు నేలకొరిగాయి. గజగట్లపల్లి, శాలీపేట, గవ్వలపల్లి, ఆగ్రహారం, కోర్విపల్లి తదితర గ్రామాలలో కురిసిన ఆకాల వర్షానికి వరి పంట పూర్తిగా తడిసిపోయి, పంట నేలవాలింది. మండల వ్యవసాయాధికారులు గ్రామాలలో పంటలను పరిశీలించారు. పట్టణకేంద్రంలో మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మధ్యా హ్నం వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. మండల వ్యాప్తంగా 431 ఎకరాలలో పంట నష్టం వాటిల్లిందని, 358 రైతులు నష్టపోయారని ఏఈవో శ్రీనివాస్ తెలిపారు. 40కి పైగా విద్యుత్తు స్తంభాలు విరిగిపోయాయని, యుద్ధ ప్రాతిపధికన పనులు చేపట్టి విరిగిన స్తంభాల స్థానంలో కొత్తవి వేసి విద్యుత్తును పునరుద్ధరించినట్లు విద్యుత్ శాఖ ఎఇ సతిష్ తెలిపారు.

### పంట నష్టం తెలుసుకునేందుకు కాంగ్రెస్ పార్టీ నాలుగు బృందాలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, వడగళ్లతో నష్టపోయిన పంటల వివరాలు తెలుసుకుని రైతులను పరామర్శించేందుకు సీనియర్ కాంగ్రెస్ నాయకులతో నాలుగు బృందాలను టపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి నియమించారని వర్కింగ్ ప్రసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ తెలిపారు.

క్షేత్రస్థాయిలో వెళ్లి రైతులతో మాట్లాడి, ప్రత్యక్షంగా పరిస్థితులు పరిశీలించి, పంట నష్టం వివరాలు, పంటల కొనుగోల్లు, జరుగుతున్న ఆలస్యం, తదితర అంశాలపై నివేదికలు ఇవ్వాలని సూచించా రన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్‌కుమార్‌యాదవ్, మాజీ కేంద్ర మంత్రి బలరాంనాయక్, మాజీ మంత్రి ప్రసాద్‌కుమార్‌ల నేతృత్వంఓ కమిటీలను వేశారు. కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షులు కోదం డరెడ్డి, రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ చైర్మన్ అన్వేష్‌రెడ్డిలు కమిటీలను సమన్వయం చేస్తారన్నారు.

## నేడు బెంగళూరుకు బండి సంజయ్

### కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్న బండి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్ గురువారం బెంగళూరు వెళ్లనున్నారు. మూడు రోజులు పాటు బెంగుళూరు విస్తృతంగా ఎన్నికల ప్రచారం చేయనున్నారు. చిక్ బల్లాపూర, కోలార్ జిల్లాల్లోని నియోజకవర్గాల్లో బండి సంజయ్ పాల్గొననున్నారు. ఈనెల 29వ తేదీ వరకు ఎన్నికల ప్రచారంలో పాల్గొనున్నారు.

### మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావుతో కేంద్ర మంత్రి అర్జున్ ముండా భేటీ

**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** కేంద్రగిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా మహారాష్ట్ర మాజీ గవర్నర్ సిహెచ్ విద్యాసాగర్‌రావుతో సమావేశం అయ్యారు. బుధవారం జుబ్లిహిల్స్‌లోని సిహెచ్ విద్యాసాగర్ నివాసంలో ఈ భేటి జరిగింది. అయితే వీరిద్దరు మర్యాద పూర్వకంగాసమావేశమై, పలు అంశాలపై చర్చించుకున్నట్లు సమాచారం.

## దోచుకోవడం, దాచుకోవడమేనా మంత్రి కెటిఆర్ చెబుతున్న గోల్డెన్ తెలంగాణ మోడల్

**బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్**

**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** దోచుకోవడం, దాచుకోవడమేనా మంత్రి కెటిఆర్ చెబుతున్న గోల్డెన్ తెలంగాణ మోడలా? అంటూ బిజెపి అధికార ప్రతినిధి ఎన్‌వి సుభాష్ ప్రశ్నించారు. గుజరాత్ మోడల్ ఏంటో దేశ ప్రజలకు తెలుసునన్నారు. ఈవిషయాన్ని మంత్రి కెటిఆర్ చెప్పాల్సిన అవసరం లేదన్నారు. అకాల వర్షాలతో పంట నష్టపోయి తెలంగాణ రైతాంగం ఏడుస్తుంటే అయ్యా ఔరంగాబాద్‌లో సభ అంటాడు, కొడుకు మినీ ప్లీనర్‌ల పేరుతో చిందులు వేయిస్తున్నాన్నారు. ఓవైపు రైతులు కన్నీళ్లు కారుస్తుంటే, మహారాష్ట్రలో బిఆర్ఎస్ సభల పేరుతో వందల కోట్లు ఖర్చుచేస్తున్నారన్నారు.

ఎవరి సొమ్ము ను, ఎవరు ఖర్చు చేస్తున్నారో ప్రజలు ఆలోచించాలన్నారు. ఎవరి బ్రెయిన్ ఏంటో త్వరలో ప్రజలు తేలుస్తార న్నారు. అమెరికాలోని అబద్దాల యూని వర్సిటీలో అన్నా, చెల్లెలు డాక్టరేట్ చేసి వచ్చారని, నోరు తెరిస్తే అబాద్దాలు అన్నారు. బందిపోట్ల రాష్ట్ర సమితి సంగతి బరాబర్ చూస్తామన్నారు. కనీస అర్హత, స్థాయిలేని బిఆర్ఎస్ నేతలు సైతం ప్రధాని మోడిని విమర్శి స్తుండటం చూస్తూంటే విడ్డూరంగా ఉందన్నారు. ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన వ్యక్తి ప్రధాని అన్నారు. లీకేజీలు, ప్యాకేజీలు ప్రభు త్వానికి కౌంట్‌డౌన్ స్టార్ అయింద న్నారు. వచ్చే ఎన్నికల్లో టిఆర్ఎస్‌కు ఇక విఆర్ఎస్ అన్నారు.


75 Azadi Ka Amrit Mahotsav

G20 भारत 2023 INDIA

క్వార్టర్లీ రిటర్న్ మంత్లీ పేమెంట్ (QRMP)

చిన్న పన్ను చెల్లింపుదారులకు సులభతర వ్యాపార దిశలో ముందడుగు

2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.5 కోట్లు వరకు మొత్తం వార్షిక టర్నోవర్ కలిగి వున్న

QRMP పథకాన్ని వినియోగించుకోదలచిన అర్హులైన పన్ను చెల్లింపుదారులు GST పోర్టల్ (www.gst.gov.in) పై దిగువ అడుగుల చర్యలను అనుసరించవచ్చును :

ట్యాక్స్ చెల్లింపుదారులు ఇంటర్‌ఫేస్‌కు లాగ్ ఇన్ అవ్వండి → త్రైమాసిక రిటర్న్ ఆప్షన్‌కు సర్వీసెస్ > రిటర్న్ > ఆప్ట్-ఇన్‌కు వెళ్లండి

QRMP పథకాన్ని ఇప్పటికే వినియోగించుకొంటున్న పన్ను చెల్లింపుదారులు ఈ పథకం కొరకు మళ్లీ అప్లయి చేయవలసిన అవసరం లేదు

ప్రయోజనాలు

- 3 నెలల్లో ఒకసారి మాత్రమే GSTR-1 మరియు GSTR-3B ఫారంలో GST స్టేట్‌మెంట్/రిటర్న్‌లు ఫైల్ చేయవచ్చును
- క్వార్టర్ యొక్క మొదటి రెండు నెలల్లో ఫిక్స్‌డ్ సమ్ మెథడ్ ఉపయోగిస్తూ (ముందు నింపిన చలాన్) లేదా సెల్ఫ్ అసెస్‌మెంట్ పద్ధతిన (ITC అడ్జస్ట్ చేసుకున్న తర్వాత వాస్తవ పన్ను బకాయి) సౌకర్యవంతంగా నెలవారీ పన్ను చెల్లించవచ్చును
- ఈ పథకాన్ని అత్యంత సులభతరంగా ఆప్ట్ఇన్ మరియు ఆప్ట్ అవుట్
- ఫ్లెక్సిబుల్ ఇన్‌వాయిస్ ఫిల్లింగ్ ఫెసిలిటీ (IFF) యొక్క సౌకర్యం పొందవచ్చును
- ప్రతీ క్వార్టర్‌కు ఒకసారి ట్యాక్స్ మరియు ITC యొక్క సెల్ఫ్ అసెస్‌మెంట్‌కు అవకాశం

QRMP పథకం గురించి మరిన్ని వివరాలకు దయచేసి స్కాన్ చేయండి

ఇంకా మరిన్ని వివరాలకు 10.11.2020 తేదీ నాటి ప్రకటన నెం.81 నుండి 85/2020. సెంట్రల్ ట్యాక్స్ మరియు సర్క్యులర్ నెం. 143/13/2020 GST అన్ని దయచేసి రిఫర్ చేయండి

2023-24 ఆర్థిక సంవత్సరం యొక్క Q1 నుండి QRMP పథకం ఆప్ట్ చేసుకోవడానికి చివరి తేది 30వ ఏప్రిల్, 2023

అర్హులైన నమోదిత వ్యక్తి ముందుగా వచ్చే క్వార్టర్ యొక్క రెండవ నెల యొక్క మొదటి తేదీ నుండి ఏ క్వార్టర్‌కైనా క్వార్టర్ యొక్క మొదటి నెల యొక్క చివరి తేదీకి ఆప్ట్-ఇన్ చేసుకొనే అవకాశం ఉంది

GST రిటర్న్ ఫైలింగ్ : ఇప్పుడు వేగం, సులభం మరియు సరళవంతంగా తేలిక

cbc 15502/13/0002/2324

Central Board of Indirect Taxes and Customs

@cbic_india @cbicindia @cbicindia @CBIC INDIA @cbic www.cbic.gov.in

వార్త

పిల్లలు సమాజ వాతావరణానికి అలవాటుపడే ప్రక్రియలో తల్లిదండ్రులే ప్రధాన పాత్ర వహిస్తారు.

-మీరా యన్.మహాలే

# ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలలేమా?


ఎన్ని చట్టాలు చేసినా, కఠిన చర్యలు తప్పవని ఎందరు నేతలు ఎన్నిసార్లు హెచ్చరించినా ర్యాగింగ్ భూతం వదిలిపెట్టడం లేదు. ఇంజినీరింగ్, మెడికల్ కాలేజీల్లో కొనసాగుతున్నదనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. ప్రస్తుతం వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో మొదటిసంవత్సరం చదువుతున్న పిజి విద్యార్థి డాక్టర్ ప్రీతి ఆత్మహత్య మళ్లీ అన్నివర్గాల్లో చర్చనీయాంశమైంది. వేధింపుల కారణంగానే ప్రీతిఆత్మహత్యకు చేసుకున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ప్రీతి బంధువులు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. వాస్తవంగా చూస్తే కాకతీయ వైద్యకళాశాలలో మొదటిసారి సంవత్సరం ఒక విద్యార్థిన్ని సీనియర్లు ర్యాగింగ్ చేసిన సంఘటన 2021లోనే తీవ్ర చర్చకు దారితీసింది. అప్పుడే అధికారులు సకాలంలో స్పందించి పటిష్టమైన చర్యలకు శ్రీకారంచుట్టి ఉంటే ఇప్పుడు ప్రీతి సంఘటన జరిగి ఉండేదికాదనే వాదనను తోసిపుచ్చలేం. దేశవ్యాప్తంగా ఈ ర్యాగింగ్ సంఘటనలు రానురాను పెరిగిపోతున్నట్లు అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. 2017లో ర్యాగింగ్‌కు సంబంధించి దేశవ్యాప్తంగా 901 ఫిర్యాదులు అందాయి. 2022 నాటికి వాటిసంఖ్య 1094కు పెరిగినట్లు గత యేడాది రాజ్యసభలో కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది. ఇవి అధికారిక రికార్డులు మాత్రమే. ఎన్నో సంఘటనలు రికార్డులోకి ఎక్కడం లేదు. కొన్ని కళాశాల యాజమాన్యాలు రాజీపేరుతో వెలుగు చూడకుండా చేస్తున్నాయి. ఫలితంగా ఈ ర్యాగింగ్ కొన్ని కాలేజీల్లో శృతిమించిపోతున్నది. ఎందరో అమాయక విద్యార్థులు బలైపోతున్నారు. వీటిలో కొన్ని మాత్రమే వెలుగు చూస్తున్నాయి. తమకు జరిగిన అవమానాలు భరించలేక, బయటకు చెప్పుకోలేక వారిలో వారు కుమిలిపోతుంటే, మరికొందరు ఆత్మహత్యలు చేసుకోవడానికి వెనుకాడడం లేదు. అందుకు ప్రీతి ఆత్మహత్యను ఉదహరించవచ్చు. చట్టాలకు సామాన్యులు లోకువైతే సమర్థులకు చట్టాలు లోకువవుతున్నాయి. అందుకే నిందితులు ఏదో రకంగా చట్టం నుంచి తప్పించుకోగలుగుతున్నారు. ఈ ర్యాగింగ్‌పర్వంలో ఎక్కువశాతం మంది నిందితులు రాజకీయ అండదండలున్న లక్ష్మీప్రసన్నుల పుత్రులు కావడంతో అధికారులు వారిజోలికి వెళ్లడానికి వెనుకాడుతున్నారేమోననిపిస్తున్నది. అందుకే పోలీసుస్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయడానికి బాధితులు వెనుకంజవేస్తున్నారు. కొందరు విద్యార్థులు ఈర్యాగింగ్ పేరుతో చేస్తున్న కార్యక్రమాలు వినడానికే జుగుప్సాకరంగా ఉంటున్నాయి. ఈ వికృత చేష్టలను వీడియోలో టేప్ చేసి దాంతో జూనియర్లను బ్లాక్‌మెయిల్ చేసి మళ్లీ మళ్లీ ఉపయోగించుకునే తలంపే సభ్యసమాజాన్ని తలవంచుకునేలా చేస్తున్నది. ర్యాగింగ్ పేరుతో తమపై జరుగుతున్న అమానుషాన్ని కొందరు విద్యార్థులు వారి తల్లిదండ్రుల దృష్టికి తీసుకువెళ్లినా వారు కాలేజీ యాజమాన్యాలకు ఫిర్యాదు చేసినాఅంతగా పట్టించుకున్న దాఖలాలు కన్పించడం లేదు. కొన్నిసార్లు పోలీసులు రంగప్రవేశం చేసి నిందితులను అరెస్టు చేసి దర్యాప్తుచేసిన తర్వాత కూడా యాజమాన్యాలు స్పందించడం లేదు. వివేచణ, విచక్షణాజ్ఞానం కోల్పోయి అరాచక కృత్యాలకు పాల్పడుతున్న వీరిని విద్యార్థులుంటే విద్యార్థి లోకానికే అగౌరవం. ర్యాగింగ్ అనేది ముందుగా ఇంజినీరింగ్, మెడిసిన్‌లాంటి ప్రొఫెషనల్ కాలేజీల్లో 19వ శతాబ్దం ఆరంభంలోనే మొదలైనట్లు చెప్తారు. ఇది రాను రాను అన్ని కాలేజీలకు పాకింది. ఎన్నో వ్యయప్రయాస లకుఓర్చి ఇంటర్మీడియేట్ విద్యను పూర్తి చేసుకొని ఉజ్వల భవిష్యత్తును ఊహించుకుంటూ కాలేజీలోనికి అడుగుపెట్టిన విద్యార్థులకు బెరుకు,భయం పోగొట్టి నలుగురు కలిసిమెలిసి ఉండేలా చేసేందుకు చేపట్టిన పరిచయవినోద కార్యక్రమం ఇది. ప్రారంభంలో అంతవరకే పరిమితమైనా ఆ తర్వాత శృతిమించి కొందరు విద్యార్థులకు ప్రాణాంతక వికృతకేళిగా మారిపోయింది. పాశ్చాత్య సంస్కృతి విష వలయంలో చిక్కుకొని ఆలోచనారహితంగా చేస్తున్న ఈ ర్యాగింగ్‌ను లేతమనసులు తట్టుకోలేకపోతున్నాయి. దీనికి అశ్లీల సాహిత్యం,నీలిచిత్రాలు, మాదకద్రవ్యాలు, మత్తు పదార్థాలు, ఇతర బలహీనతలు తోడుకావడంతో ఈ అమానుషత్వం పరాకాష్టకు చేరింది. ఇప్పటికే దేశవ్యాప్తంగా మెరికల్లాంటి విద్యార్థులు ఎందరో దీనికి బలైపోయారు. ర్యాగింగ్‌కు భయపడి మరెందరో విద్యార్థులు ఏకంగా చదువులకే స్వస్తిచెప్పున్న సంఘటనలు చాలా ఉన్నాయి. ర్యాగింగ్‌ను నిరోధించేందుకు పాలకులు ఏం చేయడం లేదని చెప్పడం లేదు. చర్చలు, తర్జనభర్జనలు ఎన్నోసార్లు జరిగాయి. మితిమీరుతున్న ఈ విషసంస్కృతికి అడ్డుకట్టవేసేందుకు ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సమగ్రమైన చట్టమే తీసుకువచ్చింది. 1997 మార్చి 18న రాష్ట్రశాసనసభ ఆమోదించిన ర్యాగింగ్‌చట్టం ప్రకారం జరిమానాలతోపాటు కఠిన జైలుశిక్షలు విధించవచ్చు. కానీ ఆ తర్వాత కూడా ఎన్నో సంఘటనలు జరిగాయి. రాక్షసక్రీడ ఇంతగా వికృతరూపం దాలుస్తున్నా కారకులకు న్యాయస్థానాల ముందు శిక్షలు వేయించలేకపోతున్నారంటే అర్థం చేసుకోవచ్చు. అక్కడక్కడ కేసులు నమోదు చేసినా కొద్దిపాటి శిక్షలతో బయటపడుతున్నారు. ప్రాణసమానంగా పెంచుకున్న తమబిడ్డలు తమకళ్లముందే చదువు సంస్కారం ఉందనుకున్న వింతపశువుల వికృత చేష్టలకు బలవుతుంటే ఆ గర్భశోకాన్ని ఊహించగలమా? అది ఎప్పటికి తీరుతుంది? పాలకపెద్దలు మనసుపెట్టి ఆలోచించాలి. రాజకీయాలకు అతీతంగా పటిష్టమైన చర్యలు తీసుకున్నప్పుడే, నిందితులకు శిక్షలు పడినప్పుడే ర్యాగింగ్‌కు పాల్పడేవారికి, ప్రోత్సహించేవారికి ఒక తిరుగులేని హెచ్చరికను అందించగలుగుతాం. ర్యాగింగ్ భూతాన్ని పారద్రోలగలుగుతాం.

నేటి బాధ్యతలను అకుంఠిత దీక్షతో నెరవేరిస్తే, రేపటి కర్తవ్యమేమిటో గ్రహించడానికి అట్టే ఇబ్బంది ఉండదు.




సర్దార్ వల్లభాయ్ పటేల్

బాధ్యతలను గుర్తించి, వాటిని సంపూర్ణంగా నిర్వర్తించిన వారికే హక్కుల గురించి పోరాడే అధికారం ఉంటుంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### వీధి దీపాల ఏర్పాటుకు గడువు కావాలా?

రాష్ట్ర హైకోర్టు ఏర్పాటు చేసి నాలుగు సంవత్సరాలు గడిచినా ఇంతవరకు హైకోర్టుకు వెళ్లే మార్గంలో వీధి దీపాలు ఏర్పాటు చేయలేదు. హైకోర్టు ఉద్యోగులు కోర్టును ఆశ్రయించి కోర్టు ఆర్డర్ వేసిన తర్వాత కూడా రాజధాని ప్రాధికారిక సంస్థ పదేపదే గడువు కోరడం వారి ప్రాధాన్యతలకు అద్దం పడుతున్నది. రైతులు రాజధాని నిర్మాణానికి ఇచ్చిన భూములు కోర్టు ఆదేశాలకు విరుద్ధంగా అమ్మకానికి పెట్టిన పాలకులు వీధి దీపాల ఏర్పాటుకు ఇంకా గడువు కోరడం సిగ్గు చేటు. ఆపైన మూడు రాజధానులు, మూడు కాపురాలు అంటూ సొల్లు కబుర్లు చెప్పడం ప్రజలను వెర్రివాళ్లుగా భావించడమే.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### దయనీయ స్థితిలో ప్రభుత్వాస్పత్రులు!

కర్నూలు ప్రభుత్వ ఆస్పత్రిలో రోగ పరీక్షా కేంద్రాల దుస్థితిపై లోకాయుక్త సుమోటోగా కేసునమోదు చేసింది. నిజానికి రాష్ట్ర వ్యాప్తంగా ఏ ప్రభుత్వ ఆస్పత్రిలోనూ కనీస సౌకర్యాలు లేవు. ఎసిలు పనిచేయవు. విద్యుత్ కోతలు, సిబ్బంది కొరత, నిధులు పక్కదారితో పేదప్రజలకు వైద్యసేవలు మృగ్యమైపోయాయి. వైద్యశాఖ ఉన్నతాధికారులు మాత్రం మన రాష్ట్రం దేశానికి రోల్‌మోడల్ అంటూ బడాయి కబుర్లు చెబుతున్నారు. అధికారుల తప్పుడు సమాచారంతో ప్రభుత్వం అభాసుపాలవుతుంది. ముఖ్యమంత్రి, మంత్రులు తరుచు ఆస్పత్రులను తనిఖీ చేస్తేనే అధికారుల్లో జవాబుదారీతనం పెరుగుతుంది. లేకుంటే తగిన మూల్యం చెల్లించుకోవాల్సి ఉంటుంది.

-జి.భారతిదేవి, కర్నూలు

### డార్విన్ సిద్ధాంతాన్ని కొనసాగించాలి

ఈ సృష్టిలో మానవుని జీవ పరిణామం ఎలా జరిగింది అనే విషయాన్ని గూర్చి లక్షల్లో పరిశోధనలు జరిగాకే డార్విన్ సిద్ధాంతం వాస్తవమనే విషయాన్ని ఎంతో మంది శాస్త్రవేత్తలు తేల్చిచెప్పారు. కానీ ఈ రోజు ఎన్‌సిఇఆర్‌టి పదవ తరగతి పాఠ్యపుస్తకాల్లోంచి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం సరైనది కాదు. 1800 మంది శాస్త్రవేత్తలు దీన్ని విమర్శించారు. కాబట్టి శాస్త్రవేత్తల అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకొని డార్విన్ సిద్ధాంతాన్ని పాఠ్యపుస్తకాల్లో కొనసాగించాలి. పాఠ్యపుస్తకాల్లో నుంచి ఇలాంటి ముఖ్యమైన సిద్ధాంతాల వల్ల పిల్లలు ఎంతో నేర్చుకుంటారు. సంక్షిప్తంగానైనా పాతసిలబస్‌ను పిల్లలకుఅంద చేయాలి. ఏకంగా సిలబస్‌లోని అంశాలనుమార్చడం సరికాదు.

-ముక్కపల్లి సాగర్, సిద్ధిపేటజిల్లా

### న్యాయం ఖరీదు?

వివేకానందరెడ్డి హత్యకేసులో నిందితుడు అవినాష్‌రెడ్డి అరెస్ట్, విచారణలో తెలంగాణా హైకోర్టు ఇచ్చిన తీర్పును కొట్టివేస్తూ సుప్రీంకోర్టు చేసిన వ్యాఖ్యలు పలు సందేహాలకు తావిస్తున్నాయి. విచారణ ఎలాజరపాలో కోర్టుసిబిఐని ఆదేశించడం సామాన్యులకు సైతం ఆశ్చర్యంకలిగించింది. గతంలో సిబిఐ విచారణలో ఓ జడ్జిగారు లంచం తీసుకుంటూ పట్టుబడిన వైనం గుర్తుకు వస్తుంది. మరి వివేకానందరెడ్డి కుమార్తె సుప్రీంకోర్టును ఆశ్రయించకపోతే పరిస్థితి ఏమిటి? సామాన్యులు న్యాయం కోసం సుప్రీంకోర్టు వరకు వెళ్లగలరా? ప్రజలకు వ్యవస్థలపై నమ్మకం ఉంటుందా? ఇలాంటి పరిణామాలు మన ప్రజాస్వామ్యం ప్రమాదం అంచుకు చేరిందన్న భయాన్ని పెంచుతున్నాయి.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### రైతులను ఆదుకోవాలి

ఈ వేసవికాలంలో కురుస్తున్న అకాల వర్షాల కారణంగా ప్రధానంగా రైతులు పెద్దస్థాయిలో నష్టపోతున్నారు. చేతికి అంది వచ్చిందనుకున్న పంట నీటిపాలు అయింది. రాళ్ల వానకు కోతకు వచ్చినవరిపంట గింజలన్నీ నేలరాలిపోయాయి. ఈ అకాల వర్షా లకారణంగా ఎంతో మంది రైతులు తీవ్రంగా నష్టపోయారు. ఇక ఈదురుగాలులకు మామిడికాయలు రాలిపోతున్నాయి. అకాల వర్షాల కారణంగా మామిడిపండ్లు కూడా పాడైపోయేపరిస్థితి ఏర్పడింది. పత్తి, మిర్చి ఇతరవాణిజ్య పంటల రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఈ వర్షాల కారణంగా పంటలకు తెగుళ్ల వ్యాపించే అవకాశం ఎక్కువ. పంటలను అమ్ముకునే సమయంలో ఇలాంటి పరిస్థితులు ఏర్పడడం దురదృష్టకరం. కాబట్టి నష్టపోయిన రైతులందరికి ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలి. పంట నష్టాన్ని త్వరగా లెక్కించివారికి తగిన ఆర్థికసహాయాన్ని అంద చేయాలి. లేకుంటే రైతులు ఆత్మహత్యలకు గురయ్యే ప్రమాదం ఉంది.

-కాల్వనిఖిత, సిద్ధిపేట జిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

దేశ జనాభా పెరిగిన రీతిలో వాహనాల సంఖ్య కూడా పెరుగుతుంది. పెట్రోల్‌బంకులలో వాహనదారులకు తగిన వసతులునిబంధనల ప్రకారంతప్పనిసరిగా ఉండాలి. వాటిలో వాహనాలకు సంబంధించిన ఎయిర్ మిషన్‌తో ఉచితంగా వాహనాలకు ఎయిర్ పెట్టాలి. తాగునీరు సౌకర్యం కల్పించాలి. ధరలసూచికబోర్డులను ఏర్పాటుచేయాలి. మరుగుదొడ్లను నిర్మించాలి. వాహనదారులకు ప్రభుత్వం నిర్ణయించిన అన్ని సౌకర్యాలు కల్పించాలి.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

# సేద్యాన్ని కాపాడకపోతే దేశానికి అధోగతే!

ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది.



గౌని ఐలయ్య

పంతొమ్మిది వందల తొంభై ఐదులో ప్రపంచవాణిజ్య సంస్థలో మనదేశం భాగస్వామిగా మారిన తర్వాత వ్యవసాయానికి గడ్డుకాలం ప్రారంభమైనది. 2014 నుండి బిజెపి పాలనలో అది మరింత సంక్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నది. 75 సంవత్సరాల స్వాతంత్ర్య అమృతోత్సవాలు జరుపుకొంటున్న వేళ రైతుల ఆత్మహత్యల పరంపర జోరందుకొంటుంది. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తానని ప్రకటించిన ప్రధాని నరేంద్రమోడీ మొత్తం వ్యవసాయ రంగాన్నే కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే చట్టాలను తీసుకొచ్చాడు. ఉత్తరభారత రైతాంగం వీరోచితంగా పోరాడి, సంవత్సర కాలం పాటు కేంద్ర ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసి ఆ నల్ల చట్టాలను వెనక్కు తీసుకొనేలా చేసింది. రైతు పంటలకు కనీస మద్దతు ధర చట్టం చేస్తామని రైతు పోరాట నాయకులకు హామీ ఇచ్చిన మోడీ ప్రభుత్వం 18 నెలలు గడిచినా దాని అమలుకు పూనుకోలేదు. బడ్జెట్లో వ్యవసాయరంగానికి, దాని అనుబంధ రంగాలకు కోతలు పెడుతూ, ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు, పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు వ్యవసాయ పరికరాల ధరలను విపరీతంగా పెంచుతూ సేద్యాన్ని భారంగా మారుస్తున్నారు. గ్రామీణ పేదలకు వేసవిలో పనులు కల్పించే ఉపాధి హామీ చట్టాన్ని నీరుగారుస్తున్నారు. 1991 నుండి విత్తన ఉత్పత్తి పరిశ్రమలోకి 100 శాతం విదేశీ పెట్టుబడులను అనుమతించారు. 1997 నుండి విద్యుత్ రంగంలో సంస్కరణలను అమలు చేస్తూ ఇప్పుడు ఏకంగా రైతులపై పెను భారాన్ని మోపే నూతన విద్యుత్ సవరణ బిల్లును సిద్ధం చేశారు. పెట్టుబడిదారులకు భారీ రాయితీలు, రుణమాఫీలు ప్రకటిస్తూ, రైతాంగానికి కనీస సాయం అందించడానికి ముందుకు రావడం లేదు. ఇతర దేశాలలో రైతులకు 25 శాతం నుండి 60 శాతం వరకు సబ్సిడీలిస్తుంటే మనదేశంలో ఈ సబ్సిడీ నాలుగు శాతానికి మించడం లేదు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల ప్రకారం పంటలకు మద్దతు ధర లభించక దేశంలో యేటా రెండు లక్షల 28వేల కోట్ల రూపాయల మేర రైతులు నష్టపోతున్నారు. రైతు పంటలకు మద్దతు ధర కల్పిస్తామని గంభీర ప్రకటనలు చేసిన మోడీ ప్రభుత్వం తాముఅలాంటి హామీ ఇవ్వలేదని సుప్రీం కోర్టుకు చెప్పడం భావ్యంకాదు. వ్యవసాయరంగంలో క్రమంగా ప్రభుత్వ పెట్టుబడులు తగ్గిపోతుంటే ప్రైవేట్ పెట్టుబడులు యేటేటా పెరుగుతున్నాయి. అటు ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలు, ఇటు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దోపిడీ ఫలితంగా రైతులు అప్పుల సుడిగుండంలో కూరుకుపోతున్నారు. దేశంలో 46శాతం మంది రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారు. అప్పుల భారాన్ని మోయలేక వ్యవసాయాన్ని వీడలేక సతమతమవుతున్న




రైతులు ఆత్మహత్యల బారినపడుతున్నారు. సగటున రోజుకు 46 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకొంటున్నారు. దేశంలో చోటు చేసుకొంటున్న ఆత్మహత్యలలో 11 శాతం రైతులవేనంటే ప్రమాద ఘంటికలు ఏ స్థాయిలో మోగుతున్నాయో అర్థం చేసుకోవచ్చు. వ్యవసాయ కూలీలు, కౌలు రైతుల పరిస్థితి మరింత దయనీయంగా ఉంది. వారిని పట్టించుకొనే నాథుడే లేడు. ప్రభుత్వాలిచ్చే అరకొర సాయం కూడా వీరికి అందడం లేదు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ మాటలకు ఆచరణకు పొంతన లేదు. రైతు రాజ్యం అంటూ దేశవ్యాప్తంగా ఉదరగొడుతూ టిఆర్‌ఎస్‌ను బిఆర్‌ఎస్‌గా మార్చిన ఆయనకు రాష్ట్రంలోని రైతుల గోస పట్టడం లేదు. 2018 ఎన్నికల సందర్భంగా ఇచ్చిన రైతుల లక్షల రూపాయల రుణమాఫీ హామీ నేటికీ అమలు కాలేదు. రైతుబంధు, కౌలు రైతులు, పోడు రైతులకు ఇవ్వకుండా భూస్వాములకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు వర్తింప చేస్తున్నారు. రైతుల పంటలు కొనడానికి తాము మిల్లర్లమా, వ్యాపారులమూ కాదని, ఎవరి పంటలను వారు ఎక్కడైన అమ్ముకోండని చెపుతున్నారు. ప్రకృతి విపత్తుల వలన పంటలు నష్టపోయిన వారికి కనీస స్థాయి పరిహారం అందించే పరిస్థితి లేదు. ఈ సంవత్సరం రెండు లక్షల తొంభైవేల కోట్లతో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో రైతాంగానికి విదిలింపులు తప్ప తగిన కేటాయింపులు చేయలేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల రైతు వ్యతిరేక, వ్యవసాయ వ్యతిరేక పెట్టుబడిదారీ కార్పొరేట్ అనుకూల విధానాల ఫలితంగా వ్యవసాయరంగం కునారిల్లిపోతుంది. మూడు వ్యవసాయ చట్టాలు వెనక్కి తీసుకున్నప్పటికీ వ్యవసాయరంగంపై కార్పొరేట్ కత్తి ఇంకా వేలాడుతూనే ఉంది. దేశంలో రైతు కూలీలు, గ్రామీణ పేదల బతుకులు మారనంతకాలం దేశం అభివృద్ధి చెందదని చెప్పుకునే గొప్పలకు అర్థమే లేదు. తిండిగింజల ధరలు సామాన్యులకు అందుబాటులో ఉండి ఆహార భద్రతకు గ్యారంటీ ఉండాలంటే వ్యవసాయరంగాన్ని సామ్రాజ్యవాద శక్తుల నుండి కాపాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎక్కువ, తక్కువ తేడాలు తప్ప ఇప్పటివరకు పాలకులందరూ వ్యవసాయరంగాన్ని బలిపీఠంపై ఎక్కించడంలో భాగస్వాములే. ఢిల్లీ కేంద్రంగా రైతాంగం మూడు వ్యవసాయ నల్ల చట్టాలకు వ్యతిరేకంగా నడిపిన మహోత్తర పోరాటం భారత రైతాంగానికి ఆదర్శప్రాయమైనది. ఆమార్గంలో ఐక్యంగా ఉద్యమిస్తేనే వ్యవసాయాన్ని, రైతును కాపాడుకోగలుగుతాం. బలమైన రైతాంగ పోరాటాల ద్వారానే ఇప్పటివరకు సాధించుకొన్న అరకొర చట్టాలను రక్షించుకోవడంతోపాటు కనీస మద్దతు ధర, రైతు రుణవిముక్తి చట్టాలను సాధించుకోగలుగుతాం. భూమిని సామ్రాజ్యవాదుల చేతుల్లోకి పోకుండా దక్కించుకోవాలంటే రైతు కూలీలు, పేదలు ఐక్యంగా పోరాడాలి. ఆవైపుగా రైతుకూలీలను సంఘటిత పర్చాల్సిన బాధ్యత రైతుకూలీ,సంఘాలపై ఉన్నది. సిరిసిల్ల, జగిత్యాల రైతాంగ పోరాటాల ప్రేరణతో పురుడు పోసుకొన్న ఆంధ్రప్రదేశ్ రైతుకూలీ సంఘం నేడు అఖిలభారత రైతుకూలీ సంఘంగా అభివృద్ధి అయి రైతుకూలీల పోరాట వేదికగా కొనసాగుతున్నది. ఆలేరులో రాష్ట్ర మహాసభలలో ఉద్యమాన్ని సమీక్షించుకొని తగిన పోరాట కర్తవ్యాలను రూపొందించుకోబోతున్నది. ●

# చరిత్రను వక్రీకరిస్తున్న పాఠ్యాంశాలు!

ముచ్చుకోట సురేష్‌బాబు

కేంద్ర ప్రభుత్వం హిందూ ఆధిపత్య ఎజెండాను అనుసరిస్తున్నందున పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన చారిత్రక, శాస్త్రీయ వాస్తవాలను తొలగిస్తుంది. 2018లో భారతీయ జనతాపార్టీ రెండవసారి అధికారంలోకి రావడానికి ఒక సంవత్సరం ముందు, అప్పటి విద్యామంత్రి భారతీయులు హిందూ 'రుషుల వారసులని' కోతులు కాదని తాను నమ్ముతున్నాని చెప్పారు. 2021-22 విద్యాసంవత్సరం నాటికి తొమ్మిదోవ, పదో తరగతి విద్యార్థులకు పరీక్షా సిలబస్ నుంచి డార్విన్ సిద్ధాంతాన్ని సిలబస్ నుండి తొలగించబడింది. 2022-2023 నాటికి పాఠశాల పాఠ్యపుస్తకాల నుండి డార్విన్ సిద్ధాంతం పరిణామం, అంశం పూర్తిగా తొలగించబడింది. ఇప్పుడు లక్షలాది మంది పాఠశాల విద్యార్థులకు డార్విన్ ఎవరో లేదా అతని సిద్ధాంతం ఏమి చెబుతుందో తెలియదు. వారు 11వ తరగతి, 12వ తరగతిలో జీవశాస్త్రాన్ని ఎంచుకుంటే తప్ప ప్రసుత్త ప్రభుత్వం పాఠశాల పాఠ్యాంశాలను విషపూరితం చేయడం ద్వారా భారతదేశం నైతికతపై దాడి చేస్తోంది. పాఠ్యపుస్తకాల్లో మార్పులను ఫెడరల్ ఎడ్యుకేషన్ మినిస్ట్రీ ఆధ్వర్యంలోని స్టేట్‌రన్ బాడీ నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ సూచించింది. నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషన్ రీసెర్చ్ అండ్ ట్రెనింగ్ పాఠ్యపుస్తకాలు పది లక్షల మంది విద్యార్థులకు ఉపయోగపడేలా భారతదేశ సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్‌కి అనుబంధంగా ఉన్న 24వేల కంటే ఎక్కువ పాఠశాలలచే సూచించబడ్డాయి. సిబిఎస్సీ ప్రపంచవ్యాప్తంగా 26 దేశాలలో దాదాపు 240 అనుబంధ పాఠశాలలను కలిగి ఉంది. అంతేకాకుండా, భారతదేశంలోని 14 రాష్ట్రాలలో కనీసం 10 పాఠశాల బోర్డులు తమ తరగతి గదులలో ఎన్సీఆర్టీ పుస్తకాలను కూడా ఉపయోగిస్తాయి. డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని పుస్తకాల నుండి తొలగించడానికి ఎన్సీఆర్టీ చర్యను సైన్స్ కమ్యూనిటీ నిందించింది. ట్రావెస్టీ ఆఫ్ ఎడ్యుకేషన్ శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు సంతకం చేసిన బహిరంగ లేఖలో ఈ ప్రాథమిక ఆవిష్కరణకు గరికాకుండా ఉంటే విద్యార్థుల ఆలోచనా విధానం తీవ్రమైన వైకల్యానికి గురవుతుంది అని పేర్కొంది. సైన్స్ పాఠ్యపుస్తకాల నుండి ముఖ్యమైన అధ్యాయాన్ని తొలగించడం విద్యను అపహాస్యం అని పేర్కొంటూ దేశవ్యాప్తంగా 1800మంది శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు, సైన్స్ ప్రముఖులు నేషనల్ కౌన్సిల్ ఆఫ్ ఎడ్యుకేషనల్ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్‌ని విమర్శిస్తూ బహిరంగ లేఖ రాశారు. 9, 10 తరగతుల పాఠ్యపుస్తకాల నుండి చార్లెస్ డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించవద్దని



అన్నారు. ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్, టాటా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫండమెంటల్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ వంటి దేశంలోని ప్రముఖ సైన్స్ సంస్థల నుండి సంతకం చేసిన వారితో పాఠ్యాంశాల నుండి ఎవల్యూషన్ మినహాయింపుకు వ్యతిరేకంగా ఒక అప్పీల్ అనే శీర్షికతో బ్రేక్‌త్రూ సైన్స్ సొసైటీ ఏప్రిల్ 20 నాటి పత్రికా ప్రకటనలో ఉంది. సాంకేతికత, విద్యార్థులు సైన్స్ ప్రాథమిక ఆవిష్కరణకు గురికాకుండా ఉంటే వారి ఆలోచనా ప్రక్రియలలో తీవ్రంగా వికలాంగులుగా ఉంటారని శాస్త్రీయ సంఘం భావిస్తోంది అని లేఖ పేర్కొంది. సిద్ధాంతం ఔచిత్యాన్ని వివరిస్తూ లేఖ జోడించబడింది. జీవ ప్రపంచం నిరంతరం మారుతున్నది వాస్తవం. పరిణామం అనేది జోక్యం అవసరం లేని చట్టం. నిర్వహణ ప్రక్రియ. మానవులు కొన్ని కోతిజాతుల నుండి ఉద్భవించారని డార్విన్ తన సహజ ఎంపిక సిద్ధాంతాన్ని ప్రతిపాదించినప్పటి నుండి హేతుబద్ధమైన ఆలోచనకు మూలస్తంభాలు. కొవిడ్-19 తర్వాత విద్యార్థులపై సిలబస్ భారాన్ని తగ్గించేందుకు పాఠశాల విద్యకు సంబంధించిన విధానాలు, కార్యక్రమాలపై కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించే ప్రభుత్వ సంస్థ అయిన ఎన్సీఆర్టీ నిర్వహించిన హేతుబద్ధీకరణ వ్యాయామంలో భాగంగా కంటెంట్ ముఖ్యమైన అధ్యాయాలను తొలగించడం జరిగింది. ఎన్‌సిఇఆర్‌టి పత్రం ప్రకారం 10వ తరగతి పాఠ్యపుస్తకాలలోని హేతుబద్ధీకరించబడిన కంటెంట్ జాబితాలో సైన్స్ పాఠ్యపుస్తకంలోని 9వ అధ్యాయనం, ఇంతకు ముందు హెరెడిటీ అండ్ ఎవల్యూషన్ పేరుతో హెరెడిటీతో భర్తీ చేయబడింది. శాస్త్రీయ నిగ్రహాన్ని హేతుబద్ధమైన ప్రపంచ దృక్పథాన్ని నిర్మించడంలో పరిణామప్రక్రియపై అవగాహన కీలకం. డార్విన్ శ్రమతో కూడిన పరిశీలనలు అలాగే అతని నిశితమైన అంతర్దృష్టి అతనిని సహజ ఎంపిక సిద్ధాంతానికి దారితీసింది. సైన్స్ ప్రక్రియ విమర్శనాత్మక ఆలోచన. ప్రాముఖ్యత గురించి విద్యార్థులకు అవగాహన కల్పిస్తుంది అని లేఖలో పేర్కొన్నారు. 10వ తరగతి తర్వాత జీవశాస్త్రాన్ని అభ్యసించని విద్యార్థులను ఈ కీలకమైన రంగానికి గురిచేయకుండా చేయడం విద్యను అపహాస్యం అని పేర్కొంది. విద్యార్థులు పాఠశాలలకు తిరిగి వచ్చినప్పటికీ మహమ్మారి సమయంలో తీసుకున్న తాత్కాలిక చర్యలు కొనసాగుతున్నాయని శాస్త్రవేత్తలు విద్యావేత్తలు వాదించారు. రాజ్యాంగపరంగా లౌకిక భారతదేశాన్ని హిందూ రాజ్యంతో భర్తీ చేయాలనే రాజకీయ లక్ష్యంతో సరిపోయే భారతదేశ పాఠ్యపుస్తకాలను సవరించాలని చాలాకాలంగా ప్రచారం జరుగుతుంది. ఎన్సీఆర్టీ పాఠ్యపుస్తకాలను హేతుబద్ధీకరిస్తుందని, అలాగే కొవిడ్ మహమ్మారి బారిన పడిన విద్యార్థులపై పని భారాన్ని తగ్గిస్తుందని పేర్కొంది. ఇది 7వ తరగతి చరిత్ర పాఠ్యపుస్తకం నుండి తుగ్లక్లు, ఖిల్జీలు, ఢిల్లీ సుల్తానేట్ పాలకులను సూచించే అనేక పేజీలను తొలగించింది. లోడిస్ ఇది మొఘల్ చక్రవర్తుల మైలురాళ్లు, విజయాలను వివరంగా వివరించే రెండు పేజీల పట్టికను కూడా తొలగించింది. ●

# సామాన్యుడికి భారంగా రైలు ప్రయాణం!

రావుశ్రీ

ప్రపంచంలోనే అతిపెద్ద రైల్వే వ్యవస్థగా భారత్ పేరు పొందింది. అనేక లక్షల మంది ఉపాధి పొందుతూ గత దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్నారు. ఇక దీనికి అనుసంధా నంగా అనేక లక్షల మంది తినుబండారాలు, ఇతర వ్యాపారాలు చేసుకుంటూ జీవనయానం కొనసాగిస్తున్నారు. బ్రిటిష్‌వారు మొద ట్లో మనదేశ సంపద, ప్రకృతి వనరులు, ఖనిజాలు వంటివి దోపిడీ చేసే నిమిత్తం ఈ రైల్వేవ్యవస్థ నిర్మాణం చేసినా, తరు వాత కాలంలో మనదేశంలో వివిధ ప్రాంతాల ప్రజలకు ప్రయాణ సాధనంగా ఆనాటి నుంచి నేటివరకు ప్రాధాన్యత సంతరించు కుంది. ముఖ్యంగా చౌకగా ప్రయాణం చేయడానికి, సురక్షితంగా దూర ప్రాంతాలకు వెళ్లేందుకు రైల్వేకు మించిన వేరొక ప్రయాణ సాధనం లేదంటే అతిశయోక్తి కాదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత రైల్వేశాఖలో అనేక ఆధునీకరణ పనులు చేపట్టారు. ముఖ్యంగా బొగ్గుతో నడిచే ఇంజన్లు స్థానంలో డీజిల్ ఇంజన్లు, తదుపరి ప్రస్తుతం చాలా రైళ్లు విద్యుత్‌తో నడుస్తూ దూర ప్రాం తాలను అతి తక్కువ సమయంలో చేరవేయడం జరుగుతుంది. ముఖ్యంగా మీటర్‌గేజ్, బ్రాడ్‌గేజ్‌గా మార్చుట, సింగిల్ లైన్ వ్యవస్థను డబుల్ లైన్‌ఏర్పాటు చేయడం, రైళ్లు నడిచే వేగం పెంచుట, కొన్ని రైళ్లను పొడిగించుట జరుగుతుంది. ఇక వస్తు రవాణా చేసే గూడ్స్ రైళ్ల ద్వారా అనేక ప్రాంతాలకు వివిధ వస్తువులను ఎగుమతి, దిగుమతి చేయడం ద్వారా అధిక ఆదా యం సమకూర్చుకుంటూ దేశానికి ప్రధాన ఆదాయ వనరుగా రైల్వే దినదినాభివృద్ధి చెందుతూ ఉంది. ఇక గత మూడు దశా బ్దాలుగా దేశవ్యాప్తంగా అమలు అవుతున్న సరళీకరణ విధానాలు, రైల్వేవ్యవస్థపైన ప్రభావం చూపుతూ లాభాల్లో నడుస్తున్న రూట్లో కూడా ప్రస్తుత ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయడం వల్ల రైల్వే అస్థి త్వానికి ప్రమాదం ఉందని అందరూ గ్రహించాలి. ఇప్పటికే అనేక విభాగాల్లో కేటరింగ్, టికెట్స్, మోయింటైనెన్స్, కోచ్ తయారీ, లైన్లు, వర్క్‌షాప్ వంటివి ప్రైవేటీకరణ చేయడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో విభాగాల్లో ప్రైవేటీకరణ చేయడం జరగబో తోంది. ఎంతో ప్రెస్టీజియస్‌గా, స్వదేశీ పరిజ్ఞానంతో తయారై ప్రవేశపెట్టినా, తరచూ మన ప్రధాని జెండా ఊపి ప్రారంభించిన వందేభారత్ రైలు సామాన్య ప్రజలకు ఆమాటకొస్తే మధ్యతరగతి ప్రజలకు భారంగా ఉన్నమాట వాస్తవం. ఎక్కువ ధరలతో చాలా మంది



నడ్డివిరిచే ప్రయాణాలు. అనగా ధనికులు, భూస్వాములకు మాత్రమే ఈ ప్రయాణాలు అనుకూలం. అనగా అనాదిగా పేదలకు, అల్పాదాయ వర్గాలకు అనుకూలంగా, సౌకర్యంగా ఉండే రైలు ప్రయాణం బహుభారం కానుంది. కరోనా పుణ్యమా అని ఇప్పటికే ప్యాసింజర్ రైళ్లు రద్దు చేసి పేదలకు చౌక ప్రయాణం దూరం చేశారు. వృద్ధులకు, ఇతర మినహాయింపు ఇచ్చేవారికి ఇచ్చే సౌకర్యాలు,రాయితీలు రద్దు చేశారు. ఇదేనా నేటి పాలకులు, ప్రభుత్వాలు సామాన్య, వృద్ధులకు ఇచ్చే బహుమతి? ఆలోచన చేయాలి. స్వాతంత్ర్యసమర యోధులు, రాజ్యాంగ ఆశయాలు సామాన్య ప్రజలకు అన్ని వసతులు అనగా విద్య, వైద్యం, రవాణా, తాగునీరు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి అని ఆకాంక్షిస్తూ ఉంటే వాటినే ఖరీదైన వాటిగా, అందుబాటులో లేకుండా చేయడమా నేటి పాలకుల విధానం. ప్రతీదీ ప్రైవేటీకరణ చేయడానికా ఈ ప్రభుత్వాలకు అధికారం కట్టబెడుతుంది. పౌర సమాజం కూడా నేటి ప్రభుత్వాల విధానాలపై విశ్లేషణ చేయాలి. వాస్తవాలను గ్రహించాలి. భవిష్యత్తు తీర్చిదిద్దుకోవాలి. ఇటీవల కాలంలో 2.40 లక్షల కోట్ల రూపాయలు అనగా 25 శాతం పైబడి లాభాలతో రైల్వేశాఖ ఉందని గణాంకాలు చెబుతున్నాయి. పేద ప్రజల నడ్డివిరిచి సంపాదించే ఈ లాభాలు ఎవరి కోసం అనేది అందరూ ప్రశ్నించాలి. ఒక పక్క బుల్లెట్ ట్రెయిన్ అని, మరొక పక్క వందే భారత్ అని నూతన రైళ్లు ప్రస్తుతం ఆధునిక కాలంలో అవసరత ల రీత్యా అవసరమే కానీ అదేసమయంలో పేద, సామాన్య ప్రజలకు రైల్వే ప్రయాణం భారం చేయడం సమంజసమా? ఒక పక్క దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలి. కానీ నేటికీ మనదేశంలో మూడు పూటలా తిండిలేనివారు 22 కోట్ల మంది ఉన్నారు అనే విషయం మరువరాదు. అభివృద్ధి అంటూ జాతీయ రహదారులు, పెద్దపెద్ద విగ్రహాలు భవనాలు నిర్మాణాలు విమానాశ్రయాలు వంటివి ప్రపంచానికి చూపెడుతూ, పేదరికాన్ని దాచిపెడుతూ పాలనసాగించడం వాస్తవ అభివృద్ధా? ప్రపంచ సూచికల్లో అనేక రంగాల్లో మనం వెనుకబడిన సంగతి మరువరాదు. అదనపు భారాన్ని ప్రజలపై మోపకుండా ఆధునిక విధానాలు అమలు చేయ డం ద్వారా రైల్వేలకు లాభాలు సంపాదించవచ్చు. ఉదాహరణకు మెట్రో రైలు ప్రయాణించడానికి టికెట్ లేకుండా ప్రయాణించడం దాదాపు అసాధ్యం. ఆ విధంగా దాదాపు అన్ని రైల్వే స్టేషన్లో దశలవారీగా ఈ విధానం అమలు చేయడం ద్వారా ప్రతీ ఒక్కరూ టికెట్ కొని ప్రయాణం చేయడం ద్వారా లాభాలు వస్తాయి. సరుకు రవాణాపై అవకాశం మేరకు ఛార్జీలు పెంచాలి. నిత్యావసరాలపై తగ్గించాలి. ధనికులు, పెద్దపెద్ద వ్యాపార సంస్థలు, పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలు ప్రోత్సాహకాలు తగ్గించాలి. ప్రభుత్వాలు పేద, మధ్యతరగతి ప్రజలకు మేలు కలిగించే రీతిలో రైల్వేవ్యవస్థలో మార్పు చేస్తూ, మనదేశంలో అతిపెద్ద రవాణా వ్యవస్థ రైల్వేలు భారతదేశ ప్రజలకు మేలు చేసే విధంగా ఉంటుందని ఆశిద్దాం. ●

# బ్రిటన్ ప్రజలు పేదవారంటున్న ప్రముఖ ఆర్థిక వేత్త

## వాస్తవ వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచన



**లండన్, ఏప్రిల్ 26:** బ్రిటన్ వాసులు పేదవారేంటి? అది అభివృద్ధి చెందిన దేశం కదా? అన్న సందేహాలు రావచ్చు. బ్రిటన్‌లో ప్రస్తుత ఆర్థిక పరిస్థితులు నేపథ్యంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్‌కు చెందిన ప్రముఖ ఆర్థికవేత్త హ్యూ పిల్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. యూకెవాసులు తాము పేదవారమన్న విషయాన్ని అంగీకరించాలని, లేదంటే ధరల పెరుగదల ఆగదని ఆయన హెచ్చరించారు. అయితే తాము పేదలమని అంగీకరించేందుకు ప్రజలు ఇష్టపడరు అని ఆయన అన్నారు. బ్రిటన్‌లో ద్రవ్యోల్బణం పెరిగిపోతోంది. 2 శాతం పరిధిలో కట్టడి చేయాలన్నది బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ లక్ష్యం. కానీ మార్చి నెలకు ద్రవ్యోల్బణం 10.1 శాతంగా నమోదైంది. పెరుగుతున్న ధరలను కట్టడి చేయడానికి బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ రేట్లను పెంచు తోంది. ధరలకు బ్రే క్ వ డ క పోతే ఇక ముందు పెంచాల్సి వస్తుంది. ఈ తరుణంలో పెరిగిపోతున్న ధరలు, వేతనాలు పెంచాలనే డిమాండ్ల నేపథ్యంలో పిల్ ఇలా వ్యాఖ్యానించినట్లు తెలుస్తోంది. ధరల పెరుగుదలతో వినియోగం తగ్గి, అలా అయినా ద్రవ్యోల్బణం దిగొస్తుందని అంచనా. ప్రజల వినియోగాన్ని తగ్గించడంపై అక్కడ సెంట్రల్ బ్యాంక్ దృష్టి పెట్టింది. అయినా అక్కడ రేట్లు పెరుగుతూనే ఉన్నాయి. బ్రిటన్‌లో ప్రజలు తాము అధ్వాన పరిస్థితుల్లో ఉన్నామన అంగీకరించాలి. తమ వాస్తవ వినియోగ శక్తితో ధరలను పెంచడాన్ని ఆపివేయాలి అని పిల్ సూచించారు.

# ట్రిపుల్ తలాక్ చట్టానికి మరింత కఠిన నిబంధనలు జోడింపు

## సుప్రీంకోర్టుకు కేంద్రం అఫిడవిట్

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** సుప్రీంకోర్టు న2017లో ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా చట్టం అమలవుతున్నా ఇప్పటికీ దేశంలో విభిన్న ప్రాంతాల్లో ట్రిపుల్ తలాక్‌అమలుచేస్తున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, దీనివల్ల ఇపుడు ముస్లిం మహిళల హక్కులు, వివాహ చట్టం 2019కి కొంతమేర మరింత కఠిన సవరణలు తీసుకురావాలని సూచిస్తూ సుప్రీంకోర్టుకు అఫిడవిట్ దాఖలుచేసింది. యీ చట్టం అమలుకు వచ్చిప్పటికీ ట్రిపుల్ తలాక్ ఇప్పటికీ కొన్ని చోట్లఅమలవుతున్నట్లు ఫిర్యాదులు అందుతున్నాయని, అక్రమ వివాహాలు, చట్టబద్ధత లేని వివాహాలను తగ్గించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, దీనివలన ముస్లిం మహిళలకు రక్షణ లభిస్తుందని కేంద్రం సుప్రీంకు అఫిడవిట్ దాఖలుచేసింది. షాయరాభానోకేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి అఃలభారత ముస్లిం పర్సనల్ లాబోర్డు కూడా కౌంటర్ అఫిడవిట్‌ను దాఖలుచేసిందని, దానిపై విడాకులకు కొన్ని మార్గదర్శకాలు పాటించాలన్న తీర్పు కూడా వచ్చిందన్నారు. ముస్లిం భర్తలు ట్రిపుల్ తలాక్‌ను అమలుచేయకూడదని సూచించిందని కేంద్రం స్పష్టంచేసింది. తలాక్ ఇ బిద్దత్‌ను చదువుకున్నవారు, ఉన్నత విద్యావంతులు కూడా వినియోగించి భార్యలకు విడాకులు ఇస్తున్నారని, ఇప్పటికే అనేక ప్రసారమాధ్యమాల్లో వస్తున్నట్లు కూడా కేంద్రం స్పష్టం చేసింది. చట్టంలో కఠిన నిబంధనలు లేక పోవడం వల్లనే పోలీసులు కూడా చర్యలుచేపట్టేందుకు నిస్స హాయులుగా ఉన్నారని ఈనేపథ్యంలోనే వివాహిత ముస్లిం మహిళలకు భద్రత కోసం 2019లో ఈ చట్టం తెచామన్నారు. లింగ వివక్షనిర్మూలన, లింగసమానత్వం దిశగా వివాహిత ముస్లిం మహిళలు కూడా తమ ప్రాథమిక హక్కులు పొందేందుకు వీలుగా ఈచట్టం అమలుకు తెచ్చినట్లు తెలిపింది. ఈచట్టం రాజ్యాంగ వ్యతిరేకమని, రాజ్యాంగంలోని 14,15,21, 25 అధికరణాలను ఉల్లంఘించిందని అందువల్ల ఈ చట్టం రద్దుచేయాలని కోరుతూ లెక్కలేనన్ని పిటిషన్లు సుప్రీంలో దాఖలయిన నేపథ్యంలో కేంద్రం తన అఫిడవిట్‌లో వివరాలను అందించింది. సుప్రీంకోర్టు షాయిరాబానో కేసులో మెజార్టీ నిర్ణయాలమేరకరు ట్రిపల్ తలాక్‌ను పక్కనపెట్టాలని తీర్పుచెప్పింది. ముస్లిం భర్తలు తమ భార్యలకు విడాకులు చట్టబద్ధంగా తీసుకోవాలని, సుప్రీం ఆదేశించింది. దీనితో ఒక బిల్లును పార్లమెంటులోప్రవేశపెట్టి ఆమోదింపచేసారు. అనంతరం 2019లో ముస్లిమ్ మహిలల హక్కులు, వివాహభద్రత చట్టం అమలుకు తెచ్చినట్లు కేంద్రం తన వాదనలు వినిపించింది.

ట్రిపుల్ తలాక్‌చట్టం చెల్లదన్న పిటిషన్లలో ఎంతమాత్రంవాస్తవాలు లేవని కేంద్రం తన వాదనను వినిపిస్తూ ఈ చట్టం అమలు అయినా కూడా దేశంలో ఇప్పటికీ కొన్నిప్రాంతాల్లో ట్రిపుల్‌తలాక్ అమలుచేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని కూడ సుప్రీంకు వివరించింది.

# బోర్నవిటాకు బాలల హక్కుల పరిరక్షణ సంస్థ షాక్!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** జాతీయ స్థాయిలో పనిచేస్తున్న బాల లహక్కుల పరిరక్షణ సంస్థ పౌష్టికాహార డ్రింక్‌గా పేర్కొంటున్న బోర్నవిటాపై తప్పుడు ప్రచారం విరమించలని ఆదేశించింది. మాండలెజ్ ఇండియా కంపెనీ ఆధ్వర్యంలో వస్తున్న బోర్నవిటాకు ప్రస్తుతం ప్రచారంచేస్తున్న




అన్ని వ్యాపార ప్రకటనలు తప్పు దారి పట్టించేవిగా ఉన్నాయని, పాకేజింగ్, లేబుల్స్ మొత్తం అన్నింటినీ ఉప సంహరించాలని ఎన్‌సిపిసి ఆర్ ఆదేశించింది. బోర్నవిటాలో చక్కెరశాతం ఎక్కువ ఉందని హక్కుల కార్యకర్తలు ఫిర్యాదులతో బాలల హక్కులపరిరక్షణ సంస్థ వెంటనే రంగంలోకి దిగి మాండలెజ్ కంపనీకి షోకాజ్‌నోటీసులు జారీచేసింది. రేవంత్ హిమత్‌సింగ్కా అన్ని ఫ్లాట్‌ఫామ్‌లపైనుంచి ఈ విడియోను తొలగించారు. మాండెలెజ్ కంపెనీ లీగల్‌నోటీసు జారీచేయడంతో ఈ హక్కుల కార్యకర్త విడియోను తొలగించారు. అప్పటికే 12 మిలియన్లమందికిపైగా ఈ విడియోను చూసారు. బోర్నవిటా తనంతతానుగానే ఆరోగ్యడ్రింక్‌గా ప్రచారంచేస్తోందని అయితే ఈ ఉత్పత్తిలో అధిక చక్కెర ఉన్నట్లు ఫిర్యాదులు వచ్చాయని దీనివల్ల చిన్నారుల ఆరోగ్యంపై ప్రభావంచూపిస్తుందని చెప్పారు. మీ ఉత్పత్తి ప్రచారం, లేబుల్, ప్యాకేజింగ్; డిస్‌ప్లే, వ్యాపారప్రకటనలు అన్నీ కూడా ప్రజలను తప్పుదారి పట్టించేవిగా ఉన్నాయని ఎన్‌సిపిసిఆర్ వెల్లడించింది. వెంటనే ఇలాంటి ప్రకటనలన్నింటినీ ఉపసంహరించుకోవాలని లేనిపక్షంలో చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని కూడా బాలల హక్కులపరిరక్షణ సంస్థ స్పష్టంచేసింది. అయితే ఈ వైరల్ అయిన విడియోలపై బోర్నవిటా ఇప్పటికే స్పందించింది. తాము ఏడు దశాబ్దాలుగా ఈ ఉత్పత్తిని మార్కెట్ చేస్తున్నామని, వినియోగదారుల నమ్మకం, విశ్వాసాన్ని చూరగొన్నట్లు తెలిపారు. పౌష్టికాహార నిపుణుల బృందం ఆధ్వర్యంలో అన్నింటినీ పరిశీలించిన తర్వాతమాత్రమే తాము ఉత్పత్తికి విడుదల చేస్తామని అన్నారు. అలాగే ఆహార ఉత్పత్తుల శాస్త్రవేత్తల తనిఖీలుకూడా తప్పని సరిగా ఉంటాయన్నారు.

# భారత సంతతి తంగరాజును ఉరితీసిన సింగపూర్



**సింగపూర్, ఏప్రిల్ 26:** భారత సంతతికి చెందిన వ్యక్తి తంగరాజు సుప్పయ్య (46)ను సింగపూర్ అధికారులు ఉరి తీశారు. కాగా తంగరాజు సింగపూర్‌కు కేజీ గంజాయిని అక్రమంగా తరలించారనే కేసులో దోషిగా తేలిన విషయం విదితమే. ఈ క్రమంలో కోర్టు ఉరిశిక్ష విధించింది. దీంతో ఉరిశిక్షను అధికారులు అమలు చేశారు. వివరాల్లో వెళితే, సింగపూర్‌కు కిలోకిపైగా గంజాయిని రవాణా చేసేందుకు తంగరాజు ప్రయత్నించగా పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వైద్య పరీక్షల్లో తంగరాజు డ్రగ్స్ తీసుకున్నట్లు తేలింది. దీంతో తంగరాజుకు అక్టోబరు 9, 2018లో న్యాయస్థానం ఉరిశిక్ష విధించింది. ఈ క్రమంలో బుధవారం తెల్లవారుజామున చాంగి జైలులో తంగరాజు సుప్పయ్యను ఉరి తీసినట్లు ఆయనకుటుంబ సభ్యులు తెలిపారు. కాగా ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సుప్పయ్య కుటుంబసభ్యులు, ఐక్యరాజ్య సమితి యాక్టివిస్టులు విజ్ఞప్తులు చేసినప్పటికీ సింగపూర్ అధికార యంత్రాంగం ఉరి శిక్షను అమలు చేసింది. ఇదిలా ఉండగా, తంగరాజు సుప్పయ్య కుటుంబ సభ్యులు, యాక్టివిస్టులు ఆయనకు క్షమాభిక్ష పెట్టాలని కోరుతూ సింగపూర్ అధ్యక్షుడు హలిమా యాకోబ్‌కు చివరి నిమిషంలో లేఖ రాశారు. అయినప్పటికీ ఉరి శిక్షను అమలు చేయడం విశేషం. అయితే తంగరాజు నేరం చేయలేదనే బలమైన ఆధారాలు లేకపోవడంతో ఈ కేసులో దోషిగా తేలాడు. ఆయనకు విచారణ సమయంలో కూడా పరిమితంగా లీగల్ మద్దతు లభించిందని యాక్టివిస్టులు చెబుతున్నారు. మరోవైపు తంగరాజు ఉరిశిక్షపై ఆయన కుటుంబసభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత వారం తంగరాజు ఉరిశిక్షకు సంబంధించిన నోటీసు వచ్చిన తర్వాత ఛాంగి జైలులో గ్లాస్ కిటికీ మధ్యలో నుంచి తాము సుప్పయ్యను చూసేందుకు ప్రయత్నించామని తెలిపారు. ఈ రోజు వస్తుందని తంగరాజు మానసికంగా సిద్ధమై ఉన్నారని, అన్యాయం జరిగిందని ఆయన భావిస్తున్నారని చెప్పారు. కాగా సింగపూర్‌లో మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా కఠినమైన చట్టాలున్నాయి. సమాజాన్ని సంరక్షించాల్సిన బాధ్యత తమపై ఉందని సింగపూర్ చెబుతోంది. అందుకు ఇలాంటి చట్టాలు అవసరమని స్పష్టంచేసింది. ఈ క్రమంలోనే మాదక ద్రవ్యాలు సరఫరా చేసిన వారికి కఠిన శిక్షలను అమలు చేస్తున్నట్లు అక్కడి అధికారులు చెబుతున్నారు.

## ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు బాంబు బెదిరింపు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** ఢిల్లీ పబ్లిక్ స్కూల్ బాంబు బెదిరింపు మెయిల్‌తో ఉలిక్కిపడింది. పాఠశాల ఆవరణలో బాంబులు ఉన్నాయని పేర్కొంటూ ఇ-మెయిల్ వచ్చింది. దీంతో అప్రమత్తమైన ఢిల్లీ పోలీసులు ఆ పాఠశాలలో తనిఖీలు నిర్వహించారు. అయితే అలాంటిదేమీ కనుగొనలేదని పోలీసులు తెలిపారు. ఈ మేరకు పోలీసులు ఢిల్లీలోని మధుర రోడ్‌లో ఉన్న ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కి బాంబు బెదిరింపు మెయిల్ వచ్చినట్లు తెలిపారు. బుధవారం పాఠశాల అధికారుల నుంచి ఈ విషయమై తమకు ఫోన్ వచ్చినట్లు పోలీసులు తెలిపారు. దీంతో తాము హుటాహుటినా సంఘటనా స్థలికి చేరుకుని పాఠశాలను వెంటనే ఖాళీ చేయించామని చెప్పారు. ప్రస్తుతానికి ఎలాంటి పేలుడు పదార్థాలు కనుగొనలేదన్నారు. ఈ నెల ప్రారంభంలో ఢిల్లీలోని సాదిక్‌నగర్‌లో ది ఇండియన్ స్కూల్‌కి ఇ-మెయిల్ ద్వారా వచ్చిన బాంబు బెదిరింపు మరువక ముందే అలాంటి ఘటనే మరొకటి చోటు చేసుకోవడం విశేషం. అయితే ఆ ఘటనలో బాంబు స్క్వాడ్, ఇతర ఏజెన్సీలు తనిఖీలు చేపట్టగా, అలాంటివేమీ కనిపించలేదు.

# ప్రపంచదేశాల్లో 68.66 కోట్లకుపెరిగిన కరోనా కేసులు

## 68.60 లక్షలకు చేరుకున్న వైరస్ మృతులు

**జెనీవా, ఏప్రిల్ 26:** ప్రపంచ దేశాల్లో కరోనా కేసులు క్రమేపీ పెరుగుతూ పోతున్నాయి. కొత్త కేసులతో చిన్న చిన్నదేశాల్లో మరింతగా కలవరం వ్యక్తం అవుతోంది. ప్రపంచ వ్యాప్తంగా మంగళవారం నాటికి 68.66 కోట్లమందికి కరోనాసోకి వారిలో 68.60 లక్షలమంది చనిపోయారు. మరో 39,443 మ ందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.92కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.05 కోట్లమందివరకూ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తం 24.87 కోట్లమందికి కరోనాసోకి వారిలో 20.50 లక్షలమంది చనిపోయారు. మరో 6417 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.87 కోట్లకుపైగా నమోదుకాగా మరో 20.50 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో 12.61 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 16.27 లక్షలమందిచనిపోయారు. మరో 6563 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 12.18 కోట్లకుపైగా నమోదుకాగా మరో 26.27 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.63 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.43 లక్షలమంది చనిపోయారు. మరో 15,678 మందిపరిస్థితి విషమంగా ఉంది. రికవరీలు 20.04 కోట్లవరకూ నమోదుకాగామరో 1.44 కోట్లమంది వైరస్‌తో సతమతం అవుతున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.85 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 13.53 లక్షల మంది చనిపోయారు. మరో 10,148 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.64కోట్లకపైగా నమోదు కాగా మరో 7,14,870 మంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకు కరోనా బాధితులుంటే 2,58,714 మందిచనిపోయారు. రికవరీలు 1.21కోట్లకు నమోదు కాగా మరో 4,75,429పరిస్థితి విషమంగా ఉంది. 19 ద్వీపదేశాల్లో 1.41 కోట్లకు కరోనా బాధితులుంటే వారిలో 27,119 చనిపోయారు.

# అత్యంత సంక్లిష్ట సమయాల్లోను భారత్ సాహస నిర్ణయాలు

## 2047 నాటికి అభివృద్ధి చెందిన దేశంగా భారత్

## ప్రధాని నరేంద్రమోడీ



**సోమ్‌నాథ్, ఏప్రిల్ 26:** అత్యంత సంక్లిష్టపరిస్థితుల్లో కూడా భారత్ సాహసోపేతనిర్ణయాలు తీసుకుని అన్ని క్లిష్ట సమయాలను అధిగమించ గలిగిందని వ్యతిరేక శక్తు లు ఓపక్క హెచ్చరిస్తున్నా అన్ని అడ్డంకులను అధిగ మిస్తూ ముందుకు పోతున్నదని ప్రధాని మోడీ అన్నారు. 2047 నాటికి అత్యంత అభి వృద్ధి చెందిన దేశంగా రూపు దాల్చేందుకు భారత్‌కు అన్ని శక్తులు ఉన్నాయని మోడీ చెప్పారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమ్ ముగింపు వేడుకలో వర్చువల్‌గా మోడీ ప్రసంగించారు. విభిన్న సంస్కృతులుతో మేళవించిన దేశంగా భారత్ ఇప్పటికీ కొనసాగుతుందని, అన్ని మతాలు భాషలతో సంబందాలను పటిష్టంచేసుకుంటుందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్ సంగమమ్ ఈసందర్భంగాప్రధాని ఏక్ భారత్ శ్రేష్‌భారత్ కార్యాచరణను ముందుకు తీసుకు వెళతామని ప్రకటించారు. గుజరాత్; తమిళనాడుల మధ్య మరింత సాంస్కృతిక స్నేహసంబంధాలను మరింత పెంపొందించేదిశగా పనిచేస్తామని వెల్లడించారు. అభివృద్ధిచెందిన దేశంగా 2047 నాటికి రూపుదిద్దే లక్ష్యంతోపనిచేస్తున్నామని ఈ లక్ష్యసాధనలో ఎవరు ఎన్ని అపోహాలు సృష్టించినా ముందుకు వెళతామని చెప్పారు. తమిళనాడు, సౌరాష్ట్ర సోదర స్నేహ సంబంధాలు ఆదిశగా మరింత ముందుకు తీసుకువెళతాయని అన్నారు. విభిన్న సంస్కృతుల మేళ వింపును మనం ముందుకు తీసుకెళుతున్నామని విభిన్న భాషలు, సంస్కృతుల మేళవింపుతో సంఘటితంగా ముందుకు పోవాలని ఆయన పిలుపునిచ్చారు. 75 ఏళ్ల స్వాతంత్ర వేడుకలు జరుపుకుంటున్న భారత్ లో సంస్కృతి, వారసత్వ సాంప్రదాయాలు సుస్థి రంగా ఉన్నాయన్నారు. బానిస మనస్తత్వంనుంచి దేశ ప్రజలకు విముక్తి లభిస్తోందని అన్నారు. సౌరాష్ట్ర తమిళ్‌సంగమమంతో లక్షలాది స్వాతంత్ర్య సమరయోధుల కలల సాకారం అవుతున్నాయని, ఏక్ భారత్ శ్రేష్టభారత్‌ఆవిర్భావానికి ప్రాణత్యాగాలుచేసిన మహనీయుల కలలు సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. గుజరాత్, తమిళనాడులో అనేక అంశాల్లో సారూప్యత ఉందని అన్న మోడీ విదేశీయుల దండయాత్రలో సౌరాష్ట్రనుంచి తమిళనాడుకు వలస పోయిన చరిత్ర కొంతవరకే పరిమితమని అన్నారు. అంతకు ముందు నుంచి కూడా రెండురాష్ట్రాలమధ్య విడదీయరాని బంధం ఉందన్నారు. పవిత్ర సోమ్ నాథ్‌పై విదేశీయుల దండయాత్ర జరిగినపుడు సౌరాష్ట్ర ప్రజలు తమిళనాడుకు పరారయ్యారని, వారి విశ్వాసాలు, గుర్తింపు పరిరక్షించుకున్నారన్నారు.

తమిళనాడు ప్రజలు వారిని హృదయపూర్వకంగా ఆహ్వానించారని, అన్ని వసతులు కల్పించి కొత్త జీవితాలకు నాందిని పలి కారన్నారు. ఏక్‌భారత్‌శ్రేష్టభారత్‌కు అంతకంటే ఉదా హరణ ఏముంటుందన్నారు. తమిళ సాధువుంగడువు తిరువల్లువార్‌ను ఉటంకిస్తూ సాంస్కృతిక విభేదాలకు తావులేకుండా సామరస్య వాతా వరణం పెంపొందించేందుకు పరస్పరం కృషిచేయాల్సిన అవసరం ఎంతో ఉంద న్నారు. మీరంతా తమిళసంస్కృతిని ఆమో దించారని అదేసమయంలో సౌరాష్ట్రప్రాంత అభి రుచులు, భాష, సాంప్రదాయాలను మరువరాదన్నారు.



# ప్రచారానికి చిన్నబ్రేక్ రెస్టారెంట్‌లో దోసెలు వేసిన ప్రియాంక

**మైసూరు, ఏప్రిల్ 26:** కర్ణాటక ఎన్నికల ప్రచారంలో బిజీగా గడుపుతున్న ఎఐసిసి ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ వాద్రా తన ప్రచారానికి చిన్న బ్రేక్ ఇచ్చి రెస్టారెంట్‌లో దోశ తీసుకున్నారు. అంతేకాకుండా రెస్టారెంట్‌ప్రతినిధులను అడిగి దోశ తయారీ వివరాలను తెలుసుకున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర చీఫ్ డికె శివకుమార్, పార్టీప్రధాన కార్యదర్శి కర్ణాటక ఇన్‌ఛార్జి రణదీప్ సింగ్ సూర్జేవాలా మరికొందరుసీనియర్లతోకలిసి మైసూరులోని అత్యంత ప్రాచీన హోటల్ మైలారి హోటల్‌కు ఉపాహారం సేవించేందుకు వెళ్లారు. ఇడ్లీ, దోశ తిన్న తర్వాత ప్రియాంక దోశ తయారీ వివరాలు తెలుసుకునేందుకు ఆసక్తిచూపించారు. రెస్టారెంట్ యజమాని అందుకు వెంటనే అంగీకరించి కిచెన్‌లోకి ఆమెను తీసుకుని వెళ్లారు. దోసె బాణలిలో ఉన్న పిండిని ప్రియాంక పొయ్యిమీద ఉన్న తవ్వాపై వేసి దోసెలు తయారుచేసారు. అయితే నాలుగు దోసెలు వేస్తే వాటిలో రెండు మాడిపోయాయి. సకాలంలో తీయకపోవడం వల్లనే ఇలా జరిగిందని, రెండుదోసెలు ఎంతో మంచిగా వచ్చాయని రెస్టారెంట్ నిర్వాహకులు తెలిపారు. ప్రియాంక ఈ సందర్భంగా రెస్టారెంట్ యజమాని, ఆతని కుటుంబంతో సెల్ఫీ దిగారు. దోసె తయారీలో తనకు మెళకువలు నేర్పినందుకు ఆమె వారికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రధాని మోడీకి, రాహుల్‌కి పోలికా: యెడియూరప్ప



**బెంగళూరు, ఏప్రిల్ 26:** లింగాయత్ సిఎం అవినీతిపరుడు అని ఆరోపణలు చేసిన మాజీ సిఎం సిద్ధరామయ్య లింగాయత్ కులం మొత్తాన్ని అవమానించారని మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప మండిపడ్డారు. కర్ణాటక గురించి రాహుల గాంధీకి ఏమీ తెలుసు? ఎన్నికల సమ యంలో యువరాజు అలా వచ్చి ఇలా వెళ్లిపోతున్నాడని యడియూరప్ప ఆరోపించారు. ప్రధాని నరేంద్ర మోడీకి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీకి ఏమైనా పోలిక ఉందా, ఇద్దరి మధ్య నక్కకు నాగలోకానికి ఉన్నంత తేడా ఉందని, మోడీ ముందు రాహుల్ గాంధీ ఏమాత్రం పనికిరారని, ఈ విషయమ కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలని కర్ణాటక మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప సంచనల వ్యాఖ్యలు చేశారు. కర్ణాటకలో ముస్లింల రిజర్వేషన్ల రద్దును మొదట తాను స్వాగతించానని, అయితే ముస్లిం రిజర్వేషన్ల విషయంలో కోర్టు ఎలాంటి తీర్పు ఇచ్చినా తాము గౌరవిస్తామని యడియూరప్ప అన్నారు. కర్ణాటకలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి 140 స్థానాల్లో విజయం సాధించి మరోసారి మేమే అధికారంలోకి వస్తామని మాజీ సిఎం యడియూరప్ప ధీమా వ్యక్తం చేశారు. కర్ణాటకలో మేమే అధికారంలోకి వస్తామని కాంగ్రెస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, వారి కలలు నెలవేరయని మాజీ సిఎం బిఎస్ యడియూరప్ప వ్యంగంగా అన్నారు. అసెంబ్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజు వరకు తాను ఎన్నికల ప్రచారం చేస్తానని, 70 అసెంబ్లీ నియోజక వర్గాల్లో తాను రోడ్ షోలు, బహిరంగ సభల్లో పాల్గొంటానని యడియూరప్ప వివరించారు. కాంగ్రెస్‌లో వర్గ పోరు మొదలైయిందని, మాజీ సిఎం సిద్ధరామయ్య ఓ దిక్కు, కెపిసిసి అధ్యక్షుడు డికె శివకుమార్ మరో దిక్కు వెళుతున్నారని యడియూరప్ప ఆరోపించారు. 2013 నుంచి 2018 మధ్య కాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం నీటి పారుదల శాఖలో భారీ అవినీతికి పాల్పడిందని, బిడిఎ స్కామ్, ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల కోసం పరుపులు, దిండ్లు కొనుగోలు చేయడానికి భారీ మొత్తంలో లంచాలు తీసుకుందని, ఆ మధ్యకాలంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం 100కు 100శాతం అవినీతికి పాల్పడిందని కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి బిఎస్ యడియూరప్ప విరుచుకుపడ్డారు.

# ఒక్కరోజులో కరోనా కేసులు 9629, మృతులు 29

## దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,49,16,736

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఏప్రిల్26:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొన సాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 9629 కేసులు నమోదయ్యాయి. మృతి 29 మంది. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49, 16, 736కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,43,23,045మంది కోలుకోగా 62,293మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,398 చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.68 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,62,842కి చేరగా,80,08,786మంది వరకు కోలుకున్నారు. 1,48,507మంది ప్రాణాలు కోల్పోయారు.కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,88,580కి చేరింది. అందులో 68,01,635మంది కోలుకున్నారు. 71,766మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,85,259కి చేరింది.అందులో 40,43,020 మంది కోలుకున్నారు.40,344మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య36 ,06,854కి చేరింది. అందులో 35,65,205 మంది కోలుకున్నారు. 38,064 మరణించారు.

# సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలం

## ప్రపంచంలోనే రెండో అతిపెద్దది



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మెక్సికో సముద్రగర్భంలో 900 అడుగుల లోతైన భారీ బిలాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ఇది ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బిలమని తెలిపారు. దీనిని మెక్సికోలోని యుకాటన్ ద్వీపకల్పం తీరంలో చేటుమల్ బేలో కనుగొన్నారు. ఇది సుమారు 900 అడుగుల లోతు 1,47,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉందని తెలిపారు. దీనికి టామ్ జా అని పేరు పెట్టారు. టామ్ జా అంటే మయన భాషలో లోతైన నీరు అని అర్థం. వాస్తవానికి ఈ భారీ బిలాన్ని 2021లో కనుగొన్నారు. ఈ విషయాన్ని ఫ్రాంటియర్ ఇన్ మెరైన్ సైన్స్ అనే సైంటిఫిక్ జర్నల్ ఇటీవలే ప్రచురించింది. దక్షిణ చైనా సముద్రంలో కనుగొన్న డ్రాగన్ బిలం ప్రపంచంలోనే అతి పెద్దది. దీని తర్వాతి స్థానం టామ్ జా ఆక్రమించింది. ఈ బిలాల్లో ఆక్సిజన్ శాతం చాలా తక్కువగా ఉంటుంది. సూర్య కిరణాలు ఉపరితలం వరకే ప్రసరిస్తాయి. దీని అడుగుభాగంలో సున్నపురాయి నిక్షేపాలు ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. బిలాల్లోని ప్రత్యేక పరిస్థితులు శిలాజాలను సంరక్షించడానికి తగిన వాతావరణాన్ని సృష్టిస్తాయని పరిశోధకులు చెబుతున్నారు. దీర్ఘకాలంగా అంతరించిపోయిన జాతులను గుర్తించడంలో ఇవి సహాయపడతాయి.

2012లో బహామాస్ దేశంలోని బిలాల్లో ఇతర జీవులు ఏవీ మనుగడ సాగించలేని చోట బ్యాక్టీరియాను కనుగొన్నారు. ఇతర గ్రహాలపైనా మనుగడ సాగించగల జీవరకాలపై కీలక సమాచారాన్ని అందించారు.

# మహారాష్ట్రలో పూర్తికాలం ముఖ్యమంత్రి ఏక్‌నాథ్‌షిండే

## డిప్యూటి సిఎం దేవేంద్ర ఫడ్నవిస్ స్పష్టీకరణ



**విజయపుర, ఏప్రిల్ 26:** మహారాష్ట్రలో ముఖ్యమంత్రిపదవినుంచి ఏక్‌నాథ్‌షిండేను బిజెపి తప్పిస్తుందన్న వార్తలకు ఉపముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ చెక్‌పెట్టారు. పూర్తికాలం పాటు మహారాష్ట్రముఖ్యమంత్రిగా ఏక్‌నాథ్‌షిండే కొనసాగుతారని ఆయన చెప్పారు. ప్రభుత్వం కాలపరిమితి పూర్తయ్యేంతవరకూ షిండే సిఎంగా కొనసాగుతారని తెలిపారు. వచ్చే అసెంబ్లీఎన్నికలవరకూ ఏక్‌నాథ్‌షిండే ముఖ్యమంత్రిగానే కొనసాగుతారని, తర్వాత మేం ఎన్నికల్లో పోరాడి మహారాష్ట్రలోమరోసారి విజయం సాధిస్తామని ఫడ్నవిస్ తెలిపారు. బాబలేశ్వర్ అసెంబ్లీ నియోజకవర్గంలో జరుగుతున్న ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థికి విజయపురలో ప్రచారంచేసేందుకువచ్చిన ఫ్నడిస్ మాట్లాడుతూ మహారాష్ట్రలో ముఖ్యమంత్రి మార్పు వార్తలు నిరాధారమని అంతా మీడియా సృష్టేనని ప్రకటించారు. మహారాష్ట్ర ప్రభుత్వం తరచూ బెలగావి సరిహద్దుపరంగా వివాదాలు ఎదుర్కొంటున్నదన్న ప్రశ్నకు ఆయన జవాబివ్వలేదు. ఈ అంశంప్రస్తుతం సర్వోన్నత న్యాయస్థానం పరిధిలోఉన్నందున వ్యాఖ్యానించలేనన్నారు. కర్ణాటకలో సరిహద్దుల్లో ఉన్న 865 సరిహద్దు గ్రామాలకు మహారాష్ట్రప్రభుత్వ ఆరోగ్యభద్రత పథకాన్ని అమలుచేస్తోంది, బిజెపి ప్రభుత్వం ఈస్కీంకోసం ఎలాంటి కొత్త ఉత్తర్వులు కూడా జారీచేయలేదన్నారు. గతకాంగ్రెస్‌ప్రభుత్వ హయాంలో ఈ పథకం అమలుచేసారని, మా ప్రభుత్వం హయాంలో కాదని మేం ఇందుకు సంబంధించి సరైన ఆధారాలు కూడా చూపించామన్నారు. సరిహద్దుగ్రామాల్లోని కన్నడ ప్రజలపట్ల మహారాష్ట్రప్రభుత్వం వివక్ష చూపిస్తోందన్న ఆరోపణలపై ఫడ్నవిస్ స్పందించారు. ఇవన్నీ నిరాధారమని ఆప్రాంతాల్లో అవసరమైన మౌలిక వసతులన్నింటినీ అమలుచేస్తున్నట్లు తెలిపారు. కర్ణాటక ప్రభుత్వం నాలుగుశాం రిజర్వేషన్ల నిలిపివేతను ఫడ్నవిస్ సమర్థించారు. మతం ప్రాతిపదికగా రిజర్వేషన్లను రాజ్యాంగం అనుమతించదని, బిజెపి ప్రభుత్వం ఈ పొరపాటును తొలగించి కాంగ్రెస్ ప్రభుత్వ తప్పులను సవరించిందన్నారు. ప్రస్తుతం సుప్రీంకోర్టులో ఉన్న ఈ వ్యవహారంపై ప్రభుత్వానికి సానుకూల తీర్పు వస్తుందని విశ్వసిస్తున్నట్లు డిప్యూటిసిఎం ఫడ్నవిస్ తెలిపారు.



# టార్గెట్ ముఖ్తార్ అన్సారీ - యోగి లిస్టులో మరో పేరు!

**లక్నో, ఏప్రిల్ 26:** ఉత్తరప్రదేశ్‌లో గ్యాంగ్‌స్టర్ అతిక్ అహ్మద్ ఎపిసోడ్ తర్వాత ముఖ్తార్ అన్సారీ కుటుంబం తెరపైకి వచ్చింది. దీంతో ముఖ్తార్ అన్సారీ, అతని కుమారుడు అబ్బాస్ అన్సారీలకు కష్టాలు పెరుగుతున్నాయనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. తాజాగా జైల్లో ఉన్న తండ్రీకొడుకులను ఆదాయపు పన్ను శాఖ అధికారులు విచారించవచ్చని ప్రచారంజరుగుతోంది. రూ.125 కోట్ల వ్యవహారం కేసులో వీరిని విచారించే ఛాన్స్ ఉంది. మరోవైపు ముఖ్తార్ అన్సారీ భార్య అఫ్షాన్‌పై ఉత్తరప్రదేశ్ పోలీసులు 50 వేల రివార్డును పెంచారు. ముఖ్తార్ అన్సారీ 2021 నుంచి బందా జైలులో ఉన్నారు. యూపితో పాటు పంజాబ్‌లో కూడా ముఖ్తార్‌పై కేసులు నమోదయ్యాయి. 1987లో ఓ కాంట్రాక్టు విషయంలో ముఖ్తార్‌పై మొదటిసారి హత్య ఆరోపణలు వచ్చాయి. ముఖ్తార్ అన్సారీపై ఇప్పటివరకు 61 కేసులు నమోదయ్యాయి. ఇటీవల యూపి పోలీసుల నేరస్థుల జాబితాను విడుదల చేశారు. ఈ జాబితాలో పోలీసులు రివార్డు ప్రకటించిన 12 మంది నేరస్తుల పేర్లు ఉన్నాయి. ఇందులో ముక్తార్ అన్సారీ భార్య అఫ్షాన్ అన్సారీపై 406, 420, 386, 506 సెక్షన్ల కింద కేసునమోదు చేశారు. ముక్తార్ అన్సారీ, అఫ్జల్ అన్సారీలకు సంబంధించి గ్యాంగ్‌స్టర్ చట్టం కింద ఘాజీపూర్ ఎంపి, ఎమ్మెల్యేల కోర్టులో ఏప్రిల్ 29న నిర్ణయం వెల్లడించాల్సి ఉంది. 2005లో మౌ అల్లర్లకు సంబంధించి అన్సారీపై ఆరోపణలు వచ్చాయి.



బుధవారం వరి పంట నష్టపోయిన మహిళ రైతును ఓదార్చుతున్న మంత్రి హరీష్‌రావు

# రైతులు ఆత్మవిశ్వాసం కోల్పోవద్దు

## ప్రభుత్వం అండగా ఉంటుంది: మంత్రి హరీష్‌రావు


**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:** వడగళ్ళ వానతో పంటలు నష్టపోయిన రైతులు ఎవరు అధైర్యపడొద్దని రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా సిద్దిపేట అర్బన్, సిద్దిపేట రూరల్ మండలాల పరిధిలోని నాంచారుపల్లి, బక్రిచెప్యాల, పొన్నాల, ఎన్సాన్‌పల్లి, తడ్కపల్లి, వెంకట్రావ్‌పేట, బుస్సాపూర్, ఇరోకుడు గ్రామాలతో పాటు దుబ్బాక నియోజకవర్గంలో అయన బుధవారం పర్యటించి వడగళ్ళవానతో నష్టపోయిన వరి పంటను పరిశీలించి రైతులను ఓదార్చి ధైర్యం చెప్పారు. అనంతరం అయన మాట్లాడుతూ సిఎం కెసిఆర్‌తో మాట్లాడి తప్పకుండా ప్రతి రైతుకు సహాయం అందించి న్యాయం చేస్తామన్నారు. అన్నం కలిపి నోట్లో పెట్టుకునే సమయంలో జారిపోయినట్లు ప్రకృతివైపరీత్యాల వలన చేతికందిన వరి పంటకు తీరని నష్టం జరిగిందన్నారు. గత 14 యేండ్ల నుంచి ఇలాంటి అకాల వర్షం పడలేదన్నారు. అకాల వర్షం మూలంగా జిల్లాలో వరి, మామిడి, కూరగాయల తోటలకు వేలాది ఎకరాలలో నష్టం జరిగిందని అవేదన వ్యక్తం చేశారు. దేశంలో ఎక్కడ లేని విధంగా వడగళ్ళవానతో పంటలు నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం అందిస్తామని సిఎం కెసిఆర్ ఇప్పటికే ప్రకటించారని గుర్తు చేశారు. యాసంగి వరి పంటను శ్రీరామనవమి లోపు చేతికందేలా సాగు చేయాలని రైతులను కోరారు. జిల్లాలో అకాల వర్షంతో నష్టపోయిన పంటల వివరాలను పూర్తి స్థాయిలో సేకరించి నివేదిక అందించాలని అధికారులను అదేశించినట్లు తెలిపారు. అయన వెంట జిల్లా కలెక్టర్ ప్రశాంత్‌జీవన్ పాటిల్, వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో పాటు సుడా చైర్మన్ మారెడ్డి రవీందర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు పాల్గొన్నారు. కాగా వరి పంట నష్టపోయిన రైతులు మంత్రి హరీష్‌రావు ఎదుట తమ గోడును వెల్లబోసుకుంటూ కంటతడిపెట్టారు.

# అనుమానాస్పద స్థితిలో నిందితుడు మృతి

## అపస్మారక స్థితికి చేరుకోవడంతో గాంధీఆస్పత్రికి తరలించామంటున్న పోలీసులు

## తుకారంగేట్ పోలీసులే కొట్టి చంపారంటున్న బంధువులు

## గాంధీఆస్పత్రి వద్ద బంధువుల ఆందోళన



మృతుడు చిరంజీవి (ఫైల్), గాంధీఆస్పత్రి వద్ద ఆందోళన చేస్తున్న బంధువులు

**సికింద్రాబాద్/ అడ్డగుట్ట , ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** పోలీసుల అదుపులో ఉన్న నిందితుడు అనుమానాస్పదస్థితిలో సికింద్రాబాద్ గాంధీఆస్పత్రి మార్చూరిలో మృతదేహాంగా కనిపించాడు. తుకారంగేట్ పోలీసులు విచారిస్తుండగా ఫిట్స్ వచ్చాయని, చికిత్స నిమిత్తం గాంధీఆస్పత్రికి తరలించడగా మృతి చెందాడని చెబుతుండగా, మృతుడి బంధువులు మాత్రం పోలీసులు కొట్టడం వల్లే ప్రాణాలో కోల్పోయాడని గాంధీఆస్పత్రి వద్ద ఆందోళన చేపట్టారు. వివరాల లోకి వెళితే అడ్డగుట్టలో పార్క్ చేసిన ద్విచక్రవాహనం చోరి జరిగింది. తుకారంగేట్ పోలీసులు తమకు లభించిన సమాచారం మేరకు మీర్‌పేట్ ప్రాంతానికి చెందిన చిరంజీవి (30) ఫోన్ నెంబర్ సేకరించి చోరి విరాలు ఆరా తీశారు. పోలీసుల నుంచి ఫోన్ రావడంతో చిరంజీవి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసిపెటు కున్నాడు. అడ్రస్ తెలుసుకున్న తుకారంగేట్ పోలీసులు చిరంజీవిని మంగళవారం ఉదయం అదుపులోకి తీసుకుని తుకారంగేట్ పోలీస్‌స్టేషన్‌కు తీసుకువచ్చారు. మంగళవారం రాత్రి చిరంజీవి అపస్మారక స్థితికి చేరుకోవడంతో సికింద్రాబాద్ గాంధీఆస్పత్రికి తరలించామని తుకారంగేట్ పోలీసులు చెబుతున్నారు. మంగళవారం రాత్రి కురిసిన గాలీ, వర్షం వల్ల ఆస్పత్రికి తరలించడం కాస్త ఆలస్యం అయిందని పోలీసులు తెలిపారు. చిరంజీవిని అదుపులోకి తీసుకున్న తుకారంగేట్ పోలీస్‌స్టేషన్‌కు మంగళవారం రాత్రి కుటుంబ సభ్యులు చేరుకొని చిరంజీవి కోసం ఆరా తీస్తుండగా పోలీసులు వారిని నార్త్‌జోన్ కార్యాలయానికి తరలించినట్లుగా సమాచారం.

**పోలీసులే కొట్టి చంపారు:** నిందితుడు చిరంజీవిని విపరీతంగా కొట్టడం వల్లే మృతి చెందాడని చిరలజీవి భార్య మంజుల, కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకు ఊరుకునేది లేదని గాంధీఆస్పత్రి వద్ద బుధవారం ఉదయం ఆందోళన చేపట్టారు. తుకారంగేట్ పోలీసులు మాత్రం తాము చిరంజీవిని కొట్టలేదని, అతని ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని తెలిపారు. మార్కెట్, మరికొన్ని పోలీస్‌స్టేషన్‌లలో చిరంజీవిపై చోరీ కేసులు ఉన్నాయని, పాతనేరస్థుడుకావడంవల్లే విచారణకు తీసుకువచ్చామని తెలిపారు.

# 4 పరీక్షలను వేర్వేరు తేదీల్లో నిర్వహించాలి

## ప్రభుత్వానికి విద్యార్థి, యువజన సంఘాల డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఈ నెల 30న ఒకేరోజు 4 పరీక్షలను నిర్వహించడం సరైంది కాదని.. పరీక్షల తేదీలను మార్చాలని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ), భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య(డివైఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశాయి. ఈ నెల 30న ఒకే రోజు సివిల్ కానిస్టేబుల్, కమ్యూనికేషన్ కానిస్టేబుల్, అసిస్టెంట్ ఇంజనీరింగ్(ఏఈ) జూనియర్ లైన్‌మెన్(జేఎల్ఎం) పరీక్షలను ఒకేసారి నిర్వహించడం సరైంది కాదని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు.. డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్, రాష్ట్ర కార్యదర్శి ఇనగంటి వెంకటేష్ విమర్శించారు. నిరుద్యోగులుగా ఉన్న వారు 4 పరీక్షలు రాయడానికి అర్హత ఉన్న వారు ఒకేరోజు నిర్వహించడం వల్ల కేవలం ఒక్క పరీక్షకు మాత్రమే హాజరు కాగలుగుతారని కాబట్టి 4 పరీక్షల తేదీలను మార్చి.. వేర్వేరు తేదీల్లో పెట్టేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# రెజ్లర్లపై లైంగిక వేధింపులకు పాల్పడ్డ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలి: తమ్మినేని వీరభద్రం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రెజ్లర్లపై లైగింక వేధింపులకు పాల్పడ్డ బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్‌పై చర్యలు తీసుకోవాలని సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా అనేక పథకాలు సాధించి దేశానికి గౌరవాన్ని, ప్రతిష్టను తెచ్చిపెడుతున్న అగ్రశ్రేణి క్రీడాకారులైన రెజ్లర్లు తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేయడం అత్యంత దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఒకవైపు బేటీ బచావో..బేటీ పడావో అంటూ ప్రవచనాలు పలుకుతూ.. మరో వైపు ఈ దారుణమైన నేరంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా చీఫ్‌గా ఉన్న బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషణ్ శరణ్‌సింగ్‌ను రక్షించేందుకు ప్రయత్నించడం సిగ్గు చేటన్నారు. మహిళా రెజ్లర్లు దాఖలు చేసిన పిటిషన్‌పై సర్వోన్నత న్యాయస్థానం కూడా ఈ ఆరోపణలు చాలా తీవ్రమైనవిగా పేర్కొంటూ ఢిల్లీ పోలీసులకు నోటీసులు జారీ చేసిందని తమ్మినేని గుర్తు చేశారు.అయినా కేంద్ర ప్రభుత్వం, మరియు పోలీసుల నుంచి స్పందన లేదన్నారు.రెజ్లర్ల న్యాయమైన పోరాటానికి సీపీఐఎం తెలంగాణ రాష్ట్ర కమిటీ సంపూర్ణ మద్ధతు తెలియజేస్తున్నదని, బ్రిజ్ భూషణ్‌పై వెంటనే చర్యలు తీసుకోవాలని తమ్మినేని వీరభద్రం కేంద్రప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# రాజ్యాధికారం దిశగా ముదిరాజ్‌లు అడుగులు వేయాలి

## కేంద్రం రూ.20 కోట్లతో మత్స్యశాఖ ఏర్పాటు: హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్



బుధవారం కల్వకుర్తిలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఈటల రాజేందర్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ముదిరాజ్ యువకులు చైతన్యంతో రాజ్యాధికారంకై అడుగులు వేయాలని హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సూచించారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డ్‌లో ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పెద్దేటి నిరంజన్, తాలూకా అధ్యక్షులు పుట్ట శేఖర్‌ల అధ్యక్షతన నిర్వహించిన ముదిరాజ్ బహిరంగ మహాసభకు హుజురా బాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్, కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జెడ్పీ వైస్ చైర్మన్ ఠాకూర్ బాలాజీసింగ్, జాతీయ మాజీ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ మాట్లాడుతూ ముదిరాజ్‌ల కులవృత్తి మత్స్య పెంపకానికి రూ.20కోట్లతో మొట్ట మొదటిసారిగా ఏర్పాటు చేసిన ఘనత ప్రధాని మోడీకి దక్కిందన్నారు. ఎన్నో ఏళ్లుగా ముదిరాజ్‌లను ఓటు యంత్రాలుగా వాడుకొని మనుగడ లేకుండా చేస్తున్నారని అన్నారు. ముదిరాజ్ యువకులు చైతన్యపరులై తన జాతిని కాపాడుకునేందుకు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఎస్సీ, బీసీ కులాల్లో ముదిరాజ్, గొల్లకుర్మలు అత్యధికంగా ఉన్నారని, వారు ఐక్యతగా ఉంటేరాజ్యాధికారాన్ని దక్కించుకునే సత్తా ఉందన్నారు. ముదిరాజ్‌లకు ఎక్కడ అన్యాయం జరిగిన అక్కడికి చేరుకొని నా జాతికి అన్యాయం జరగకుండా కాపాడుకుంటానన్నారు. ప్రతి ముదిరాజ్ ముదిరాజ్ సంఘంలో సభ్యుత్వాలు తీసుకుంటేనే ప్రభుత్వ పథకాలకు అర్హులవుతారన్నారు. 9 సామ్రాజ్యాలను పాలించిన సామంత రాజులు ముదిరాజ్‌లని, అనాడు రాజులుగా బ్రతికిన ముదిరాజ్ బిడ్డలు, నేడు అన్యాయానికి గురై తిండికి లేక అవస్థలు పడుతున్నారని ఆయన పేర్కొన్నారు. అనంతరం ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ మాట్లాడుతూ అత్యధికంగా ముదిరాజ్ కులస్థులకు జనాభా ప్రతిపా దికన స్థానిక సంస్థల్లో అవకాశం కల్పిస్తామని ఆయన అన్నారు. ముదిరాజ్‌లు, యాదవులు ఆత్మబంధువులని, వారి సంక్షేమానికి సీఎం కేసీఆర్ ఎన్నో కార్యక్రమాలు చేపట్టారని, కల్వకుర్తిలో ముదిరాజ్‌ల భవనం కోసం నా వంతుగా స్థలం, భవన నిర్మాణానికి సహాయ సహకారాలు అందిస్తానన్నారు. ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముదిరాజ్‌లు ప్రతి ఒక్కరు విద్యపై మక్కువ చూపాలని, మన హక్కుల కోసం పోరాడటానికి అవకాశం ఉంటుందని, ముదిరాజ్ సంక్షేమ సంఘ భవనం కోసం సహకరిస్తానన్నారు. ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండి పోరాడితేనే రాజ్యాధికారం దిశగా ముందుకు సాగుతారన్నారు. కేంద్ర ప్రభుత్వం ముదిరాజ్ సంక్షేమం కోసం భీమా, వ్యాపారానికి, వాహనాలను అందించారని జాతీయ మాజీ ఓబీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి అన్నారు. కార్యక్రమంలో కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎద్మ సత్యం, బీఆర్ఎస్ నేత బృంగి ఆనంద్‌కుమార్‌తో పాటు ముదిరాజ్ సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

# సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసుల ముందంజ

## డిజిపి అంజనీ కుమార్ వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** సైబర్ నేరాల నివారణలో తెలంగాణ పోలీసులు దేశంలోనే ముందంజలో వున్నారని డిజిపి అంజనీ కుమార్ తెలిపారు. సైబర్ నేరాల నివారణకు, నేరగాళ్ల భరతం పట్టేందుకు టి. పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారని ఆయన వెల్లడించారు. దేశ రాజధాని ఢిల్లీ నుంచి గ్లోబల్ టెర్రరిజం కౌన్సిల్, డిజిటల్ ఇండియా సంయుక్తంగా సైబర్ సెక్యూరిటీ 2023 అనే అంశంపై ఆన్ లైన్ ద్వారా నిర్వహించిన సదస్సులో డిజిపి అంజనీ కుమార్ హైదరాబాద్‌లోని తన కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డిజిపి మాట్లాడుతూ సైబర్ నేరాల నివా రణకు సైబర్ సేఫ్టీ అనే వ్యవస్థను ఏర్పాటు చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ అని ఆయన అన్నారు. మైక్రోసాఫ్ట్‌తో సహా ప్రపంచంలోని సుమారు 600ప్రముఖ ఐటి కంపెనీలు హైదరాబాద్‌లో వున్నాయని, వీటిలో దాదాపు 10 లక్షల మంది పనిచేస్తున్నారని ఆయన తెలిపారు. హైదరాబాద్‌తో పాటు శివార్లలో కూడా ఐటి కంపెనీలు వున్నాయని డిజిపి తెలిపారు. అయితే ప్రపంచ వ్యాప్తంగా సైబర్ నేరాలు పెరిగాయని, ఇందుకు ఏ దేశం కూడా మినహా యింపు కాదని ఆయన తెలిపారు. తెలంగాణ వరకు వస్తే 2019లో 2691 కేసులు, 2020లో 5024 కేసులు, 2021లో 10,303 కేసులు, 2022 లో 15,217 కేసులు నమోదయ్యాయని ఆయన తెలిపారు. సైబర్ సెక్యూరిటీలో ఎదురవుతున్న సవాళ్లను అధిగమించేందుక కొత్తగా సైబర్ సెక్యూరిటీ బ్యూరోను ఏర్పాటు చేశామని, బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ కేంద్రంగా పనిచేస్తున్న ఈ విభాగంలో 500 మంది అధికారులు, సిబ్బంది నిరం తరం పనిచేస్తున్నారని డిజిపి వెల్లడించారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని ప్రతీ జిల్లాలో సైబర్ నేరాల నివారణకు ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేశామని, ఇందుకోసం టోల్ ఫ్రీ నంబర్ 1930, 100ల ద్వారా ఫిర్యాదులను స్వీకరిస్తున్నామని ఆయన తెలిపారు. సైబర్ నేరాల నివారణలో భాగంగా ఆయా బ్యాంకుల్లో 65 కోట్ల రూపాయలను నిలిపి వేశామని ఆయన తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజల్లో మరింత చైతన్యం తెచ్చేందుకు కార్యక్రమాలు నిర్వహి స్తున్నామని, ఇదే సమయంలో పోలీసులకు ఈ విషయంలో ప్రత్యేకంగా శిక్షణను ఇస్తున్నామని డిజిపి వెల్లడించారు. ఈ సమావేశంలో ఆయా రాష్ట్రాల కు చెందిన పోలీసు ఉన్నతాధికారులు తమ తమ రాష్ట్రాల నుంచి పాల్గొన్నారు.

# విద్యుత్ ఆర్టిజన్ల సమ్మె విరమణ

## డిమాండ్ల పరిష్కారానికి కృషి

## విధుల్లో తొలగించిన 200 మంది

## విద్యుత్ అధికారులతో జరిగిన చర్చలు సఫలం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** వేతన సవరణ తదితర సమస్యలను పరిష్కరించాలంటూ తెలంగాణ విద్యుత్ సంస్థలు ట్రాన్స్‌కో, జెన్‌కో, ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో పనిచేస్తున్న ఆర్టిజన్లు చేస్తున్న సమ్మెను విరమించారు. ఈ మేరకు విద్యుత్ సంస్థల అధికారులు, ఆర్టిజన్ల సంఘాల నేతలకు మధ్య బుధవారం జరిగిన చర్చలు సఫలం కావడంతో ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. ఆర్టిజన్ల డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. అలాగే సమ్మె చేస్తున్నారనే కారణంగా విద్యుత్ సంస్థలు తొలగించిన 200 మంది ఆర్టిజన్లను తిరిగి విధుల్లోకి తిరిగి తీసుకునేందుకు ముందుకు వచ్చాయి. విద్యుత్ అధికారులతో జరిగిన చర్చల అనంతరం నిరవధిక సమ్మెను విరమిస్తున్నట్లు సంఘం ప్రధాన కార్యదర్శి సాయిలు ప్రకటించారు. గురువారం నుండి ఆర్టిజన్ ఉద్యోగులందరూ యధావిధిగా విధులకు హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కాగా వేతన సవరణతో కూడిన దీర్ఘకాలిక, న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న ఆర్టిజన్లు సమ్మెను ప్రారంభించారు. ట్రాన్స్‌కో, జెన్‌కో, విద్యుత్ పంపిణీ సంస్థలైన ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్‌లో క్షేత్ర స్థాయిలో సబ్ స్టేషన్లు, ట్రాన్స్‌ఫార్మర్ల నిర్వహణ, విద్యుత్ లైన్ల తదితర బాధ్యతలను నిర్వర్తిస్తున్న ఆర్టిజన్లు మంగళవారం ఉదయం 8 గంటల నుండి విధులను బహిష్కరించి నిరవధిక సమ్మెలోకి దిగారు. ఆర్టిజన్లకు ప్రాతినిధ్యం వహించే తెలంగాణ విద్యుత్ ఎంప్లాయిస్ యూనియన్ (హెచ్-82), ఇత్తెహాద్ ఎలక్ట్రిసిటీ కాంట్రాక్టు ఎంప్లాయిస్ యూనియన్ సమ్మెకు పిలుపునిచ్చాయి. తెలంగాణ విద్యుత్ సంస్థల్లో పనిచేస్తున్న రెగ్యులర్ ఉద్యోగుల కన్నా ఆర్టిజన్ల సంఖ్యే ఎక్కువగా ఉన్నారు. విద్యుత్ సంస్థల్లో వీరి సంఖ్య దాదాపు 60 శాతానికి పైగా ఉన్నారు. ఎస్పీడీసీఎల్, ఎన్పీడీసీఎల్, ట్రాన్స్‌కో, జెన్‌కోలో మొత్తంగా 22,525 మంది ఆర్టిజన్లు పనిచేస్తున్నారు. రెగ్యులర్ ఉద్యోగుల కన్నా ఎక్కువగా, ప్రమాదకరమైన పరిస్థితుల్లో పనిచేసే తమకు వేతన సవరణలో అన్యాయం జరిగిందంటూ ఆర్టిజన్లు సమ్మెకు దిగారు. సమ్మె చేపట్టిన రెండో రోజు తెలంగాణ ట్రాన్స్‌కో, జెన్‌కో సిఎండి ప్రభాకర్‌రావు తదితరులతో ఉద్యోగ సంఘాల నేతలు జరిపిన చర్చలు ఫలించడంతో సమ్మె విరమించారు.

# మూడు రోజుల్లోనే 2,36,194 ఎకరాల పంట నష్టం

## 27 జిల్లాల్లో అకాల వర్షాల ప్రభావం

## అత్యధికంగా 1.60 లక్షల ఎకరాల్లో దెబ్బతిన్న వరి

## వ్యవసాయ శాఖ క్షేత్ర స్థాయి పరిశీలనలో వెల్లడి

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** తెలంగాణలో గత నాలుగు రోజుల నుండి కురుస్తున్న అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులకు భారీగా పంటలు దెబ్బతిన్నాయి. కేవలం ఈ నాలుగు రోజుల వర్షానికే మొత్తంగా 2 లక్షల 36 వేల 194 ఎకరాల్లో వివిధ పంటలకు నష్టం వాటిల్లింది. ఇందులో అత్యధికంగా 1 లక్షా 60 వేల ఎకరాల్లో వరి పైర్లకు నష్టం వాటిల్లింది. రాష్ట్ర వ్యాప్తంగా ఈ పంట నష్టం 27 జిల్లాల్లో వాటిల్లింది. అత్యధికంగా జగిత్యాల జిల్లాలో పంట నష్టాలు జరిగాయి. ఈ మేరకు క్షేత్రస్థాయి పరిశీలనలో రాష్ట్ర వ్యవసాయ శాఖ తేల్చింది. అయితే ఇంకా వర్షాలు కురుస్తుండటంతో ఈ నష్టం ఇంకా పెరుగుతుందని అధికారులు చెబుతున్నారు. వివిధ జిల్లాల్లో వరుసగా నాలుగు రోజుల పాటు భరీ వర్షాలు కురవడం, ఎక్కువ ప్రాంతాల్లో వడగళ్ల కారణంగా వరి, మొక్కజొన్న, మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లినట్లు ప్రాథమికంగా తేలింది. అలాగే వరి కోతలు పూర్తై కల్లాల్లో ఉన్న, కొనుగోలు కేంద్రాలకు చేర్చిన ధాన్యం తడిసిపోయింది. దీంతో పంట నష్టాలపై సమగ్ర సర్వే చేయాల్సిందిగా ప్రభుత్వం ఆదేశించడంతో పంట నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసింది. ఖమ్మం జిల్లాలో 25 వేల ఎకరాలకు పైగా, జనగామ జిల్లాలో 23 వేల ఎకరాలు, మెదక్ జిల్లాలో 18 వేల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి. ఉమ్మడి ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, వరంగల్, సిద్దిపేట్, మెదక్ జిల్లాల్లో వరి, మిర్చి, మొక్కజొన్న, పత్తి, మామిడి, కూరగాయల పంటలు దెబ్బతిన్నాయి. ప్రకృతి వైపరీత్యాలకు నోటికందివచ్చిన పంటలు నీటిపాలు కావడాన్ని అన్నదాతలు జీర్ణించుకోలేకపోతున్నారు. కళ్ల ముందే వడగండ్లు, వరద నీటితో పంటలు నష్టపోయిన రైతుల పరిస్థితి దయనీయంగా తయారైంది. పలు జిల్లాల్లో కోతకు వచ్చిన వరి పైరు వడగళ్ల వానలకు పూర్తిగా దెబ్బతింది. చివరకు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం కొనే లోపే వర్షార్పణం అయింది. వరి కోత దశలో అకాల వర్షాలు, వడగళ్లు పడుతుండటంతో వరి కంకులు రాలిపోయాయి. మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రాల్లో వ్యవసాయ మార్కెట్లలో ఆరబోసిన వరి, మొక్కజొన్న వర్షానికి నానిపోయింది. కొనుగోలు చేసిన ధాన్యం బస్తాలు తడిసిపోయాయి. కల్లాల్లో రైతులు ఆరబోసుకున్న ధాన్యం తసిపోయింది. ఈదురు గాలులతో కూడిన వర్షం కురవడంతో పొలాల్లో వడ్లు రాలిపోయాయి. ఈదురు గాలుల ధాటికి వరి చేలు నేలకొరిగాయి. 20 రోజులుగా వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు కోసం ఎదురు చూస్తున్న అన్నదాతలకు అకాల వర్షంతో తడిసి ముద్దైపోయింది. హన్మకొండ జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వడగళ్ల వానతో వరి, మొక్కజొన్న పంటలు నేల వాలాయి. కూరగాయ పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3 వేల బస్తాలకు పైగా ధాన్యం తడిసిపోయింది. ఐకెపి కేంద్రాల్లో ఆరబోసిన ధాన్యం నీటిమయం అయింది. భువనగిరి జిల్లాలో ఈదురు గాలులతో కూడిన వర్షాలకు కల్లాల్లోని ధాన్యం నీటి పాలయింది. పంటను అమ్ముకునే సమయానికి వర్షాల వల్ల ధాన్యం తడిసి పోవడాన్ని రైతాంగం జీర్ణించుకోలేకపోతోంది.

# బీసీ గురుకుల ఇంటర్, డిగ్రీ పరీక్ష 30న

## ఇంటర్‌లో ప్రవేశాలకు 58,113 దరఖాస్తులు

## డిగ్రీలో ప్రవేశాలకు 8429 దరఖాస్తులు

## సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో బీసీ గురుకుల సొసైటీ అధ్వర్యంలో కొనసాగుతున్న ఇంటర్, డిగ్రీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ప్రవేశ పరీక్షను ఈ నెల 30న నిర్వహించనున్నట్టు మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి డాక్టర్ మల్లయ్య భట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 261 బీసీ గురుకుల జూనియర్ కాలేజీల్లో 22,400 సీట్లు అందుబాటులో ఉండగా వాటి కోసం 58,113 మంది దరకాస్తు చేసుకున్నట్టు చెప్పారు. అలాగే రాష్ట్రంలో ఉన్న 14 బీసీ డిగ్రీ గురుకుల కాలేజీల్లో 4560 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో ప్రవేశాల కోసం 8429 మంది దరఖాస్తు చేసుకున్నట్టు తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలతోపాటు మొత్తం 277 సెంటర్లలో ప్రవేశ పరీక్షను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షను నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష కేంద్రానికి అరగంట ముందుగానే విద్యార్థులు హాజరు కావాలని సూచించారు.

# గ్రామ సర్పంచ్‌లకు బిల్లులను చెల్లించాలి

## సీఎం కెసిఆర్‌కు చాడ వెంకట్‌రెడ్డి లేఖ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు చేయించిన పనులకు వెంటనే బిల్లులను చెల్లించేలా చర్యలు తీసుకోవాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఆయన బుధవారం లేఖరాశారు. సీపీఐ జాతీయ సమితి పిలుపులో భాగంగా బీజేపీ కి హఠావో.. దేశ్‌కి బచావో కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రాలు, గ్రామాల్లో పర్యటిస్తున్న సమయంలో చాలా మంది గ్రామసర్పంచ్‌లు గ్రామాభివృద్ధి కొరకు చేసిన పనులకు సంబంధించిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని ఆవేదనతో తమ దృష్టికి తీసుకొస్తున్నారని సీఎంకు రాసిన లేఖలో చాడ గుర్తు చేశారు. ఒక్కొక్క గ్రామంలో రూ. 30 లక్షలు.. రూ. 40 లక్షలు వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని చెబుతున్నారని తెలిపారు.

స్థానిక సంస్థలకు కేరళ రాష్ట్రం తరహాలో 73, 74వ రాజ్యాంగ సవరణ ద్వారా నిధులు, విధులు, బాధ్యతలు ఇచ్చి ఉంటే ఇంత సమస్య వచ్చిది కాదన్నారు. కావున తక్షణమే గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు చేసిన పనులకు పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని సీఎం కేసీఆర్‌కి రాసిన లేఖలో చాడ వెంకట్‌రెడ్డి కోరారు.

# వచ్చే నెలలో టిఎన్జీవో సంఘానికి ఎన్నికలు

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్ల అసోసియేషన్‌కు త్వరలో ఎన్నికలు జరగనున్నాయి. ఈ అసోసియేషన్ ప్రస్తుత కార్యవర్గానికి మే నెలతో పదవీ కాలం ముగుస్తోంది. రాష్ట్ర కార్యవర్గానికి మూడేండ్ల పాటు పదవిలో కొనసాగుతారు. ఈ పర్యాయం బ్యాలెట్ ద్వారా ఎన్నికలు జరిగే అవకాశాలు కన్పిస్తున్నాయి. అసోసియేషన్ ఏర్పాటు అయినప్పటి నుండి ఇప్పటి వరకూ రాష్ట్రస్థాయిలో నాయకత్వం వహించే అధ్యక్షుడు, ప్రధాన కార్యదర్శి,కోశాదికారి వంటి ప్రధాన పోస్టులను ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ వస్తున్నారు. అయితే ఈ సారి మాత్రం బ్యాలెట్ ద్వారా జరపాలనే డిమాండ్ తెరముందుకు వచ్చింది. ప్రస్తుతం అసోసియేషన్ అధ్యక్షునిగా ఎం రాజేందర్, ప్రధాన కార్యదర్శిగా ఆర్ ప్రతాప్, కోశాధికారిగా ఆర్ శ్రీనివాసరావు కొనసాగుతున్నారు. వీరి పదవీ కాలం వచ్చే నెలలో ముగియనుండడంతో నూతన కార్యవర్గం ఎన్నికలకు సన్నాహాలు చేస్తున్నారు.

# మే 1 వరకు ఎడ్‌సెట్ దరఖాస్తు గడువు

## ఎడ్‌సెట్-2023 కన్వీనర్ రామకృష్ణ

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఎడ్‌సెట్-2023కి దరఖాస్తు చేసుకోవడానికి తుది గడువును మరోసారి పెంచారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఈ మే 1 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు ఎడ్‌సెట్-2023 కన్వీనర్ ప్రొఫెసర్ ఏ రామకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గతంలో ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవడానికి అపరాధ రుసుం లేకుండా ఈ నెల 25 వరకు ఉన్న అవకాశాన్ని కాస్త మే 1 వరకు పొడిగించినట్లు కన్వీనర్ తెలిపారు.డిగ్రీ ఫైనల్ సెమిస్టర్, ఫైనల్ ఇయర్ పరీక్షలు రాసిన వారు ఎడ్‌సెట్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. పెంచిన గడువును విద్యార్థులు ఉపయోగించుకోవాలని కన్వీనర్ సూచించారు. ఇప్పటివరకు ఎడ్‌సెట్-2023కి 22వేలకు పైగా దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.

# ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతులను వెంటనే చేపట్టాలి

## జీవో 317తో స్థానికత కోల్పోయిన వారిని స్థానిక జిల్లాలకు కేటాయించాలి

## పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ ఏకగ్రీవ తీర్మానం



బుధవారం సమావేశమైన పిఆర్‌టియు కార్యవర్గం

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** వేసవి సెలవుల్లోనే ఉపాధ్యాయులకు బదిలీలు, పదోన్నతులను చేపట్టాలని పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం డిమాండ్ చేసింది. అలాగే జీవో 317తో స్థానికతను కోల్పోయిన వారిని స్థానిక జిల్లాలకు తీసుకురావాలని సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్టు సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎం చెన్నయ్య తెలిపారు. సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈ సారి నల్గొండ జిల్లాలో నిర్వహించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా నల్గొండ జిల్లా పీఆర్‌టీయూ-టీఎస్ మాజీ జిల్లా అధ్యక్షులు సుంకరి బిక్షం గౌడ్ ఆ సంఘం ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేసి.. పీఆర్‌టీయూ తెలంగాణ సంఘంలో చేరారని తెలిపారు. ఆయనతోపాటు జిల్లాలోని 18 మండలాల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు కూడా పీఆర్‌టీయూ తెలంగాణలో చేరినట్టు తెలిపారు. సంఘంలో చేరిన సుంకరి భిక్షం గౌడ్‌ను పీఆర్‌టీయూ తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకున్నట్టు తెలిపారు. ఇప్పటి వరకు రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ఉన్న మారెడ్డి అంజిరెడ్డిని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎన్నుకున్నట్టు చెప్పారు. రాష్ట్రంలో సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని.. జీవో 317 వల్ల నష్టపోయి మిగిలిపోయిన స్పౌజ్ బదిలీలను చేపట్టాలని రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని ఆర్థిక బిల్లులను వెంటనే చెల్లించాలని, పీఆర్సీ కమిషన్ రెకమండేషన్ మేరకు వేతనం నుంచి ఒక శాతం మినహాయించి పూర్తిస్థాయిలో ఈహెచ్ఎస్(హెల్త్ కార్డ్స్) అమలు పరచాలని కోరుతూ తీర్మానం చేశారు. అలాగే ప్రతి నెలా మొదటి తారీఖున వేతనాలు చెల్లించాలని ప్రత్యేక తీర్మానం చేసినట్టు తెలిపారు.

# రాష్ట్రంలో కరోనా తాజా కేసులు- 50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్26:** రాష్ట్రంలో కరోనా పాజిటీవ్ కేసులు మెల్లిగా పెరుగుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 50పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది. ఇప్పటివరకు రాష్ట్రంలో 8,43,468పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు. రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది. ఒక్క రోజులో 5813 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,87,76,293మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనానుంచి 8,38,994 మంది కోలుకోగా (99.47శాతం) బుధవారం 50మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసులసంఖ్య363కు చేరింది. బుధవారం జిహెచ్ఎంసిపరిధిలో 22 పాజిటీవ్ కేసులు నమోదు అయ్యాయి.

# తెలంగాణ సోనాకు దేశ వ్యాప్త డిమాండ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** తెలంగాణలో పండుతున్న వరి ధాన్యం సోనా రకానికి దేశ వ్యాప్తంగా డిమాండ్ పెరుగుతోంది. తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం రూపొందించిన తెలంగాణ సోనా రకం బియ్యం తక్కవ కాలంలోనే రాష్ట్రంతో పాటు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, మహారాష్ట్రతో సహా వివిధ రాష్ట్రాల్లో విస్తృతంగా ప్రాచుర్యం పొందింది. అన్ని వర్గాల ప్రజలు ఈ రకం బియ్యం అన్నం తినేందుకు ఇష్టపడుతున్నారు. దీంతో వివిధ మార్కెట్లలో సోనా రకానికి రోజు రోజుకూ ఆదరణ లభిస్తుండటంతో వినియోగదారులకు వాటిని అందుబాటులో ఉంచేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలోని పలుప్రాంతాల్లో తెలంగాణ సోనా-ఆర్ఎన్ఆర్ 15048 వరి రకం బియ్యం మార్కెటింగ్ చేసేందుకు పలు సంస్థల ముందుకు వస్తున్నాయి. ఇందులో భాగంగా తెలంగాణ సోనా రకాన్ని మార్కెటింగ్ చేసేందుకు కర్నాటక రాష్ట్రంలోని బళ్లారికి చెందిన ఒక రైస్ ఇండస్ట్రీ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంతో అవగాహన ఒప్పందం కూడా కుదుర్చుకుంది. ఈ ఒప్పందం రెండేళ్ల పాటు కొనసాగనుందని వ్యవసాయ విశ్వవిద్యాలయ అధికారులు వెల్లడించారు.

# ఎపి ఇంటర్‌లో అత్యుత్తమ ఫలితాలు

## అగ్రగామి విద్యాసంస్థగా నారాయణ రికార్డ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్‌లో ఇంటర్మీడియట్-2023 ఫలితాల్లో నారాయణ రికార్డుల మోత మోగించింది. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అన్ని గ్రూపుల్లో స్టేట్ టాప్ మార్కులతో అదరగొట్టింది. సీనియర్ ఇంటర్‌లో 1000 మార్కులకు గాను 989 మార్కులతో 17 మంది.. 988 మార్కులతో 18 మంది.. 987 మార్కులతో 46 మంది విద్యార్థులు స్టేట్‌లోనే అత్యుత్తమ మార్కులను సాధించగా.. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో 470 మార్కులకి గాను 466 ఆపైన 7 మంది.. 465 ఆపైన 26 మంది విద్యార్థులు సాధించారు. జూనియర్ బైపీసీ విభాగంలో 440 మార్కులకు గాను 436 మార్కులు సాధించారని నారాయణ విద్యా సంస్థల డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ పేర్కొన్నారు. ఏ విధంగా చూసినా ఆంధ్రప్రదేశ్‌లో నారాయణ తప్ప మరి ఏ ఇతర విద్యాసంస్థ ఇటువంటి ఫలితాలు సాధించలేదని వారు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటర్ ఎంపీసీ మరియు బైపీసీ విభాగాల్లో అత్యుత్తమ మార్కులుసాధించి రికార్డు నెలకొల్పామన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభం నుంచి ఇంటిగ్రేటెడ్ ప్రోగ్రామ్‌ను పటిష్టమైన మైక్రోషెడ్యూల్స్‌గా రూపొందించి కాన్సెప్ట్యువల్ ఓరియంటేషన్‌లో విద్యాబోధన చేయటం వలనే తమ విద్యార్థులు ఇంతటి అద్భుత ఫలితాలను సాధించగలిగారని తెలిపారు. తద్వారా ఆంధ్రప్రదేశ్‌లోని నారాయణ విద్యా సంస్థల్లో జూనియర్ మరియు సీనియర్ ఇంటర్‌లలో అత్యధిక పాస్ పర్సంటేజ్ సాధించటం జరిగిందని తెలిపారు. సబ్జెక్టుల వారీగా విశ్లేషణాత్మక ధోరణిలో విద్యార్థుల మేధోసంపత్తిని పెంపొందించే విధంగా పాఠ్యాంశ బోధన చేయటం అనేది నారాయణ ప్రత్యేకతగా చెప్పారు. 44 సంవత్సరాల ఈ మహాప్రస్థానానికి కొనసాగింపుగా, నేటి ఈ ఇంటర్‌లో సాధించిన అత్యద్భుత మార్కులే రేపటి జేఈఈ మెయిన్, అడ్వాన్స్‌డ్, నీట్ మరియు ఎయిమ్స్ ఫలితాలకు ఆరంభమని, ఆ ప్రవేశ పరీక్షలన్నింటిలోనూ తమ విద్యార్థులే అత్యద్భుత ర్యాంకులు సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించిన తమ విద్యార్థులకు, తల్లిదండ్రులకు, అధ్యాపక బృందానికి నారాయణ విద్యాసంస్థల తరపున అభినందనలు తెలియజేశారు.

# పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి: తెలంగాణ రైతు ఐక్యవేదిక

**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** అకాల వర్షాలు, వడగండ్ల వానలు, ఈదురు గాలులతో పంట నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని తెలంగాణ రైతుఐక్యవేదిక డిమాండ్ చేసింది. ఈ మేరకు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్సా రెడ్డి ఒకప్రకటనలో అకాల వర్షాలకు మామిడి, నువ్వు, వరి,మొక్కజొన్న,కూరగాయలు పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయన్నారు.

# మావోయిస్టుల దుశ్చర్యలతో నెత్తురోడుతున్న ఛత్తీస్‌గఢ్

### నక్సల్స్‌పై పోరులో పాఠాలు నేర్వని సర్కారు

### ఎనిమిదేళ్లలో 250 మంది పోలీసులు, రాజకీయ నేతల బలి

### డ్రోన్ టెక్నాలజి అందుబాటులోకి వచ్చినా ఆగని నక్సల్స్ దాడులు



**హైదరాబాద్, ఏప్రిల్ 26, ప్రభాతవార్త:** దేశంలో మావోయిస్టు కార్యకలాపాలు ఎక్కువగా వున్న ఛత్తీస్‌గడ్‌లో నక్సలైట్లు మరోసారి రెచ్చిపోయారు. ఆ రాష్ట్ర సాయుధ బలగాలను లక్ష్యంగా చేసుకుని దంతేవాడ జిల్లా అటవీ ప్రాంతంలో బుధవారం ఉదయం జరిపిన ముప్పేట దాడిలో 13 మంది బలగాల మరి కొందరు తీవ్రంగా గాయపడడం ఛత్తీస్‌ఘడ్‌తో పాటు తెలంగాణ సరిహద్దు జిల్లాలలోనూ సంచలనం రేపింది. గడచిన కొంతకాలంగా స్తబ్దుగా వున్న నక్సలైట్లు ఒక్కసారిగా కూంబింగ్‌కు వచ్చిన సాయుధ బలగాలపై మందుపాతర పేల్చడం ద్వారా మారణహోమానికి పాల్పడ్డారు. ఛత్తీస్‌ఘడ్‌లో నక్సలైట్లు పోలీసు బలగాలపై దాడులకు పాల్పడడం తొలిసారి కాకపోయినా ఏళ్లు గడుస్తున్నా ఆ రాష్ట్ర సర్కారు కానీ పోలీసు బలగాలు కానీ నేటికీ పాఠాలు నేర్చక పోవడం అతిపెద్ద వైఫల్యంగా నిపుణులు అభివర్ణిస్తున్నారు. తెలంగాణతో సరిహద్దులు పంచుకోవడంతో పాటు మావోయిస్టు కార్యకలాపాల అణచివేతలో తెలంగాణతో కలిసి అనేక ఆపరేషన్లు నిర్వహించిన ఛత్తీస్‌ఘడ్‌లో 50 వేల మందికి పైగా సిఆర్‌పిఎఫ్ బలగాలు వున్నా కూడా నక్సల్స్‌పై పోరులో విజయం సాధించలేక పోవడంపై ఆ రాష్ట్ర సర్కారుతో పాటు కేంద్రం కూడా బాధ్యత వహించాలని వారంటున్నారు. గడచిన ఎనిమిదేళ్లలో ఛత్తీస్‌ఘడ్‌లో 250 మందికి పైగా పోలీసులు, రాజకీయ నేతలు బలవడం ఇందుకు ఉదాహరణగా నిపుణులు ఉదహరిస్తున్నారు. ఇక ఛత్తీస్ ఘడ్ రాష్ట్రంలో నక్సలైట్లపై పోరుకు డ్రోన్ టెక్నాలజిని అందుబాటులోకి తెచ్చినా మావోయిస్టుల దాడులు మాత్రం ఆగడం లేదు.

దేశంలో మావోయిస్టులకు పట్టున్న ప్రాంతాలలో ఛత్తీస్‌గడ్ రాష్ట్రం ఒకటిగా చెప్తారు. మావోయిస్టుల లక్ష్య ఆబుజ్‌మడ్ ఇదే రాష్ట్రంలో వుండడం, ఇందులో కొంత భాగం మహారాష్ట్రలో వుండడం విశేషం. ఒకప్పుడు ఉమ్మడి ఏపిలో మావోయిస్టులు పోలీసు బలగాలపై దాడులకు పాల్పడిన ఘటనలు అనేకం వున్నాయి. అయితే 2004లో రాజశేఖర్ రెడ్డి సర్కారుతో చర్చలు విఫలమైన తరువాత రాష్ట్రంలో మావోయిస్టులపై పోలీసుల దాడులు పెరగడం, ఇదే సమయంలో కోవర్టు ఆపరేషన్లు పెరగడం, లొంగుబాట్లు ఎక్కువవడంతో ఏపిలో నక్సలైట్ల ఉనికి చాలా వరకు తగ్గింది. దీంతో ఉమ్మడి ఏపిలో కీలక స్థానాల్లో వున్న నక్సలైట్లు ఛత్తీస్‌గడ్‌తో పాటు పశ్చిమ బెంగాల్, బీహార్, మహారాష్ట్ర, ఒడిషా రాష్ట్రాలకు వలస వెళ్లారు. ఇందులో ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోనే మావోయిస్టులు పోలీసులు, రాజకీయ నాయకులను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పోలీసు విభాగం కొంత బలహీనంగా వుండడం, మావోయిస్టుల కార్యకలాపాలను అణచి వేసేందుకు తెలంగాణ, ఏపి తరహాలో గ్రే హౌండ్స్ తరహాలో ప్రత్యేక విభాగం లేక పోవడం మరో వెలితిగా చెప్తారు. దంతేవాడ, సుక్మా, బస్తర్ తదితర జిల్లాలన్నీ దట్టమైన అటవీ ప్రాంతంగా వుండడం మావోయిస్టులకు బాగా కలిసి వస్తున్న మరో అంశం. ఈ నేపధ్యంలోనే మావోయిస్టులు ఆ రాష్ట్రంలో పోలీసులు, రాజకీయ నాయకులు, తమకు వ్యతిరేకంగా వున్న వారిని సులభంగానే టార్గెట్ చేయగలుగారు. ఇక గడచిన ఎనిమిదేళ్లుగా ప్రతీ ఏడాది వరుసగా ఈ తరహా ఘటనలు జరుగుతున్నా ఆ రాష్ట్ర సర్కారు పటిష్టమైన చర్యలు తీసుకోక పోవడం గమనార్హం. ఈ విషయంలో కేంద్రం కూడా సరైన దిశా నిర్దేశం చేయక పోవడం మరో విశేషం. ఛత్తీస్‌గడ్‌లో నక్సలైట్ల ఏరివేతకు 50 వేల మందికి పైగా సిఆర్‌పిఎఫ్ బలగాలను మొహరించిన కేంద్రం ఈ బలగాల కోసం అటవీ ప్రాంతంలోనూ ప్రత్యేక బెటాలియన్ కేంద్రాలను నెలకొల్పింది. నక్సలైట్ల ఏరివేతలో అవసరం అయితే వినియోగించుకునేందుకు డ్రోన్ టెక్నాలజిని కూడా వారికి సమకూర్చింది. ఈ క్రమంలోనే సిఆర్‌పిఎఫ్ బలగాలు అనేకమార్లు నక్సలైట్ల స్థావరాల కోసం డ్రోన్లను వాడారు. అయితే ఇదే సమయంలో డ్రోన్లను నక్సలైట్లు సైతం పోలీసు బలగాలపై వాడడం విశేషం. ఇక ఇదే సమయంలో ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర సర్కారు తెలంగాణ గ్రే హౌండ్స్ పోలీసు బలగాలతో కలిసి అనేక సందర్భాలలో జాయింట్ ఆపరేషన్లు నిర్వహించింది. ఈ ఆపరేషన్ల సమయంలో సిఆర్‌పిఎఫ్ బలగాలు ఉన్నతాధికారులు సైతం పాల్గొనడం గమనార్హం. తెలంగాణ, ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దుల్లో రెండురాష్ట్రాల పోలీసు ఉన్నతాధికారులతోపాటు సిఆర్‌పిఎఫ్ బలగాల ఉన్నతాధికారులు తరచూ ఉన్నతస్థాయి సమావేశాలు నిర్వహిస్తుండడం చెప్పుకోదగ్గ అంశం. ఇలా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రంలో నక్సల్స్ ఏరివేతకు ఇన్ని చర్యలు తీసుకుంటున్నా పోలీసు బలగాలపై దాడులు మాత్రం ఆగడం లేదు. ఇలా ఎందుకు జరుగుతుందనే విషయంలో ఆ రాష్ట్రంతో పాటు కేంద్రం కూడా తీవ్రంగా దృష్టి సారించాలని నిపుణులతో పాటు విశ్రాంత పోలీసు అధికారులంటున్నారు. ఛత్తీస్ ఘడ్ రాష్ట్ర పోలీసులకు నక్సల్స్ ఏరివేతలో మరింత శిక్షణ ఇవ్వడంతో పాటు అటవీ ప్రాంతంలో కూంబింగ్ నిర్వహించే సమయంలో వాహనాలకు బదులు ప్రత్యామ్నాయ పద్దతులను ఎంచుకునే విధంగా సూచనలు చేయాలని వారంటున్నారు. వాహనాలపై కూంబింగ్ వెళ్లే ముందు ఆ మార్గాలలో మందు పాతరలు వుంటే కనుగొనేందుకు ప్రత్యేక బృందాలను పంపడం, ఇదే సమయంలో నడుచుకుంటూ వెళ్లడం వంటి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం ద్వారా నక్సలైట్లను ఎదుర్కోవచ్చని వారంటున్నారు.

## మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ తండ్రికి నివాళులు అర్పించిన బండి సంజయ్

**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ తండ్రి ఎన్‌జె మురళీధర్‌రావు అంత్యక్రియలు కాచిగూడలోని హిందూ శ్మశాన వాటికలో నిర్వహించారు. రామంతపూర్ నుంచి ప్రారంభమైన అంతిమ యాత్రలో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్‌కుమార్, ఎమ్మెల్యే ఈటల రాజేందర్, సీనియర్ నేతలు చింతల రాంచంద్రారెడ్డి, తూళ్ల వీరేందర్‌గౌడ్, మనోహర్‌రెడ్డి మాజీ మేయర్ బొంతు రాంమోహన్, మాజీ కార్పోరేటర్లు, వివిధ పార్టీలకు సంబంధించిన నేతలు పాల్గొన్నారు. అదేవిధంగా గవర్నర్ బండారు దత్తాత్రేయ, మాజీ గవర్నర్ విద్యాసాగర్‌రావు, మాజీ ఎంపి సర్వేసత్యనారాయణ, డా.పి.వినయ్‌కుమార్, పొంగులేటిసుధాకర్‌రెడ్డిలు ఫోన్‌ద్వారా పరామర్శించారు.

## రైతు, యువత ఏకమై బిఆర్ఎస్‌ను బొందపెట్టే సమయం వస్తుంది: రేవంత్‌రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 26 ప్రభాతవార్త:** అకాల వర్షాలతో కల్లాల్లో ధాన్యం తడిసి, రైతులు కన్నీరు మున్నీరుగా ఏడుస్తున్నారని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో ఇపరిస్థితి ఉంటే అయ్య ఔరంగాబాద్‌లో, కొడుకు ప్లీనరీల తో పేరుతో రాజకీయసభలు పెట్టుకుని ఊరేగుతున్నారన్నారు. వీళ్లకు మానవత్వఉందా?బాధ్యతఉందా? ఇదిప్రభుత్వమేనా?అంటూ ప్రశ్నించారు. రైతులు, యువతఏకమైన బిఆర్ఎస్‌ను బొందపెట్టే సమయం వస్తుందని ట్వీట్ చేశారు.

## సూడాన్‌నుంచి 360 మంది భారతీయులతో ఢిల్లీచేరిన విమానం



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 27:** అంతర్గత ఆధిపత్యపోరుతో అట్టుడికిపోతున్న ఆఫ్రికా దేశం సూడాన్‌లో బిక్కుబిక్కుమంటున్న భారతీయులను భారత్‌కు రప్పించేందుకు విస్తృత ఏర్పాట్లు జరిగాయి. మొదటి విడతగా 360 మంది భారతీయులు సూడాన్‌నుంచి బయలుదేరి న్యూఢిల్లీకిచేరుకున్నారు. భారతప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ కావేరి చర్యల్లోభాగంగానే మొదటి విమానం న్యూఢిల్లీకి చేరింది. ఆపరేషన్‌కావేరి పథకం కింద సౌదీ అరేబియాలోని జెడ్డా నగరానికి మొత్తం సూడాన్‌లోని భారతీయులను తరలించింది. నౌకా మార్గంలోను, వాయు మార్గంలోను అక్కడ చిక్కుకున్న భారతీయులను స్వదేశానికి రప్పిఇస్తోంది. జెడ్డాలో ఉన్న విదేశాంగశాఖ సహాయ మంత్రి వి.మురళీధరన్ ఈ తరలింపు కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు. మొత్తం 278 మంది భారతీయులను సూడాన్ ఓడరేవునుంచి భారతీయ నౌక ఐఎన్ఎస్ సుమేధలో జెడ్డాకు తరలించారు. సూడాన్ పారామిలిటరీ ర్యాపిట్ సపోర్స్ ఫోర్స్, సైనిక యంత్రాంగం 72 గంటల కాల్పుల విరమణను అమలుచేస్తుండటంతో ముందు భారతీయులను తరలిస్తోంది. సూడాన్ అధికారులతోపాటు భారత విదేశాంగశాఖ సూడాన్‌లోని భారతీయ దౌత్య అధికారులు యుఎన్, సౌదీ అరేబియా, యుఎఇ,ఈజిప్టు, అమెరికా ఇతర దౌత్యరాయబారకార్యాలయాలను సంప్రదిస్తూ ఎప్పటికప్పుడు భారతీయులను సమీకరిస్తున్నారు. ప్రధాని నరేంద్రమోడీ అధ్యక్షతన ఇందుకు సంబంధించి ఉన్నతస్థాయి సమీక్ష కూడా నిర్వహించారు.సూడాన్‌లో చిక్కుకున్న భారతీయులందరినీ సురక్షితంగా భారత్ కు తరలించాలని సమావేశంలో ప్రధాని నిర్ణయాన్ని ప్రకటించడంతో వాయు మార్గం, నౌకామార్గంలో భారతీయుల తరలింపు ప్రారంభించారు.

# భారత్‌లో పరివర్తన కోసం మిషనే బిఆర్ఎస్

## మహారాష్ట్ర జిల్లా పరిషత్ ఎన్నికల్లో గులాబీ జెండా : సిఎం కెసిఆర్ సమక్షంలో చేరిన మహారాష్ట్ర నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్26:** భారత్‌లో పరివర్తనతోనే అభివృద్ధి సాధ్యమని... ఇందుకోసం పుట్టిన మిషనే బిఆర్ఎస్ అని ఆ పార్టీ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు స్పష్టం చేశారు. అలాంటి మార్పు వచ్చే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలిపారు. మహారాష్ట్రలోని చంద్రాబపూర్ నుంచి వివిధ పార్టీల నాయకులు బిఆర్ఎస్‌లో చేరారు. తెలంగాణ భవన్‌లో కెసిఆర్ వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణలో మిషన్ భగీరథ్ ద్వారా ప్రతి ఇంటికి నీళ్లిస్తున్నామని... రైతు సంక్షేమం కోసం రైతుబంధు,బీమా అమలు చేస్తున్నామని... ఈ పథకాలు మహారాష్ట్రలో ఎందుకు అమలు చేయలేరని సిఎం కెసిఆర్ ప్రశ్నించారు. మహారాష్ట్రలోని అనేక నదులు ప్రవహిస్తున్నా ఎందుకు సాధ్యం కావడం లేదన్నారు. ఇవన్నీ సుసాధ్యం చేసేందుకే బిఆర్ఎస్ సమస్యలు ఎందుకు పరిష్కారం కావో చూద్దామని పిలుపునిచ్చారు. ఓటు ద్వారానే అన్నింటీని సాధ్యం చేయవచ్చని కెసిఆర్ తెలిపారు. ీ భారత్‌లో పరివర్తన లేకుండా సమస్యల్ని దూరం చేయలేం, ప్రస్తుతం కొనసాగుతున్న విధానాన్ని మనం చూస్తూనే ఉన్నామని, మళ్లీ అదే పద్ధతిలో కాకుండా మార్చురావాల్సిన అవసరం కచ్చితంగా ఉందన్నారు. నాగ్‌పూర్‌లో ఒక ఆఫీస్‌ను కొనుగోలు చేశామని, ఔరంగాబాద్‌లో కార్యాలయాన్ని కొనుగోలు చేస్తున్నామని తెలిపారు. భారత్ పరిర్తన్ కోసం ఏర్పాటైన మిషన్ బిఆర్ఎస్. ఎప్పటి వరకు మార్పు రాదో అప్పటి వరకు ఈ మిషన్ కొనసాగుతూనే ఉంటుందని, బిఆర్ఎస్ సర్కార్ ఏర్పాటైతే నూటికి నూరు శాతం రెండు,రెండున్నరేళ్లలో మహారాష్ట్ర మెరిసిపోతుందన్నారు. మహారాష్ట్రలో బిఆర్ఎస్‌కు ఏం పని అని ఫడ్నవీస్ అన్నారు. తెలంగాణ మోడల్ అమలు చేస్తే వెళ్లిపోతామని చెప్పామని, ఫడ్నవీస్ ఇప్పటి వరకు సమాధానం ఇవ్వలేదన్నారు. తెలంగాణ మోడల్ దేశంలో ఎక్కడా లేదని, మహారాష్ట్ర జిల్లా పరిషత్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు. ప్రజల్లో పరివర్తన రాకపోతే దేశ ప్రజల కష్టాలు దూరం కావని, అందుకనే భారత్ పరివర్తన్ మిషన్‌గా బిఆర్ఎస్ పనిచేస్తుందన్నారు.

తెలంగాణ భవన్‌లో సిఎం కెసిఆర్ సమక్షంలో డిఎన్‌డీ మహారాష్ట్ర అధ్యక్షుడు ఆనంద్‌రావు అంగళ్వార్ బిఆర్ఎస్‌లో చేరారు.

చంద్రాపూర్ బంజారా ఉమెన్ అధ్యక్షులు రేష్మ చౌహాన్,కాంగ్రెస్ పార్టీ మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు బల్బీర్‌సింగ్, మైనారిటీ సెల్ ప్రధాన కార్యదర్శి రవీందర్‌సింగ్‌తో పాటు గడ్చిరోలి మాజీ జెడ్పీ చైర్మన్ సమ్మయ్య గులాబీ కుండువా కప్పుకున్నారు. తన వెంట నడవడానికి వచ్చిన మహారాష్ట్ర నేతలకు సిఎం కెసిఆర్ సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

# పేలిన పాతర

≫ టీంకు చెందిన వారుగా గుర్తించినట్లు ఆర్మీ అధికారులు,బస్తర్ ఐజీ సుందర్ రాజ్ తెలిపారు.మృతులలో 10 మంది డీఆర్జీ జవాన్లు, 1 డ్రైవర్ ఉన్నట్లు అధికా రికంగా వెల్లడించారు. వీరిలో హెడ్‌కానిస్టేబుల్‌లు జోగా సోధి, మున్నా రామ్‌కడ్తి, సంతోష్‌తమో, కానిస్టేబుల్‌లు దుల్గో మాండవి, లక్ష్మ మార్కం, జోగా కవాసి, హరిరామ్ మాండవి, రాజురామ్ కర్తమ్, జైరా పొడియం, డ్రైవర్ ధనిరామ్ యాదవ్‌లుగా గుర్తించినట్లు వివరించారు. కాగా మృతదేహాలను, క్షతగాత్రులను రాయ్‌పూర్‌లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు ఉన్నతాధికారులు తెలియజేశారు. అరన్‌పూర్‌లో మావోయిస్టుల ఉనికి ఉందన్న పక్కా సమాచారంతో డీఆర్జీ బృందం నక్సల్స్ వ్యతిరేక ఆపరేషన్ చేపట్టింది. సంఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే ఉన్నతాధికారుల ఆధ్వర్యంలో వందలాది మంది బలగాలు సంఘటన స్థలానికి చేరుకుని కూంబింగ్ చేపట్టారు. ఈ ఘటనపై ఐజి దంతేవాడ జిల్లాలోని అరన్‌పూర్ పోలీసు స్టేషన్ పరిధిలో మావోయిస్ట్ క్యాడర్ ఉన్నారని సమాచారం అందిందని చెప్పారు. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్ కోసం దంతేవాడ నుంచి డిఆర్‌జీ ఫోర్స్ ఆపరేషన్ ముగించుకుని వెనుదిరిగి వస్తున్న సమయంలో మావోయిస్ట్‌లు ఐఇడిని పేల్చారని ఆయన వివరించారు. కాగా ఇటీవల కొంతకాలంగా పోలీసులకు మావోయిస్ట్‌లకు మధ్య దాదాపుగా యుద్ధవాతావరణం నెలకొంది. గత వారంలో మావోయిస్ట్‌లు ఒక లేఖ విడుదల చేస్తూ కామ్రేడ్స్‌ను హతమార్చిన పోలీసులపై ప్రతీకార చర్య త్వరలోనే ఉంటుందని హెచ్చరికలు జారీ చేశారు. ఘటన జరిగిన వెంటనే చత్తీస్‌గడ్ ప్రభుత్వం అప్రమత్తం అయ్యింది. ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించి పరిస్థితిని సమీక్షించారు. మావోయిస్ట్‌లు ఒక పథకం ప్రకారం పోలీసులను అక్కడికి రప్పించి మందుపాతర పేల్చి ఈ ఘాతుకానికి పాల్పడినట్లు గుర్తించారు. క్షతగాత్రులను వెంటనే రాయ్‌పూర్ ఆసుపత్రికి తరలించడంతో పాటు వారికి ప్రత్యేక చికిత్స సదుపాయాలను సమకూర్చాలని ఆదేశించారు. మరోపక్క అదనపు బలగాలను ఆ ప్రాంతంలో మోహరింపచేశారు. మావోలు అక్కడి పరిసరాల్లోనే సంచరిస్తూ ఉంటారని, వారిని పట్టుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి మీడియాతో మాట్లాడుతూ ఇది చాలా దురదృష్టకర ఘటనగా అభివర్ణించారు. ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించదని అన్నారు. మావోల కదలికలను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రత్యేక ప్రణాళికను రూపొందిస్తామని ఆయన అన్నారు. పోలీసులను హతమార్చిన మావోయిస్ట్‌లను వదిలిపెట్టేది లేదని, వారికి పట్టుకుని చట్టం ముందు నిలబెడతామని ఆయన అన్నారు,

**ఘటనపై కేంద్ర హోం మంత్రి ఆరా:** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలో జరిగిన నక్సల్స్ ఘాతుకంపై కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్‌షా రాష్ట్ర ముఖ్యమంత్రితో చరవాణి ద్వారా సంప్రదించి సమాచారం తెలుసుకున్నారు. ఈ దాడిలో ప్రాణాలు కోల్పోయిన ఆర్మీ బలగాలకు ప్రగాఢ సంతాప సానుభూతిని తెలియజేశారు. అదేవిధంగా ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రానికి కేంద్రం అండగా ఉంటుందని, నక్సలెట్‌ల ఏరివేతకు పూర్తి సహకారం అందిస్తామని ఛత్తీస్‌ఘడ్ ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. కాగా ప్రధాని మోడి ఈ ఘటనపై స్పంధించారు. అమరవీరుల త్యాగం వృధా పోదని అన్నారు. పోలీసుల మృతి పట్ల ప్రధాని సంతాపం ప్రకటించారు.

# అన్నదాత ఆగమాగం

### రైతులను వెంటాడుతున్న వర్షాలు

### కుంభవృష్టి వానలతో చేతికి వచ్చిన పంట నష్టం

### మరో ఐదు రోజుల వర్షసూచనతో ఆందోళన

**ప్రభాతవార్త / న్యూస్ నెట్‌వర్క్**

ప్రకృతి ఒక్కసారిగా అన్నదాతపై కన్నెర్ర చేసింది. ఊహించని విధంగా ఒక్కసారిగా కుండపోత వర్షాలు వడగళ్లతో కలసి కురియడంతో అన్నదాతలకు కోలుకోలేని నష్టానికి గురయ్యారు. పంట చేతికి వచ్చిన మరో రెండు మూడు రోజుల్లో మార్కెట్‌కు తరలించాలని ఏర్పాట్లు చేసుకుంటున్న రైతులు అకాల వర్షంతో తల్లడిల్లిపోతున్నారు. ముఖ్యంగా మంగళవారం రాత్రినుంచి బుధవారం తెల్లవారుజాము వరకు తెలంగాణలో అన్ని ప్రాంతాల్లో వర్షాలు రికార్డు స్థాయిలో కురిసాయి. చివరకు కొనుగోలు కేంద్రాలకు చేరిన ధాన్యం కూడా వర్షానికి తడిసి ముద్దయ్యింది. ఈదురుగాలులు, వడగళ్లతో ఉద్యానపంటలు కూడా నాశనం అయ్యాయి. మామిడి. అరటి చెట్లు దెబ్బతిన్నాయి. ఉమ్మడి నిజామాబాద్‌లో వరి, నువ్వులు. సజ్జ వంటి పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. సుమారు నాలుగవేల అయిదు వందల ఎకరాల్లో పంట నష్టం కలిగి ఉంటుందని అంచనా వేస్తున్నారు. వనపర్తి జిల్లాలోని గోపాల్‌పేట, పెద్దమండి, వనపర్తి, (ల్లాఘనపురం మండలాల్లో భారీ వర్షం నమోదు అయ్యింది. నిర్మల్ జిల్లా ధానూరు మండలంలో ఈదురుగాలులతో మొక్కజొన్న, వరి, మామిడికి తీవ్ర నష్టం వాటిల్లింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడ లోని నస్రుల్లాబాద్, బీర్కూర్, జగిత్యాల జిల్లాలోని ధర్మపురి, వెల్గటూరు, గొల్లపల్లి, పెగడపల్లి, మల్యాలచ, కొడిమ్యాల, మండలాల్లో పంట నష్టం వాటిల్లింది. మెదక్ జిల్లాలోని రామాయంపేట, హవేలీ ఘన్‌పూర్‌లలో పంట నష్టం వాటిల్లింది. సంగారెడ్డి జిల్లా జోగిపేట మార్కెట్‌లో ధాన్యం తడిసి ముద్దయ్యింది. ములుగు జిల్లా తాడ్వాయి లింగాలలో పిడుగు పడి పది ఆవులు, ఎద్దులు మృతి చెందాయి. ఉమ్మడి వరంగల్, మెదక్ జిల్లాల్లో మంత్రులు ఎర్రబెల్లి దయాకర్‌రావు, హరీష్‌రావులు పర్యటించి పంటనష్టాన్ని అంచనా వేశారు. రైతులకు ప్రభుత్వం నుంచి తగిన సహాయం అందేలా చర్యలు తీసుకుంటామని వారు హామీ ఇచ్చారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతులకు పది లక్షల రూపాయల నష్టపరిహారం ఇస్తామని హరీష్‌రావు అన్నారు. ఒక్క సిద్ధిపేటలోనే అకాల వర్షం కారణంగా సుమారు 35 వేల ఎకరాల్లో పంట నష్టం కలిగిందని వివరించారు. ఇంకా పూర్తి స్థాయిలో సర్వే నిర్వహిస్తున్నామని, ప్రతి రైతులకు నష్టపరిహారం ఇవ్వడానికి తమ ప్రభుత్వం సిద్దంగా ఉందని ఆయన హామీ ఇచ్చారు. ఒక్కనెల ముందు నాట్లు వేసి ఉంటే రైతులకు ఎంతో ప్రయోజనం కలిగేదని, భవిష్యత్తులో ఒక నెల ముందుకు సీజన్ తీసుకురావడానికి రైతులకు అవగాహన కల్పిస్తామని మంత్రి అన్నారు. అకాల వర్షాలపై మంత్రి కేటీఆర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్లు, పోలీసు కమిషనర్లు, ఎస్పీలు, వ్యవసాయ శాఖ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు. జిల్లా అధికార యంత్రాంగం అంతా క్షేత్రస్థాయిలో రైతులకు అందుబాటులో ఉండాలని ఆయన ఆదేశించారు. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో అకాల వర్షాల వల్ల కలిగిన నష్టాని వెంటనే సర్వే చేసి వివరాలు అందించాలని ఆయన కోరారు. రైతులకు అండగా అధికారులు వ్యవహరించాలని ఆయన ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసింది. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో తంగళ్లపల్లి, గంభీరావుపేట, ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండల్లాల్లో వర్షాలకు మామిడి కాయలు నేలరాలాయి. కాగా తెలంగాణాలో మరో అయిదు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ చేసిన హెచ్చరికలు రైతుల్లో ఆందోళనను కలిగిస్తున్నాయి. ఉమ్మడి అదిలాబాద్, నిజామాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరికలు చేసింది. గురువారం హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని, మహబూబ్‌నగర్, మెదక్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం ప్రకటించింది.

# రాయల్ ఛాలెంజర్స్‌పై కోల్‌కతా నైట్‌రైడర్స్ విజయం

### 21 పరుగుల తేడాతో సొంత గడ్డపై ఆర్సీబీ ఓటమి



**బెంగళూరు:** ఐపిఎల్ 2023 సీజన్‌లో 36వ మ్యాచ్‌గా రాయల్‌ఛాలెంజర్స్ బెంగళూరు, కోల్‌కత్తా నైట్‌రైడర్స్ జట్లమధ్య జరిగినపోటీలో ఆర్సీబీ సొంతమైదానంలో మరోసారి ఓటమి చవిచూసింది. 21పరుగుల తేడాతో ఓడిపోయింది. కెప్టెన్‌విరాట్‌కోహ్లీ 54పరుగులు చేసి అర్థసెంచరీతో మెరిసినా ఓటమి ఎదుర్కొనక తప్పలేదు. కెకెఆర్ ఆటగాళ్లు కీలక సమయంలో బౌలింగ్, ఫీల్డింగ్‌తో అదరగొట్టడంతో ఆర్సీబీకి ఓటమి తప్పలేదు. డుప్లెసిస్ 17 పరుగులు ఏడు బంతుల్లో ఒకఫోరు, రెండుసిక్స్‌లుసాధించాడు. మాక్స్‌వెల్ ఐదు పరుగులు నాలుగు బంతుల్లో ఒకఫోర్‌తోసహా సాధించినా తక్కువస్కోరుకే పెవిలియన్‌చేరడంతో ఆర్సీబీ కష్టాల్లోపడింది. విరాట్‌కోహ్లీ ఒత్తిడిలోనూ రాణించినా చివరికి సాధించాల్సిన రన్‌రేట్‌పెరిగిపోవడంతో భారీ షాట్‌కు యత్నించి బౌండరీలైన్‌వద్ద ఉన్న వెంకటేశ్ అయ్యర్‌కు క్యాచౌట్ అయ్యాడు. మిగిలిన వారంతకూడా నిరాశపరిచారు. నిర్ణీత 20 ఓవర్లలో ఎనిమిది వికెట్ల నష్టానికి 179 పరుగులుమాత్రమేచేయగలిగింది. 21 పరుగులు తేడాతో కెకెఆర్ గెలిచింది.కెకెఆర్ బౌలర్లలో సుయాష్‌శర్మ రెండు వికెట్లు, వరుణ్‌చక్రవర్తి రెండు వికెట్లు తీయగా ఆండ్రూరస్సెల్ ఒకవికెట్ తీసాడు. తొలుత టాస్ ఓడి బ్యాటింగ్‌చేసిన కోల్‌కత్తా నైట్‌రైడర్స్ నిర్ణీత 20 ఓవర్లలోఐదు వికెట్లనష్టానికి 200 పరుగులుచేసింది. జేసన్‌రాయ్ 56 పరుగులుసాధించాడు. 29 బంతుల్లో నాలుగుఫోర్లు, ఐదు సిక్స్‌లతో రాణించాడు.షాబాజ్ అహ్మద్‌వేసిన ఆరో ఓవర్‌లో రెచ్చిపోయిన రాయ్ 3,4,5వ బంతులను స్టాండ్స్‌లోకి పంపి హ్యాట్రిక్‌సిక్స్‌లు కొట్టాడు. ఇన్నింగ్స్ చివరిలో నితీష్‌రాణా 48 పరుగులు చేసాడు. 21 బంతుల్లో మూడు ఫోర్లు, నాలుగు సిక్స్‌లు రాబట్టాడు. కెకెఆర్‌స్కోరుబోర్డు రాణా స్కోరుతో వేగంగా కదిలింది.రింకూసింగ్ 18 పరుగులు, వెంకటేశ్ అయ్యర్ 31 పరుగులు, నారాయణ్ జగదీశన్ 27 పరుగులుతో రాణించడంతో కెకెఆర్ జట్టు 200 పరుగులుచేసింది. ఆర్సీబీకి 201 పరుగుల లక్ష్యం విధించింది. అయితే శ్రమించినా ఫలితం దక్కలేదు. చివరకు 21 పరుగుల తేడాతో ఆర్సీబీ ఓటమి చవిచూసింది.

# తెలంగాణ టిడిపి ఉపాధ్యక్షురాలిగా నందమూరి సుహాసిని, తెలుగు మహిళా అధ్యక్షురాలిగా షకీలారెడ్డి నియామకం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్26:** తెలంగాణ తెలుగుదేశం రాష్ట్ర కమిటీ విస్తరణలో భాగంగా రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ మరో ముగ్గురికి నూతన కార్యవర్గంలో చోటు కల్పించారు. తెలుగు మహిళా విభాగానికి కొత్త అధ్యక్షురాలిని ప్రకటించారు. రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షురాలిగా నందమూరి సుహాసిని(కూకట్‌పల్లి), రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీగా సుధాకర్ నాయుడు(కొల్లాపూర్),రాష్ట్ర కార్యదర్శిగా బి.విఠల్(బాన్సువాడ)ను నియమించారు.

తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలిగా షకీలా రెడ్డి(ఖైరతా బాద్), జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలోని బాన్సువాడ నియోజకవర్గం కోఆర్డినేటర్‌గా కరాటే రమేశ్ నియమితులయ్యారు. ఈ మేరకు బుధవారం కాసాని నియామక పత్రాలు జారీ చేశారు.

## మా అబ్బాయిల చిత్రాలు విజయవంతంకావాలి: తిరుమలలో నాగార్జున దంపతులు



**తిరుమల,ఏప్రిల్ 26ప్రభాతవార్తప్రతినిధి:** అఖిల్ నటించిన "ఏజెంట్" చిత్రం, నాగచైతన్య నటించిన "కస్టడీ"చిత్రం విజయవంతం కావాలని దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆశీస్సులందుకున్నా మని సినీనటుడు అక్కినేని నాగార్జున, అమల తెలి పారు. త్వరలో ఈరెండుచిత్రాలు విడుదలవుతున్నా యన్నారు. అఖిల్,సాక్షివైద్య జంటగా నటించిన ఏజెంట్ చిత్రం నేడు విడుదలవుతోందన్నారు. యేడాదితరువాత తిరుమలకు వచ్చి వేంకటేశ్వర స్వామిని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. బుధవారం ఉదయం తిరుమలకు చేరుకున్న అక్కినేని నాగార్జున, అమల విఐపి బ్రేక్‌దర్శనాల సమయంలో శ్రీవారిని దర్శించుకున్నారు.

## ఆంధ్రప్రదేశ్ ఇంటర్ 2023లో శ్రీచైతన్య ఫలితాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్26:** ఏపీ ఇంటర్మీడియట్ 2023లో శ్రీచైతన్య ఫలితాలు బుధవారం విడుదలయ్యాయి. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో 470మార్కులకు గాను గండూరి భవ్య(హెచ్‌టి: 2326115018) 467 మార్కులతో పాటు, 466ఆపైన ఎనిమిది మంది, 465 ఆపైన 62 మంది, 460 ఆపైన 1558 మంది శ్రీచైతన్య విద్యార్థులే. జూనియర్ ఇంటర్ బైపిసీలో 440 మార్కులకుగాను సయ్యద్ అబ్దుల్ కరీమ్(హెచ్‌టి:2306130673) 437 మార్కులతో పాటు, 436 మార్కులతో పాటు,436 ఆపైన ముగ్గురు, 435 ఆపైన ముగ్గురు, 435 ఆపైన 21 మంది, 430 ఆపైన 302 మంది శ్రీచైతన్య విద్యార్థులే ఉన్నారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 1000 మార్కులకు గాను కోమటినేని శివాని(హెచ్‌టి:2306230870) 991 మార్కులతో పాటు, 990 ఆపైన ముగ్గురు,989 ఆపైన 18 మంది,980 ఆపైన 704 మంది శ్రీచైతన్య విద్యార్థులే. సీనియర్ ఇంటర్ బైపిసిలో 1000 మార్కులకుగాను షేక్ అరీఫా (హెచ్‌టి:2326212914) 990 మార్కులతో పాటు,989 ఆ పైన ఐదుగురు, 988 ఆపైన 11 మంది,980 ఆపైన 178 మంది శ్రీచైతన్య విద్యార్థులే. ఈసందర్భంగా శ్రీచైతన్య విద్యా సంస్థల అకడమిక్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ సబ్జెకులపై కమాండ్‌తోనే తమకి ఇంతటి ఫలితాలు సాధ్యమయ్యాయనీ,తమ బలమైన ప్రోగ్రాముల వల్లే సాధారణ విద్యార్థులూ అసాధారణంగా మారుతున్నారని పేర్కొన్నారు. మార్కులు సాధించిన విద్యార్థులను, వారి తల్లిదండ్రులను,అధ్యాపక,అధ్యాపేతర బృందాన్ని శ్రీచైతన్య విద్యా సంస్థల ఫౌండర్–చైర్మన్ డాక్టర్ బిఎస్ రావు తెలిపారు.

## మా చిన్నాన్నది ఆస్తి కోసం జరిగిన హత్య కాదు: వైఎస్ షర్మిల

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఏప్రిల్26:** మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి ఆస్తులపై వైస్సార్‌టీపీ అధ్యక్షురాలు షర్మిల స్పందించారు. బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... వివేకా పేరుపై ఉన్న ఆస్తులన్నీ ఎప్పుడో సునీత పేరు మీదే రాశారని తెలిపారు. ఆస్తులన్నీ సునీత పేరు మీదే ఉన్నాయని, సునీత పేర ఆస్తులన్నీ ఉంటే వేరే వారికి రాస్తారనడంలో అర్థమే లేదన్నారు.


తెలంగాణ ప్రభుత్వం
నీటిపారుదల మరియు ఆయకట్టు అభివృద్ధి శాఖ

హనుమకొండ జిల్లా, కార్యనిర్వాహణ ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నం.1, పరకాల పరిధిలోని మూడు (3) మరమ్మత్తు పనులకుగాను టెండర్లు ఆహ్వానించడమైనది. 1) రెండు పనులకుగాను అంచనా విలువ మొత్తం రూ.9.29 లక్షలకు టెండర్లు జనరల్ కేటగిరీలో, 2) మరొక పనికి అంచనా విలువ మొత్తం రూ.1.11 లక్షలకు, G.O.59, Dt:21.05.2018 ప్రకారము ఎస్.సి./ఎస్.టి/వడ్డెర/సాగర(ఉప్పర) సొసైటీ మరియు వ్యక్తిగత వ్యక్తుల రిజిస్ట్రేషన్‌తో ఆహ్వానించడమైనది. రెండు పనులకు టెండర్లు లభ్యమగు తేదీ: 27.04.2023, ఉదయం 11.00గం.నుండి 03.05.2023 సాయంత్రం 5.00గం.వరకు మరొక పనికి టెండర్లు లభ్యమగు తేదీ: 27.04.2023, ఉదయం 11.00గం. నుండి 10.05.2023 సా.5.00 గం.వరకు లభించును.గమనిక: మిగతా వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేస్ https://tender.telangana.gov.in లో చూడగలరు.
DIPR.No.820-PP/CL/Advt/1/2023-24 తేదీ: 26.04.2023 సం/-. (టి.హెచ్.సునీల్), కార్యనిర్వాహణ ఇంజనీర్, ఇరిగేషన్ డివిజన్ నం.1, పరకాల.



MAHADHAN

NOTICE

In order to make the Indian Farmers internationally competitive, Mahadhan Agritech Limited & Mahadhan Farm Technologies Pvt. Ltd., brings to you the following Imported & Indigenous 100% Water Soluble Mixture Fertilisers as per order dated 24.10.2015, issued by Ministry of Agriculture & Farmers Welfare, Govt. of India, New Delhi.

| Name of Fertiliser | Total N (%) | Total $P_2O_5$ (%) | Total $K_2O$ (%) | Total S (%) |
|---|---|---|---|---|
| NPK 14:26:13 | 14 | 26 | 13 | - |
| NPK 8:27:22 | 8 | 27 | 22 | - |
| NPKS 7:0:40:12 | 7 | 0 | 40 | 12 |

**Salient Features:**
1. 100% Water Soluble.
2. Improves Quality and yield of the produce.
3. Suitable to use through drip irrigation and foliar application.

**Packing :** Available in 500 gm, 1 Kg, 5 Kg, 10 Kg and 25 Kg Packing.

**Supply and sales of above Mahadhan WSF grades will be done after 30-35 days.**

*Manufactured by -* MAHADHAN FARM TECHNOLOGIES PVT. LTD. Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

*Marketed / Imported & Marketed by -* MAHADHAN AGRITECH LIMITED Corporate Office : Sai Hira, Survey No. 93, Mundhwa Road, Mundhwa, Pune - 411036.

www.mahadhan.co.in

హీరో అఖిల్ అక్కినేని, సురేందర్‌రెడ్డిల క్రేజీ కాంబినేషన్‌లో రూపొందుతున్న యాక్షన్ ఎంటర్‌టైనర్ ఏజెంట్.. ఏప్రిల్ 28న ఈచిత్రం ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.. ఏకె ఎంటర్‌టైన్‌మెంట్స్, సురేందర్2 సినిమా పతాకాలపై రామబ్రహ్మాం సుంకర ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమైన సందర్భంగా నిర్మాత **అనిల్ సుంకర** మీడియాతో మాట్లాడారు.

**ఈచిత్రం మీ బ్యానర్‌లో ప్రతిష్టాత్మక చిత్రం కదా...ఎక్సయిట్‌మెంట్ ఉందా? ఒత్తిడి ఫీలవుతున్నారా?**

రెండు రకాలుగా ఉంది. నిజాయితీగా చెప్పాలంటే కొంచెంత ఒత్తిడి అయితే ఉంది.. ఫలితం గురించి కాదు.. గత నెల రోజులుగా రాత్రి పగలు యూనిట్ అంతా పనిచేస్తోంది. చాలా పెద్ద సినిమా గంటన్నర సీజీవర్క్ . ప్రతి ఫ్రేం లో సీజీ ఉంటుంది. ఇదంతా ఒత్తిడితో కూడుకున్నదే.

**ఏజెంట్ ఏ విషయంలో బిగ్ మూవీ?**

ఏజెంట్ భారీ స్పాన్ ఉన్న సినిమా సై సినిమా అనగానే అవుట్ డోర్ ఉంటుంది.. అన్నీ పారిన్ లొకేషన్స్... యాక్షన్ సీనన్స, కొరియోగ్రఫీ చేసిన తర్వాత ఎడిటింగ్ చేసిన తర్వాత మార్పులు వస్తే కష్టం. మామూలు ఎంటర్‌టైనర్స , డ్రామా మూవీల్లో చిన్నచిన్న తప్పులు ఉంటే సర్దుకుపోవచ్చు. ఏజెంట్ లాంటి మూవీకి అది కుదరదు.. అందుకే చాలా సమయం తీసుకుంది.



**బడ్జెట్ కూడ మార్కెట్‌కు మించి ఉందని విన్నాం?**

ఇది వరకే చెప్పాను. మార్కెట్ అనేది ఇంకలేదు. కంటెంటే మార్కెట్.. కంటెంట్‌కు పెట్టాల్సిన ఖర్చు పెడితే దాన్ని వెనక్కి తీసుకురావచ్చు.

## 'ఏజెంట్' తర్వాత అఖిల్ స్పాన్ మరోస్థాయిలో ఉంటుంది:

**మీరు స్టార్ట్ చేసినప్పటికీ ఇప్పటికీ మార్కెట్ బాగా పెరిగింది కదా.. ఇది మీకు అడ్వాంటేజ్ అయ్యిందా?**

కచ్చితంగా అడ్వాంటేజ్ . మార్కెట్ పెరుగుతుంది కాబట్టి ఎంత ఒత్తిడి ఉన్నప్పటికీ హిట్ కొడితే మనది మనకి వచ్చేస్తుందనే నమ్మకం ఉంది..

**ఏజెంట్ పాన్‌ఇండియా సబ్జెక్టు కదా.. అటువైపు ఎందుకు ఆలోచించలేదు?**

ఏజెంట్ అందరికీ వచ్చే కంటెంట్ అయితే పాన్‌ఇండియా విడుదలకు కనీసం మూడు నెలలు సమయం ఉండాలి.. మొదట తెలుగుపై ఫోకస్ చేసి సెకండ్ వీక్ నుంచి అటువైపు ప్లాన్‌చేసే ఆలోచన ఉంది. ఇప్పటికే డబ్బింగ్ అంతా పూర్తయింది..

**బడ్జెట్ బిజినెస్ పరంగా ఇపుడు నిర్మాతలు కష్టాలు ఎదుర్కొంటున్నారనే అభిప్రాయం ఉంది కదా?**

నా వరకూ నేను చాలా హ్యాపీ అండీ..సినిమా మొదలుపెట్టినపుడే మేం పెద్ద సవాల్‌ని తీసుకుంటున్నామనే క్లారిటీ ఉంది.. మేం ఒక లక్ష్యంతో వచ్చాం. జెంట్ విడుదలైన తర్వాత అఖిల్ స్పాన్ డిఫరెంట్‌గా ఉంటుంది..

**ఏజెంట్ ఎలా ఉండబోతుంది?**

ఈ సినిమా యాక్షన్ ఫిల్మ్ కథ.. భిన్నంగా ఉంటుంది. ముగ్గురు ఏజెంట్స్ మధ్య జరిగే కథ. ఎమోషన్స్ కూడ బలంగా ఉంటాయి. అఖిల్‌కు బిఫోర్ ఏజెంట్ ఆఫ్టర్ ఏజెంట్‌లా ఉంటుంది. విజువల్స్ చాలా గ్రాండ్‌గా ఉంటాయి. ఆశ్చర్యపరుస్తాయి.. గొప్ప థియేటర్ ఎక్స్‌పీరియన్స్ ఇచ్చే చిత్రమిది.

**నిర్మాతగా ఏజెంట్ మీకు ఎలాంటి అనుభవాన్ని ఇచ్చింది?**

ఏజెంట్ డిఫరెంట్ ఎక్స్‌పీరియన్స్ చాలా ఒత్తిడిలో విడుదల చేస్తున్న సినిమా ఇది. ఒక డేట్‌ను లాక్ చేసి ఎలాగైనా ఆ డేట్‌లో రావాలని అనుకున్నాం.. ఆ డేట్ కోసం గత నెలరోజులుగా డే అండ్ నైట్ కష్టపడ్డాం..

**భోళాశంకర్ అప్‌డేట్స్ గురించి?**

యాక్షన్ పార్ట్ జరుగుతోంది. ఆగస్టు 11న విడుదల చేస్తున్నాం.

# అందరికీ నచ్చే ఫ్యామిలీ ఎంటర్‌టైనర్

గోపీచంద్, డైరెక్టర్ శ్రీనివాస్ కాంబినేషన్‌లో వస్తున్న హ్యాట్రిక్ మూవీ రామబాణం.. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఈచిత్రాన్ని భారీస్థాయిలో నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి వివేక్ కూచిభొట్ల సహనిర్మాత.. డింపుల్ హయతి హీరోయిన్‌గా నటిస్తోంది.. మే 5న ఈచిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.. ఈనేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. గోపీచంద్ మాట్లాడుతూ, ఎక్కడా రాజీపడకుండా సినిమాకు కావాల్సిన ప్రతిదీ



మేకర్స్ అందించి గ్రాండ్‌గా నిర్మించారని అన్నారు.. డింపుల్ హయతి బాగా నటించిందన్నారు.. మిక్కీ జె మేయర్ సంగీతం బాగుందన్నారు.. ఇప్పటికే పాటలకు మంచి స్పందన వచ్చిందన్నారు. మే 5న ఈచిత్రం విడుదల అవుతుందని అన్నారు. అందరికీ తప్పకుండా నచ్చుతుందనే నమ్మకం ఉందన్నారు. దర్శకుడు శ్రీవాస్ మాట్లాడుతూ, సినిమా అవుట్‌పుట్ చూశాక చాలా నమ్మకగా అన్పించిందన్నారు. ఈచిత్రాన్ని ఇంత గ్రాండ్ స్కిల్‌లో చేయటానికి పూర్తి సహకారం అందించిన పీపుల్ మీడియా ఫ్యాక్టరీ విశ్వప్రసాద్‌గారికి, వివేక్ గారికి కృతజ్ఞతలు అన్నారు. ఎంటర్‌టైన్‌మెంట్స్, ఎమోషన్స్ అన్నీ అద్భుతంగా కుదిరిన సినిమా అన్నారు.. కార్యక్రమంలో డింపుల్ హయతి, వివేక్ కూచిభొట్ల, మధు తదితరులు మాట్లాడారు.

# హిలేరియస్‌గా 'సేవ్ ది టైగర్స్'



ప్రియదర్శి, అభినవ్ గోమటం, కృష్ణచైతన్య, పావని , జోర్దార్ సుజాత, దేవయాని ప్రధాన పాత్రల్లో నటించిన వెబ్‌సిరీస్ 'సేవ్ ది టైగర్స్'.. భార్య భర్త లమధ్య జరిగే భిన్నమైన కథల సమాహారంగా రూపొందిన ఈ సిరీస్‌ను డిస్నీ ప్లస్ హాట్‌స్టార్ లో ఈనెల 27 నుంచి స్ట్రీమిం గ్ కానుంది.. ఇప్పటికే ఈ సిరీస్ ఆడియెన్స్‌లో ఆసక్తిని పెంచింది. వారి అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్‌గా వస్తున్న మూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను హైదరాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. దర్శకుడు తేజ కాకుమాను మాట్లాడుతూ, తాను జీవి తాంతం ప్రదీప్‌గారికి థాంక్స్ అన్నారు. మంచి టీం దొరికిందని, అందరూ చాలా బాగా సహకరించారన్నారు.. అందరూ పూర్తిగాసహకరించటంతో ఈ ఏడాదిలోనే షూటింగ్ పార్ట్‌ను పూర్తిచేయ గలిగామన్నారు. కార్యక్రమంలో సినిమాటోగ్రాఫర్ విశ్వేశ్వర్, సంగీత దర్శకుడు అజయ్, ఎడిటర్ శ్రవణ్, నటుడు చైతన్య కృష్ణ, హీరోయిన్ దేవయాని, రచయితలు విజయ్,కార్తీక్ , నటుడు అభినవ్ గోమటం, నటి పావని, నటి సుజాత,నటుడు ప్రియదర్శి మాట్లాడారు. ఈనెల 27 నుంచి స్ట్రీమింగ్ కానుంది.



న్యూ ఫొటోషూట్: వేదిక

# 'చాంగురే బంగారు రాజా' టీజర్

రవితేజ, యువప్రతిభావంతమైన ఫిల్మ్‌మేకర్స్‌తో కంటెంట్ రిచ్ సినిమాలను తీయటానికి ఆర్ట్ టీమ్ వర్క్స్‌ను స్థాపించారు. ఆర్‌టీ టీమ్ వర్క్స్. తాజా ప్రొడక్షన్ చాంగురే బంగారు రాజా.. టీజర్‌ను ఫ్రేమ్‌బై ఫ్రేమ్ పిక్చర్స్‌తో కలిసి ఈచిత్రాన్ని నిర్మిస్తున్న రవితేజ లాంచ్ చేశారు.. ఈచిత్రానికి సతీష్ వర్మ దర్శకత్వం వహిస్తున్నారు. శ్వేత కాకర్లపూడి , షాలిని నంబు ఈచిత్రానికి క్రియేటివ్




ప్రొడ్యూసర్లుగా వ్యవహరిస్తున్నారు. కార్తీక్ రత్నం హీరోగా నటిస్తున్నారు. . ఈచిత్రంలో గోల్డీ నిస్సీ హీరోయిన్‌గా నటిస్తోంది. రవిబాబు, సత్య ఈచిత్రంలో ఇతర ప్రధాన తారాగణం.. రవితేజ లాంచ్ చేసిన ఈసినిమా టీజర్‌లో మూడు పాత్రల చుట్టూ కథ ఆసక్తికరంగా తిరుగుతుంది.. సునీల్ వాయిస్‌లో కుక్కను పరిచయం చేయటంతో టీజర్ ప్రారంభం అవుతుంది.. టీజర్ హిలేయస్ గ్రిప్పింగ్ కథనాలతో క్యూరియాసిటీని పెంచింది.. కృష్ణ సౌరభ్ సంగీతం అందించారు. ఈచిత్రం విడుదలకు సిద్ధమవుతోంది.

**అభిరుచిగల నిర్మాతగా బెక్కం వేణుగోపాల్ పేరొందారు.. సక్సెస్‌ఫుల్ నిర్మాతగా పేరు తెచ్చుకున్న ఆయన ప్రస్తుతం పలు ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. కాగా ఏప్రిల్ 27 (నేడు) ఆయన పుట్టినరోజు సందర్భంగా మీడియాతో మాట్లాడారు..ఆయన మాటల్లోనే..**



## ఇపుడు నిర్మాతలు కథ కంటే కాంబినేషన్‌నే ఎక్కువ నమ్ముతున్నారు

నిర్మాతగా బిజీగా ఉన్నాను. 2006 అక్టోబర్ 12న నిర్మాతగా నా తొలి చిత్రం విడుదలైంది.. మొదటిచిత్రం టాటా బిర్లా మధ్యలో లైలా చిత్రంతోనే తొలి సక్సెస్ అందుకున్నాను.. అక్కడి నుంచి 16 సంవత్సరాలు గడిచిపోయింది.. సినిమా తప్ప వేరే వ్యాపకం లేదు.. బిజినెస్ నాకు లేదు.. సినిమా తర్వాత సినిమా చేస్తూ వచ్చాను. నిర్మాతగా 12 సినిమాలు వేరే బ్యానర్లతో కలిసి 4 సినిమాలు నిర్మించాను.. డబ్బుల గురించి చెప్పను కానీ, అంతకంటే విలువైన అనుభవం సంపాదించాను.. ఇర్మాతగా ప్రతి సినిమాను ఇష్టంగా నిర్మించాను.. అదే నాకు గొప్ప అనుభూతి.. నాకు ఎంతో ఇష్టమైన ఫీల్డ్‌లో ఉన్నాను. సూపర్‌స్టార్ కృష్ణగారి సినిమా చూద్దామని వచ్చిన నేను ఈరోజు నిర్మాతగా ఎదగటం, నాకు ఇష్టమైన సినిమాలోఉండటం ఎంతో ఆనందంగా ఉంది.. గొప్ప సినిమాలు చేయాలన్న తపన ఉంది... ఏది చేయాలన్న కథే కావాలి.. ఆ కథల గురించి అన్వేషణ గురించి నిత్యం అన్వేషిస్తుంటాను.. భారీ బడ్జెట్ చిత్రాలు చేయకపోవటానికి రీజన్ అంటూ ఏమీ లేదు. ఒక కథ తర్వాత ఒకటి చేస్తూ వచ్చాను.. కరోనా సమయంలో రెడీ చేసుకున్న రెండు బిగ్ బ్జెట్ సినిమా కథలు ఉన్నాయి.. వాటి విశేషాలు త్వరలోనే చెబుతాను.. అంతేకాకుండా జనాధరణ కథలతో సినిమాలు నిర్మించటమే నాకు ఇష్టం.. కథ బాగుంటే ఎన్నో అద్భుతాలు జరుగుతాయి.. నన్ను ఆడియెన్స్ ఎపుడూ మోసం చేయలేదు.. నేను ఒకటి రెండు సార్లు నమ్మకాన్ని నేను వమ్ము చేశాను.. భవిష్యత్‌లో మళ్లీ అలా జరగకుండా చూసుకుంటాను.. నిర్మాతగా ఎంతో సంతృప్తిగా ఉన్నాను. ఆడియెన్స్ మన జడ్జిమెంట్‌ను నమ్ముతున్నారు.. వాళ్ల నమ్మకాన్ని కాపాడుకోవాలి అనేది మాత్రమే నామైండ్‌లోఉంది.. దిల్ రాజుగారితో జర్నీ తప్పకుండా చేస్తాను.. మా జర్నీకి దిష్టి తగలకూడదని కోరుకుంటున్నాను. ఆయన సపోర్ట్ నాకు ఎపుడు ఉంటుంది.. ఆయన జడ్జిమెంట్‌పై నాకు నమ్మకం ఉంటుంది.. ప్రస్తుతం సినిమా పరిశ్రమ గురించి చెప్పాలంటే నిర్మాతది ఎపుడూ క్లిష్ట పరిస్థితి.. సినిమా మీద నాలెడ్జ్ ఉన్న వాళ్లు అనుభవం ఉన్న నిర్మాతలు తీసిన సినిమాల్లో సక్సెస్‌రేట్ ఎక్కువ... అనుభవంతో పాటుసినిమా మీద కథ కంటే కాంబినేషన్ నమ్ముకుని ఎక్కువ సినిమాలు చేస్తున్నారు నిర్మాతలు.. దాని వల్ల సినిమా సూపర్ హిట్ అయినా లాభాలు రావటం లేదు.. కాంబినేషన్ నమ్ముకుని పారితోషికాలు పెంచేయటం వల్ల సినిమాల బడ్జెట్ కూడ ఊహించని స్థాయికి చేరుకుంటుంది.. చనిపోయేంత వరకు మంచి సినిమాలు తీస్తూనే ఉండాలనేది నా లక్ష్యం..

# కమర్షియల్ మూవీగా 'అరంగేట్రం'

రోషన్.ముస్తఫా అస్కరి, శ్రీనివాస్ , అనిరుధ్, పూజ, లయ, ఇందు, సాయిశ్రీ, శ్రీవల్లి, కీర్తన, సత్తిపండు , కోటేష్ మానవ తదితరులు నటిస్తున్న చిత్రం అరంగేట్రం... మహి మీడియా వర్క్స్ బ్యానర్‌పై శ్రీనివాస్ ప్రభవ్ దర్శకత్వంలో మహేశ్వరి కె.ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మే 5న ఈచిత్రం రిలీజ్ కాబోతోంది. ఈమూవీ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను బుధవారం హైదరాబాద్ ప్రసాద్ ల్యాబ్స్‌లో నిర్వహించారు.. దర్శకుడు శ్రీనివాస్ ప్రభవ్ మాట్లాడుతూ, మా ఈచిత్రం పక్కా కమర్షియల్ మూవీ అన్నారు. అయితే సైకో బేస్డ్ కాన్సెప్ట్‌తో సాగుతుందన్నారు. మంచి ఫ్యామిలీ బ్యాక్‌డ్రాప్, మంచి లవ్‌స్టోరీ ఉంటుందన్నారు.. వీటిని లింక్ చేసేలా క్రైమ్ ఎలిమెంట్ కూడ ఉంటుందన్నారు. పాటలు,ఫైట్స్, కామెడీ అన్నీ ఉంటాయన్నారు. ఆరుగురు అమ్మాయిలు, ముగ్గురు






అబ్బాయిల మధ్య ప్రధానంగా సాగేసినిమా అన్నారు. ఇందులో అనుకోకుండా నేను నటించాల్సి వచ్చిందన్నారు. నిర్మాత మహేశ్వరి కె మాట్లాడుతూ, మా చిత్రం చాలా బాగా వచ్చిందన్నారు. మే 5న థియేటర్లలో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నామ్నారు. తప్పకుండా అందరినీ నచ్చుతుందని అన్నారు. సంగీత దర్శకుడు గిడియన్ కట్టా, ముస్తఫా, అనిరుధ్,రోషన్ తదితరులు మాట్లాడారు.



# విశ్వక్ సేన్ హీరోగా విఎస్11

విశ్వక్‌సేన్ ప్రధానపాత్రలో ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్స్ ఫోర్ సినిమాస్‌తో కలిసి నిర్మిస్తున్న చిత్రం విఎస్ 11( వర్కింగ్ టైటిల్) పూజా కార్యక్రామలతో బుధవారం ఉదయం ప్రారంభమైంది.. సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి ప్రతిభావంతుడైన కృష్ణ చైతన్య రచన, దర్శకత్వం వహిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్ ఈచిత్రానికి సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు.. ప్రముఖ నిర్మాతలు దిల్‌రాజు,



బోయనపల్లి వెంకట్, సుధాకర్ చెరుకూరి, రామ్ ఆచంట, గోపీ ఆచంట,సాహు గారపాటి, హరీష్ పెద్ది, దర్శకులు వంశీ అట్లూరి, మల్లిక్ రామ్, శ్రీకాంత్ ఎస్.రెడ్డి, కల్యాణ్ శంకర్ వంటి పలువురు సినీ ప్రముఖులు పాల్గొని యూనిట్‌కు శుభాకాంక్షలు తెలిపారు.. యువ సంచలనం విశ్వక్‌సేన్ తన అద్భుతమైన కథల ఎంపికతో ప్రత్యేక గుర్తింపు సొంతం చేసుకున్నారు. ఈసారి కూడ ఆయన మరో విభిన్న జానర్‌లో అద్భుతమైన కథతో వస్తున్నారు. ఈ కథ పట్ల, అందులోని ఆయన పాత్ర పట్ల విశ్వక్‌సేన్ ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. 90వ దశకంలో రాజమండ్రి పరిసరాల నేపథ్యంలోజరిగిన కథతో రూపొందుతున్న విఎస్11 కోసం చిత్ర పరిశ్రమకు చెందిన ప్రముఖ సాంకేతిక నిపుణులు పనిచేస్తున్నారు.. ఈచిత్రానికి యువన్‌శంకర్ రాజా సంగీతం అందిస్తున్నారు. చిత్రం ప్రారంభం సందర్భంగా నిర్మాత సుధాకర్ చెరుకూరి కెమెరా స్విచ్చాన్ చేశారు.. నిర్మాత దిల్ రాజు తొలిక్లాప్ ఇచ్చారు. మొదటి సన్నివేశానికి నిర్మాత వెంకట్ బోయనపల్లి దర్శకత్వం వహించారు. దర్శకుడు వెంకీ అట్లూరి, నిర్మాత రామ్ ఆచంట చేతులమీదుగా స్క్రిప్టును యూనిట్‌కు అందించారు. మే నుంచి ఈచిత్రం రెగ్యులర్ షూటింగ్ ప్రారంభం కానుంది.. మరిన్ని వివరాలను త్వరలో వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు.

# 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు'

ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థ జీఏ2 పిక్చర్స్, ధీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్‌తో సుహాస్ హీరోగా తెరకెక్కుతున్న 'అంబాజీపేట మ్యారేజ్ బ్యాండు' ఆడియో రైట్స్‌ను సోనీ మ్యూజిక్ సొంతం చేసుకుంది.. ప్రముఖ నిర్మాత బన్నీవాసు , దర్శకుడు వెంకటేష్ మహా ఈచిత్రాన్ని ప్రజెంట్ చేస్తున్నారు.. షార్ట్ ఫిల్మ్స్‌తో కెరీర్ మొదలు కలర్‌ఫొటో సినిమాతో సాలిడ్ హిట్ అందుకున్న సుహాస్.. కేవలం యూత్‌కు నచ్చే కాన్సెప్ట్ బేస్డ్ సినిమాలు మాత్రమే కాకుండా రీసెంట్‌గా రైటర్ పద్మభూషణ్ వంటి సినిమా చేసి ఫ్యామిలీ ఆడియెన్స్‌కూడ దగ్గరయ్యారు సుహాస్... ప్రస్తుతం సుహాస్




హీరోగా చేస్తున్న అంబాజీపేట... మూవీ ఇపుడు షూటింగ్ పనులను పూర్తిచేసుకుని రిలీజ్‌కు రెడీ అయ్యింది.. జీఏ2 పిక్చర్స్, దీరజ్ మొగిలినేని ఎంటర్‌టైన్‌మెంట్స్, వెంకటేష్ మహా నిర్మాణంలో దుష్యంత్ కటికనేనిని దర్శకుడిగా పరిచయం చేస్తూ ధీరజ్ మొగిలినేని ఈ సినిమాను నిర్మించారు.. ఈచిత్రంలో మ్యారేజ్ బ్యాండ్‌లో పనిచేసే మల్లి అనే కుర్రడిగా సుహాస్ ఈసినిమాలో నటిస్తున్నారు.. తాజాగా యూనిట్ ఈచిత్రం ఫస్ట్‌లుక్‌ను విడుదల చేసింది.. మరిన్ని వివరాలను తెలియజేస్తామని మేకర్స్ తెలిపారు.

# 'మదర్ థెరిసా అండ్ మీ'

మదర్ దెరిసా అండ్ మీ.. అనే శక్తివంతమైన ఈ కథ.. ఆశ, కరుణ, ప్రేమలతో సమ్మిళితమైన ముగ్గురు అసాధారణ మహిళల జీవితం మదర్ థెరిసా అండ్ మీ. సినిమా మంచి మేకర్స్ ఫస్ట్‌లుక్‌ను విడుదల చేశారు.. ఈచిత్రం పోస్టర్‌ను విడుదలైన అతి తక్కువ సమయంలో సోషల్‌మీడియాలో సంచలనంగా మారి, సినిమా ప్రేమికులను ఈ పోస్టర్ ఆకట్టుకుంటోంది.. ముఖ్యంగా ఈ చిత్రం భారత దేశంలో పేదలు, రోగులు అలాగే అనారోగ్యంతో మరణానికి దగ్గరైన వారికి మదర్‌థెరిసా 1940 కాలంలో అందించిన సేవల నేపథ్యంలో తెరకెక్కించబడింది..



ఆ సమయంలో మదర్‌థెరిసా ఏ విధంగా సాయపడింది... ఆ సమయంలో ఆమె ఎలాంటి సవాళ్లను ఎదుర్కొంది.. వీటితోపాటు ఆమె గురించి కొన్ని ప్రధాన ప్రశ్నలను, అలాగే భారత సంతతికి తెలిసిన బ్రిటీషు మహిళ కవిత కథను కూడ ఈచిత్రంలో ఆవిష్కరించారు. ఈచిత్రం మొదట ఇంగ్లీషు, హిందీలో విడుదలై తర్వాత స్పానిష్‌లో డబ్ చేస్తున్నట్టు తెలుస్తోంది. దర్శకుడు కమల్ ముసలే ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈసినిమాను తెరకెక్కించారు.. బనితా సంధు, ముఖ్య తారాగణంగా నటించింది. ఈమె పంజాబీ సంతతికి చెందిన బ్రిటీషు నటి, ఈ సందర్భంగా తన పాత్ర గురంచి మాట్లాడుతూ, నిజజీవితంలో కవిత పాత్రకు నాకు చాలా దగ్గర పోలికలు ఉన్నాయని, కవిత తనలో తాను వెతుక్కునే అమ్మాయి అన్నారు మేం రిహార్సల్స్‌లో కూడ చాలా కష్టపడ్డామని తెలిపారు. కాగా మదర్ థెరిసా పాత్రలో జీవించిన నటి జాక్వెలిన్ ఫిట్షి.. కోర్నాజ్‌కు నటనలో దాదాపు 30ఏళ్ల అనుభవం ఉంది.. ఈచిత్రం క్రౌడ్ ఫండింగ్ ద్వారా విరాళల ద్వారా తెరకెక్కించటం జరిగిందని, విడుదల తర్వాత ఈచిత్రానికి వచ్చే లాభాలను అనాధాశ్రమాలకు, ఆరోగ్యం, విద్య వంటి సంక్షేమ శాఖలకు అందజేయనున్నట్టు తెలిపారు. సినీ పోలీస్, పెన్ మరుధర్ ఈచిత్రాన్ని దేశ వ్యాప్తంగా విడుదల చేయబోతున్నారు. మదర్ థెరిసా అండ్ మీ చిత్రం మే 5న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది.

# ఎంతోమంది మహిళలకు ఉపాధి కల్పిస్తూ..



**సైనిక కుటుంబం ఈమెది. వివాహానంతరం సొంతంగా ఏదైనా సాధించాలనే ఆలోచనతో ప్యాకింగ్ బాక్సుల తయారీ మొదలుపెట్టి విమర్శలెన్నెదురైనా వెనకకు తిరగలేదు. కోట్ల రూపాయల ఆదాయాన్ని పొంది, మరెందరో మహిళలకు ఉపాధినీ కల్పిస్తున్న సంగీతా పాండే స్ఫూర్తి కథనమిది.**

ఉత్తర్‌ప్రదేశ్‌లోని గోరఖ్‌పుర్‌కు చెందిన తండ్రి, ఇద్దరు సోదరులు సైనికులు డిగ్రీ తర్వాత సంగీతకు వివాహమైంది. పాపపుట్టి, ఇంటి అవసరాలు పెరగడంతో ఓ సంస్థలో రూ.4వేల జీతానికి చేరారు. వెంట తన 9 నెలల పాపను కూడా తీసుకెళ్లేవారు. అయితే పాపను చూసుకుంటూ ఉద్యోగం చేయడం కష్టమని యాజమాన్యం అభ్యంతరం చెప్పింది. దాంతో ఉద్యోగానికి రాజీనామా చేశారు. సంగీత ఇంట్లో చిన్నారిని చూసుకుంటూనే సొంతంగా ఏదైనా చేయాలనుకున్నారు. అప్పుడే స్వీట్లు ప్యాకింగ్ బాక్సులపై ఈమె దృష్టి పడింది. వాటినే ఎందుకు తయారు చేయకూడదనుకున్నారు. తాను పొదుపు చేసిన రూ.1500ల పెట్టుబడితో 2004లో సిద్ధి వినాయక ప్యాకేజర్స్ ప్రారంభించారు. మొదట 100 బాక్సులు తయారుచేశారు. అయితే, వీటి ధర తన దగ్గర కన్నా మార్కెట్లోనే తక్కువ అని తెలియడంతో నష్టానికే అమ్మారు సంగీత.

**తాకట్టుతో...** అట్టపెట్టెలను మార్కెట్ ధరకు అమ్మాలంటే ఖర్చు కూడా తగ్గాలని తెలిసిందంటారు సంగీత. లఖ్‌నవూలో మెటీరియల్ తక్కువకే వస్తుందని తెలిసినా.. వాటిని కొనుగోలు చేసేంత మొత్తం తన దగ్గరలేదు. డిస్ట్రిక్ట్ అర్బన్ డెవలప్‌మెంట్ ఏజెన్సీలో రుణం కోసం ప్రయత్నించినా దొరకలేదు. నా నగలన్నింటినీ బ్యాంకులో తాకట్టు పెట్టి రూ. 3 లక్షలతో లక్నో వెళ్లి, లారీ మెటీరియల్ కొనుక్కొచ్చా. ఆ తర్వాత ఆర్డర్ల కోసం పాత సైకిల్‌పై దుకాణాలన్నీ తిరిగినా తిరస్కరణ ఎదురయ్యేది. ఓ సారి గోల్‌ఘర్‌లోనే అతి పెద్ద దుకాణదారుడు నన్ను పిలిచి, సమయానికి ఆర్డర్లు అందించడం చాలా కష్టమైన పని. నీవల్ల అవుతుందా అన్నారు. అక్కడి నుంచి ఒక బాక్సు తీసుకెళ్లి, ఛాలెంజ్‌గా అటువంటిదే తయారుచేసి చూపించా. అలా మొదటి ఆర్డరు అందుకున్నా అని చెబుతారీమె.



**అందుకే పురస్కారం......** సంగీత తన పిల్లల అవసరాలు, ఇంటిపని పూర్తిచేసి , బాక్సుల తయారీ చూసుకొని సైకిల్‌పై దుకాణాలకు అందించేవారు. క్రమేపీ ఆర్డర్లు పెరిగాయి. ప్రస్తుతం ఈమె వద్ద 150 మందికిపైగా మహిళలు పనిచేస్తున్నారు. వరుసగా రుణాలు తీసుకుంటూ తీర్చారీమె. గోరఖ్‌పుర్‌లో ప్రారంభించి, సమీప జిల్లాలన్నింటికీ వ్యాపారాన్ని విస్తరించారు. సైకిల్ స్థాయి నుంచి రెండు భారీ వాహనాలు, టెంపో, బ్యాటరీతో నడిచే రిక్షాలపై దుకాణదారులకు ప్యాకింగ్ బాక్సులు పంపిణీ చేస్తున్నారు. సాధారణ మహిళగా జీవితాన్ని ప్రారంభించి తనలాంటి మరెందరికో ఉపాధి కల్పిస్తున్నారు. రూ.3 కోట్ల వార్షికాదాయం అందుకునే స్థాయికి చేరుకొన్నారు. ఈ కృషికే ఇటీవల సంగీత.. ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి చేతులమీదుగా 'గోరఖ్‌పుర్ రత్న' పురస్కారం వరించింది. ❑



# వడదెబ్బ తగలకుండా..

**ఎండ కాలంలో వేడికి తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. లేదంటే వడదెబ్బతగిలే ప్రమాదం ఉంది. కాబట్టి మనం తీసుకునే ఆహారం, వేసుకొనే దుస్తులపైనా దృష్టి పెట్టాలి.**

◆ ఎండ వల్ల శరీరం డీహైడ్రేషన్‌కు గురవటమే కాకుండా చర్మం సంబంధిత సమస్యలూ తలెత్తుతాయి. రోజుకి రెండు నుంచి మూడు లీటర్ల నీటిని తప్పకుండా తీసుకోవాలి.

◆ చెమటను పీల్చేందుకు శరీరాన్ని చల్లగా ఉంచేందుకు తేలికపాటి కాటన్ వస్త్రాలు ధరించాలి. వ్యాయామం లాంటివి ఉదయం తొమ్మిది గంటల్లోపు సాయంత్రం అయిదు తర్వాత చేయడం మంచిది.

◆ ఆహారాన్ని తక్కువ పరిమాణంలో తీసుకుంటే తేలికగా జీర్ణమవుతుంది. వేపుళ్లు, ఎక్కువ మసాలా వేసిన మాంసాహారాలు కాకుండా, ఉడకబెట్టిన కూరగాయలు, తాజా పండ్లకు ప్రాధాన్యమివ్వాలి.

◆ బయటకు వెళ్లాల్సి వస్తే వాటర్ బాటిల్, గ్లూకోజ్‌ను అందుబాటులో ఉంచుకోండి. కళ్లను యూవి కిరణాల నుంచి కాపాడుకునేందుకు సన్‌గ్లాసెస్‌ను తప్పకుండా ఉపయోగించండి. తలకు ఎక్కువ వేడి తగలకుండా స్కార్ఫ్‌ని కట్టుకోండి. ఎస్‌పిఎఫ్ ఉన్న క్రీముల్ని రాసుకున్నాకే బయటకు వెళ్లండి.

◆ కెఫిన్ ఎక్కువగా ఉండే కాఫీ, టీలు తీసుకోవడం వల్ల నీరంతా పోయి శరీరం డీహైడ్రేట్ అవుతుంది. కాబట్టి వేసవిలో వాటిని చాలా వరకు తగ్గిస్తేనే మంచిది. ❑

# స్టైల్ స్టిక్ బన్ పిన్స్









వేసవి కాలంలో జుట్టును విరబోసుకోవడం కంటే కొప్పు వేసుకోవడానికే చాలామంది అమ్మాయిలు ఇష్టపడుతుంటారు. మరి, దాన్ని అలాగే వదిలేయకుండా.. స్టైలిష్‌గా హంగుద్దాలనుకుంటే.. ప్రస్తుతం మార్కెట్లో బోలెడన్ని బన్ యాక్సెసరీస్ దొరుకుతున్నాయం 'స్టిక్ బన్ పిన్' కూడా అలాంటిదే. పేరుకు తగ్గట్లే స్టిక్‌ను పోలి ఉండే ఈ యాక్సెసరీలోనూ విభిన్న డిజైనర్ పిన్స్ లభిస్తున్నాయి. ఆర్టిఫిషియల్ పువ్వులు, గవ్వలు, ఆక్సిడైజ్‌డ్ మెటల్‌తో తయారుచేసినవి. చెక్కతో రూపొందించినవి, హ్యాంగింగ్స్ ఉన్నవి, యాంటిక్ పిన్స్, ట్రాన్స్‌పరెంట్ తరహావి, వంపులు తిరిగినవి.. ఇలా చెప్పుకుంటూ పోతే చాలా డిజైన్లే ఉన్నాయి. విభిన్న ప్రింట్స్ ముద్రించిన రంగురంగుల స్టిక్స్ కూడా దొరుకుతున్నాయి. మరికొన్ని 'యు' ఆకృతిలో ఉన్నవి కూడా లభిస్తున్నాయి. వీటిని డ్రస్‌కు మ్యాచింగ్‌గానూ ఎంచుకోవచ్చు. లేదంటే కాంట్రాస్ట్‌గా ఉండేలా కూడా చూసుకోవచ్చు. కొప్పు వేసుకున్నాక.. అది ఊడిపోకుండా ఈ స్టిక్‌ని మధ్యలో గుచ్చితే సరి.. అటు అందంగా స్టూలిష్‌గానూ మెరిసిపోవచ్చు. సౌకర్యవంతంగానూ కనిపించచ్చు. అలాంటి విభిన్న స్టిక్ బన్ పిన్స్‌పై మీరు ఓ లుక్కేయండి.












# ప్రసాదంలా ఉండే పులిహోర

గుడిలో పెట్టే పులిహోర చాలా రుచిగా ఉంటుంది. అదే రుచి ఇంట్లో కూడా రావాలంటే కొన్ని పద్ధతులు పాటించాలి.

◆ పులిహోర తయారీలో చింతపండు గుజ్జు మాత్రమే వాడాలి. నిమ్మకాయతో ఆ రుచి రాదు. చింతపండు గుజ్జుని తగినంత నూనెలో ఉడికించుకోవాలి. గుజ్జులో నుంచి నూనె బయటకు వచ్చేంత వరకు ఉడికించాలి. ఆ తర్వాత పసుపు, ఉప్పు చివర్లో వేసుకోవాలి. ముందే వేసుకుంటే గుజ్జు చిక్కబడ్డాక ఉప్పు ఎక్కువయ్యే ప్రమాదం ఉంది.

◆ పులిహోర నువ్వులనూనెతో చేస్తే గుడిలో చేసే ప్రసాదం రుచిలా వస్తుంది.

◆ సెనగపప్పు- ఒకటిన్నర చెంచా, మినపప్పు-చెంచా, ధనియాలు- అరచెంచా, ఎండు మిర్చి- నాలుగైదు. మెంతలు- అరచెంచా, నువ్వులు-చెంచా వీటన్నింటినీ చిన్న మంటపై కమ్మటి వాసన వచ్చేవరకు వేయించి, చల్లార్చి పొడి చేసుకోవాలి. వేయించే సమయంలో నువ్వులను చివరగా వేసుకోవాలి లేదంటే మాడిపోతాయి.

◆ తాలింపులో ఆవాలు, మినపప్పు, సెనగపప్పు, పల్లీలు, ఎండుమిరపకాయలు, పచ్చిమిర్చి, కరివేపాకుతోపాటు సన్నగా తరిగిన



అల్లం ముక్కలూ వేయాలి. ◆ అన్నంలో మొదట చింతపండు గుజ్జు, ఆ తర్వాత తాలింపు, చివరగా పొడి కలిపితే అద్భుతంగా ఉంటుంది.

◆ కొన్ని గుళ్లలో మసాలా పొడిలో ఆవాలు వేస్తే, మరికొందరు మిరియాలు జత చేస్తారు.తయారుచేసిన పొడిని చింతపండు గుజ్జులో కలిపి చేయడం మరో పద్ధతి. ❑


## దీంతో తేలిగ్గా గుజ్జు చేద్దాం..

వంటకాల్లో గ్రేవీ కోసం టొమాటో గుజ్జుని ఎక్కువ వాడుతుంటాం. ఇలాంటప్పుడు ప్యూరీలో గింజలు లేకుండా, మెత్తగా



రావడానికి ఈ ప్యూరీ మేకింగ్ పరికరం ఉపయోగపడుతుంది. ముక్కలు వేసి పైనున్న పిడి తిప్పితే చాలు. దీంతో సులువుగా గుజ్జు తీయొచ్చు. గింజలు రాకుండా అడుగుకి పేస్టు మాత్రమే దిగుతుంది. టొమాటో సాస్ తయారీకి ఇది బాగా ఉపయోగపడుతుంది. ❑

## చెలి చిట్కా



మిరప్పొడి ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే.. ఆ పొడి ఉన్న డబ్బాలో చిన్న ఇంగువ ముక్క వేస్తే సరి.

# ప్రాథమిక జ్ఞానం అవసరం!!



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి, సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అమ్మాయికి ఉన్నతమైన ఆశయాలు ఉన్నాయి. ఐఐటిలో సీటు సాధించాలన్న లక్ష్యం ఉంది. జీవితంలో గొప్ప ఇంజనీరు కావాలని కలలు కంటున్నది. అందుకని పేరున్న ఒక విద్యా సంస్థలో చేర్పించాము. పదవతరగతిలో ర్యాంకు సాధించిన ఆమె ఇంటర్‌లో చేరగానే నీరుకారిపోయింది. అందరిలా తాను చదవలేకపోతున్నానని ఆత్మన్యూనత పెంచుకున్నది. చదివింది అర్థం కావడం లేదని, చదవడానికి ఏకాగ్రతకుదరడం లేదని బాధపడుతున్నది. రాత్రంతా మేలుకుని చదివింది కూడ సరిగా గుర్తుండటం లేదంటోంది. దీంతో భయం, ఆందోళన ఎక్కువ అయ్యింది. తాను ఇక చదవలేనని ఏడుస్తోంది. తాను ఐఐటిలో సీటు సంపాదించలేకపోతే ఆత్మహత్య చేసుకుంటానని అంటోంది. గత కొంతకాలంగా తినడం తగ్గించి వేసింది. నిద్రలో యేదేదో కలవరిస్తున్నది. కొద్ది రోజుల నుంచి తరచు తలనొప్పి వస్తున్నదని చెపుతున్నది. అలాగే నీరసం నిస్సత్తువ, నిరాశ, నిస్పృహతో బాధ పడుతున్నది. డాక్టరుకు చూపించి ఆకలివేయడానికి నీరసం తగ్గడానికి మందులు రాసిమ్మని అడిగాము. ఆయన అన్ని పరీక్షలు చేసి, శారీరక లోపాలు యేవీ లేవని చెప్పి తాత్కాలిక ఉపశమనం కోసం మందులు రాసిచ్చారు. ఆమెలో మానసిక ఒత్తిడి తగ్గించమని సలహా ఇచ్చారు. అలాగే తలనొప్పి కోసం కంటి డాక్టరు వద్దకు తీసుకుని వెళ్ళాము. ఆయన పరీక్షలు చేసి కళ్లలో ఎలాంటి దోషం లేదని చెప్పారు. ఒత్తిడి లేక నాడీ సమస్యలు ఉండవచ్చుని చెప్పారు. మేము ఆమె లెక్చరర్లు ఎంత చెప్పినా ఆమెలో మార్పురావడం లేదు. ఆత్మవిశ్వాసం, ధైర్యం పెంచుకోమంటే వీలుకావడం లేదని ఏడుస్తున్నది. పోనీ ఐఐటిపై ఆశవదులుకుని, గ్రూపు మార్చుకోమంటే ససేమిరా అంటున్నది. ఈ నేపథ్యంలో ఆమెను ఎలా మార్చాలో అర్థం కావడం లేదు. ఆమెలో ఆత్మవిశ్వాసం పెంచి లక్ష్యం సాధించాలంటే తీసుకోవలసిన మార్గాలు చెప్పండి. - ప్రమీల, విజయవాడ



**జవాబు:** అమ్మా, మీ అమ్మాయి సమస్య అర్థం అయ్యింది. ఆమె ఆశను ఆశయంగా కోర్కెను లక్ష్యంగా భావిస్తోంది. ఈ మాటంటే విన్న వారికి కొంత వింతగా అనిపిస్తుంది. మనిషి ఆశకు, కోర్కెలకు అంతం ఉండదు. ఎవరినో చూసి, ఏదో చేయాలని అనుకుంటాము. అయితే ఆ పనికి తగిన శక్తి, సామర్థ్యం, నైపుణ్యాలు, అర్హతలు ఉన్నాయో లేదో బేరీజు వేసుకోము. సాధారణంగా పెద్దలు సాధనమున పనులను సమకూరుతాయని అంటారు. అలాగే కష్టే ఫలి అంటుంటారు. దీంతో మనం అందరమూ అతి కష్టమైన పనులు, లక్ష్యాలు నెత్తికి ఎత్తుకుని చతికిల పడుతుంటాము. ఆ పని చేయడానికి అవసరమై మెలకువలలు నేర్చుకోవడానికి ప్రయత్నించము. లక్ష్యసాధనకు ఉన్న మార్గాలను అన్వేషించము. అవగాహన పెంచుకుని. అవరోధాలను అధిగమించి, లోపాలను సరిదిద్దుకుని, నైపుణ్యాలను పెంచుకునే ప్రయత్నం ఎక్కువ మంది చేయరు. ఇది మన దేశంలోని అన్ని రంగాలలోను స్పష్టంగా కనిపిస్తున్నది. విద్యా రంగంలో ఎక్కువగా ఉంది. ప్రస్తుతం ఉన్న మన విద్యా వ్యవస్థలో పోటీ తత్వం పెంచడం తప్ప విద్యార్థుల సమగ్ర వికాసం పెంచేవారు బాగా తగ్గిపోయారు. విద్యలో రాణించాలంటే మౌళిక పరిజ్ఞానం అవసరం. భాషలో ప్రావీణ్యం సంపాదించాలంటే ముందు వ్యాకరణం నేర్చుకోవాలి. అలాగే లెక్కలు, ఫిజిక్, కెమిస్ట్రీ లాంటి వాటిలో రాణించాలంటే ప్రాథమిక సూత్రాలపై అవగాహన, పట్టు అవసరం. వాటికి అనుగుణమైన సూత్రాలు, వాటి పరిష్కార పద్ధతులు తెలుసుకోవాలి. అయితే పోటీ పెరిగిన ఇప్పటి పరిస్థితులలో మూల సూత్రాలను, విషయాన్ని బట్టీ పట్టిస్తున్నారు. దీని వల్ల పిల్లల్లో తర్కం, పరిష్కార నైపుణ్యాల కొరత కనిపిస్తోంది. కాబట్టి ముందు మీ అమ్మాయికి విద్యా సంబంధ నిపుణుల ద్వారా కౌన్సెలింగ్ చేయించండి. ఆమె ఎక్కడ వెనుకబడి ఉందో తెలుసుకుని మార్గాలు నేర్పిస్తారు. అలాగే సైకాలజిస్టు వద్ద కౌన్సెలింగ్ చేయిస్తేమంచిది. జ్ఞానం, పరిష్కార మార్గం, సరైన నైపుణ్యాలు అలవడి, ఆత్మవిశ్వాసం, ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరిగి భయం, ఆందోళన, ఒత్తిడి తగ్గి, లక్ష్యసాధనకు మార్గం సులభమవుతుంది. ❑

వ్యథ

# మనసు నిండా భక్తి

ఆధ్యాత్మికం

**పిల్లవాడు ఆటలాడుతుంటాడు.** సమయమే తెలియదా పిల్లవానికి ఆట పాటలతో తల్లిపిల్లవానిని చేరదీసి కడుపు నిండా తిండి పెడుతుంది. ఈ విషయంలో పిల్లవాని ఆట పాటలు భక్తుని ఆరాధనతో పోల్చవచ్చు. భక్తి భావంతో నిండిపోయిన ఆ భక్తుడు తన ఇష్ట దైవాన్ని సేవిస్తూ, ఆరాధిస్తూ ఉంటాడు. తల్లి లాంటి దైవం ఎంతకాలమని ఆ ఆటపాటలను (భక్తిని) చూస్తూ ఉండగలదు? కరుణించి తరణోపాయం చెబుతుంది. సరిగ్గా ఇదే జరిగింది మార్చి 4, 1912న. నా భార్య సాయీ సాహెబ్‌ను పూజించేందుకు ఆలస్యంగా వెళ్లినప్పటికి, తాను చేస్తున్న భోజనాన్ని ఆపివేసి ఆమెను పూజ చేసుకొనిచ్చాడు అని వ్రాశాడు ఆమె భర్త శ్రీ గణేశ్ కృష్ణ కపర్దే.

ఒకసారి శ్రీమతి కపర్దే ఒక పళ్లెం నిండుగా శిరా, పూరీ, అన్నం, పప్పు, పాయసం ఒడియాలు, అప్పడం, కోషింబర్ (ఉప్పు నిమ్మకాయ పిండిన వడపప్పు) తీసుకు వచ్చింది. ఆమె నైవేద్యంతో రాగానే



బాబా ఆతృతగా తన స్థానంలో నుండి లేచి, తన చౌక్కా చేతులు మడుచుకొని తాను మామూలుగా భోజనం చేసే చోటుకు వచ్చి కూర్చొని, ఆ పళ్లాన్ని తన దగ్గరకు లాక్కుని దాని మీద పెట్టిన మూతను తీసితినటానికి ఉపక్రమించారు అంటారు వి.బి.ఖేర్. ఆమె భక్తి అపూర్వమైనది. బాబా నైవేద్యాన్ని స్వీకరించే వరకు ఉపవాస వ్రతంలో ఉండేది. ప్రేమతో సమర్పించిన ఆ ఆహారాన్ని కొంత స్వీకరించి ఆమెకు తృప్తిని కలుగనియ్యి అన్నారు అక్కడ ఉన్నవారు. సాయి అంతటితో ఆగారా? సాయి శరణానంద భక్తులకు ఊది ఇచ్చేటప్పుడు తమ పాదాలను ముట్టుకున్నప్పుడు, తమ చరణ సేవ చేసేటప్పుడు భక్తులకు బాబా స్పర్శ అనుభవమయ్యేది. అప్పుడు కూడా ఆయన అందరినీ ముట్టుకోవటము, ప్రతి వారిని ఒకే విధంగా ముట్టుకోనివ్వటము చేసేవారు కాదు. ఆయన ఏ భక్తునికైనా ఉపదేశం ఇవ్వాలి అనుకొనప్పుడు, అతని విశ్వాసాన్ని భావాన్ని అనుసరించి ముట్టుకోనిచ్చేవారు. కొన్ని సార్లు అభ్యంతరం చెప్పేవారు. గౌరవనీయులయిన కపర్దే భార్యకు రాజారామ్ అనే మంత్ర జపాన్ని ఉపదేశించాలనుకున్నప్పుడు, మసీదులోనికి స్త్రీలు మధ్యాహ్న సమయంలో రాకూడదనే నియమాన్ని ప్రకటన పెట్టి ఆమెను అనుమతించారు. తమ చరణ సేవ చేసుకోవటానికి వీలుగా తమ కాళ్లను చాపి ఆమె చరణ సేవ చేస్తుండగా రాజారామ్, రాజారామ్ అని జపిస్తూండు అని మంత్రంగా చెప్పారు సాయి. సాయి మనందరకు ఆయన, చరణ సేవా భాగ్యము కలిగించు గాక.

- యం.పి.సాయినాథ్

# అరంగేట్రంలోనే సిక్సర్ సాధించిన అర్జున్ టెండూల్కర్



**అహ్మదాబాద్:** ఐపిఎల్‌లోభాగంగా అహ్మదాబాద్ మోడీ స్టేడియంలో గుజరాత్ ముంబయి జట్లమధ్య జరిగినపోటీలో దిగ్గజ క్రికెటర్ సచిన్ తనయుడు అర్జున్‌టెండూల్కర్ ఒక రికార్డుసాధించాడు. ఈ సీజన్‌లోనే ఐపిఎల్‌లో అరంగేట్రం చేసిన జూనియర్ టెండూల్కర్ తొలిసిక్సర్ కటొట్టాడు. తొమ్మిదోనెంబరుగా బ్యాటింగ్‌కు వచ్చిన అర్జున్ మోహిత్‌శర్మ బౌలింగ్‌లో బంతిని స్టాండ్స్‌లోకి పంపించాడు. ఈ మ్యాచ్‌లో తొమ్మిది బంతులాడిన జూనియర్‌సచిన్ 13 పరుగులుచేసి మోహిత్ బౌలింగ్‌లోనే ఔట్ అయ్యాడు. బౌలర్‌గా ఆకట్టుకున అర్జున్ బ్యాటింగ్‌లోనూ ఆకట్టుకోవడంపై సచిన్‌ఫ్యాన్స్ హర్షం వ్యక్తంచేస్తున్నారు. మ్యాచ్‌లో అర్జున్ టెండూల్కర్ సిక్సరే హైలైట్ అంటూ కామెంట్లు పెడుతున్నారు.

బ్యాటింగ్‌లోప్రమో షన్ ఇవ్వాలని చెపుతున్నారు. అర్జున్‌ను బ్యాటింగ్ ఆర్డర్‌లో ముందుకుపంపితే ముంబయి జట్టుకు మంచి మేలుజరు గుతుందని సిఫారసులు పోస్టులుపెడుతున్నారు. తండ్రిలాగే తనయుడు కూడా అంటూ ట్వీట్లు వైరల్ అవుతున్నాయి. సచిన్ టెండూల్కర్ తొలిసిక్స్, అర్జున్ టెండూల్కర్ తొలిసిక్స్ కొట్టిన ఫోటోలు షేర్‌చేస్తున్నారు. 2008 మే 14వ తేదీ సచిన్ తొలిసిక్స్ కొట్టాడని, అర్జున్‌టెండూల్కర్ 2023 ఏప్రిల్ 25న తొలిసిక్స్ కొట్టాడని సోషల్‌మీడియాలో పోస్టులు వైరల్ అవుతున్నాయి.

# డబ్ల్యుటిసి ఫైనల్ ప్రాక్టీస్ విస్మరించిన టీమిండియా!




**ముంబయి:** టీమిండియాకెప్టెన్ రోహిత్ శర్మ మాట తప్పాడని ప్రచారం. ఐపిఎల్ మోజులోపడి టీమిండియా డబ్ల్యుటిసి ఫైనల్స్ సన్నాహకాలను గాలికొదిలేసాడని విమర్శలుపెరిగాయి. ఐపిఎల్ 2023సీజన్‌ముగిసిన వెంటనే టీమిండియా ఇంగ్లండ్ వేదికగా ఆసీస్ వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌ఫైనల్ మ్యాచ్ ఆడాలి. జూన్ ఏడునుంచి 11 తేదీలమధ్య లండన్‌లోని ఓవల్ స్టేడియం వేదికగా ఈ మ్యాచ్‌జరుగుతుంది. పదేళ్లుగా టీమిండియా ఒక్క ఐసిసి టైటిల్‌కూడా గెలవలేదు. 2013 ఛాంపియన్స్‌ట్రోఫీ విజయం తర్వాత 2015 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2017 ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్, 2019 వన్డేప్రపంచకప్ సెమీఫైనల్, 2021 టి20 ప్రపంచకప్ లీగ్‌దశలోనే తిరిగి వచ్చేసింది. 2021 వరల్డ్‌టెస్ట్‌ఛాంపియన్‌షిప్‌ఫైనల్‌తోపాటు 2022 టి20 ప్రపంచకప్‌లోనూ సెమీస్‌లోనే ఓటమి పాలయింది. బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీని సాధించి డబ్ల్యుటిసి ఫైనల్ చేరిన టీమిండియా ఈమ్యాచ్‌కు అత్యంత ప్రాధాన్యత ఇస్తామని చెప్పింది. డబ్ల్యుటిసి టైటిల్ గెలిచి ఐసిసిట్రోఫీలలేమిని భర్తీచేస్తామని కెప్టెన్ రోహిత్ అన్నాడుకూడా. ఐపిఎల్ సీజన్ జరుగుతున్నా డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ కొనసాగుతాయని ఆటగాళ్ల వర్క్‌లోడ్‌ను బిసిసిఐ ప్రత్యేకంగాపర్యవేక్షిస్తుందనికూడా చెప్పాడు. పేసర్లు ఏజట్టులో ఉన్నా డ్యూక్‌బాల్స్‌తో నెట్‌ప్రాక్టీస్‌చేస్తారన్నాడు. ఐపిఎల్‌కారణంగా డబ్ల్యుటిసి ఫైనల్‌కుఎలాంటి లోటురాకుండాచూస్తామన్నాడు. కానీ ఐపిఎల్‌ప్రారంభం అయిన వెంటనే ఈ మాటలన్నీ రోహిత్ మరిచిపోయాడు. డబ్ల్యుటిసి ప్రిపరేషన్స్ మరిచిపోయాడన్న విమర్శలు వెల్లువెత్తారు. అలాగే బిసిసిఐకూడా పెద్దగా పట్టించుకన్నట్లు లేదు,. డబ్ల్యుటిసి ఫైనల్ జట్టును కూడా ముందురోజే ప్రకటించింది. నాకౌట్‌చేరిన జట్లలోని ఆటగాళ్లు ఇంగ్లండ్ బయలుదేరి టీమిండియా ప్రాక్టీస్ క్యాంప్‌లో పాల్గొంటారని బోర్డు వర్గాలు తెలిపాయి. 23నుంచి ఈప్రాక్టీస్ క్యాంప్ మొదలవుతుందని కోచ్‌రాహుల్‌ద్రవిడ్ 20నే ఇంగ్లండ్ బయలుదేరుతారని సమాచారం. మరోవైపు ఆసీస్‌మాత్రం తమ ఆటగాళ్లను ఇంగ్లండ్ పంపించి కౌంటీక్రికెట్ ఆడిస్తోంది. ఐపిఎల్ ఆడుతున్న క్రికెటర్లను మే 20లోపు ఇంగ్లండ్‌చేరాలని ఆదేశించింది.

ఆట



# విక్టరీ ట్రాక్‌పైకి సిద్ధమవుతున్న రాజస్థాన్

## నేడు సిఎస్కేతో రాజస్థాన్ రాయల్స్ ఢీ

**చెన్నై:** ఐపిఎల్ 2023 సీజన్‌లో వరుసగా రెండుమ్యాచ్‌ల్లో ఓటమి చవిచూసిన రాజస్థాన్‌రాయల్స్ మరో ఆసక్తికర పోరుకు సిద్ధం అవుతోంది. సొంతగడ్డపై గురువారం చెన్నై సూపర్ కింగ్స్‌తో అమీతుమీ తేల్చుకునేందుకు సిద్ధం అవుతోంది. ఆర్సీబీతో గత మ్యాచ్‌లో తృటిలో విజయం చేజార్చుకున్న రాజస్థాన్ చెన్నైతోజరిగే మ్యాచ్‌లో గెలుపొంది మళ్లీ విజయాల ట్రాక్‌లోకి రావాలనిచూస్తోంది. మరోవైపు చెన్నై సూపర్‌కింగ్స్ వరుసవిజయాలతోజోరుమీద ఉంది.

ఇరుజట్లమధ్య గురువారంనాటిపోరు ఉత్కంఠభరితంగా మారుతోంది. రాజస్థాన్ ఎలాంటి మార్పులు లేకుండా బరిలోకి దిగుతోంది. ఆర్సీబీతో దేవదత్ పడిక్కల్ అర్ధసెంచరీతో చెలరేగడంతో రియాన్‌పరాగ్‌మరోసారి బెంచ్‌కే పరిమితం అవుతాడు. తొలి మ్యాచ్‌ల్లో వరుసగా అవకాశాలు అందుకున్న రియాన్‌పరాగ్ దారుణంగా విఫలం అవడంతో జట్టునుంచి తప్పించారు.

గత రెండుమ్యాచ్‌ల్లోరాజస్థాన్ ఓడినా ఆతడినిమళ్లీ జట్టులోకి తీసుకొచ్చే ప్రయత్నం రాజస్థాన్ టీమ్‌మేనేజ్‌మెంట్‌చేయక పోవచ్చు. ఓపెనర్లుగా జోస్ బట్లర్, యశస్విజైస్వాల్‌లు అదిరిపోయే ఆరంభాలు అందిస్తున్నారు. అయితే రెండు మ్యాచ్‌ల్లో జోస్‌బట్లర్ ఘోరంగా విఫలం అయ్యాడు. దీనితో జట్టు ఛాన్స్‌లు దెబ్బతీసింది. ఫస్ట్‌డౌన్‌లో సంజూశాంసన్ ఆడుతుండగా నాలుగోస్థానంలో దేవదత్‌పడి క్కల్ బరిలోకి వస్తున్నాడు. ఐదో స్థానంలో షిమ్రాన్ హెట్‌మెయిర్, ఆరోస్థానంలో ధ్రువ్ జురేల్ ఫినిషర్‌పాత్రలో ఉన్నారు.

విధ్వంసకర బ్యాటింగ్‌తో రాజస్థాన్‌కు విజయాలు తెచ్చిన హెట్మెయిర్‌ఖ గత మ్యాచ్‌లో నిరాశపరిచాడు. ఆతడు బ్యాట్ వదిలితే రాజస్థాన్‌కు తిరుగుండదు. స్పిన్నర్లుగా రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్ర చాహల్ ఆడుతుంటే పేసర్లుగా ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, జాసన్ హోల్డర్‌లు బరిలోకి దిగనున్నారు.

సిఎస్కేతో రాజస్థాన్ తుదిజట్టు జోస్ బట్లర్, యశస్విజైస్వాల్, సంజూశాంసన్, దేవదత్‌పడిక్కల్, షిమ్రాన్ హెట్మెయిర్, ధృవ్‌జురేల్, రవి చంద్రన్ అశ్విన్, జాసన్ హోల్డర్, ట్రెంట్‌బౌల్ట్, సందీప్‌శర్మ, యుజ్వేంద్రచాహల్‌లు ఉంటారు.

# నాలక్ నా మేహా!

## బ్యాటింగ్‌లో నా క్రెడిట్ అంతా ఆమెదే: అక్షర్‌పటేల్

**న్యూఢిల్లీ:** ఢిల్లీకేపిటల్స్‌కు దక్కిన రెండు వరుసవిజయాలతో మంచి జోరుమీద ఉంది. సన్‌రైజర్స్‌తోజరిగిన మ్యాచ్‌లో అటు బ్యాట్‌తో పాటు బంతితోను మంచి ఆటను ప్రదర్శించిన అక్షర్‌పటేల్ విజయంలో కీలకపాత్రపోషించాడు. 34 పరుగులుచేసి జట్టు గౌరవప్రదమైన స్కోరుసాధించడంలో అక్షర్‌సపోర్టు ఎంతో ఉంది. ఆ తర్వాత రెండు వికెట్లు తీసి ఆకట్టుకున్నాడు. విజయంపై జట్టుపేసర్‌ముఖేష్‌కుమార్‌తో



అక్షర్‌మాట్లాడుతూ ఈక్రెడిట్ అంతా తన భార్య మేహాకు దక్కుతుందన్నాడు. లేడీ లక్ అవును నా విజయాల వెనుక రహస్యం ఆమే. అలాగే ఆటతీరుపై నా కాన్ఫిడెన్స్. గత ఏడాదిగా నా బ్యాటింగ్ సామర్థ్యంపై నాకు విశ్వాసం పెరిగింది. దీన్ని ఇలాగే కొనసాగిస్తాను. నిలకడగా ఫామ్‌ను ముందుకు తీసుకువెళతా. ఇక నా లేడీ లక్.ఓ డైటీషియన్‌కూడా. అంటూ అక్షర్ వివరించాడు. ఇందుకు సంబంధించిన విడియోను ఐపిఎల్ ట్విట్టర్‌లో పంచుకుంది. ఈ ఏడాదిజనవరిలో అక్షర్ మేహా వివాహబంధంతో ఒక్కటి అయిన సంగతి తెలిసిందే. రెండు వికెట్లు పడగానే ఇక బ్యాటింగ్ వంతు వచ్చిందని, డగౌట్‌లో కాఫీ ఆర్డర్‌చేసానని, నా చేతిలో కాఫీ కప్పు ఉండగానే ఇద్దరుక్రికెటర్లు పరుగున వచ్చి భాయ్ నీవంతు వచ్చింది. బ్యాటింగ్‌కువెళ్లు అన్నారు. కాఫీకూడా చల్లారింది. నేను బ్యాటింగ్‌కువెళ్లానని ఆరోజు అనుభవాన్ని అక్షర్ గుర్తుచేసుకున్నాడు. ఇక ఢిల్లీ కేపిటల్స్ తర్వాత మరోసారి హైదరాబాద్‌జట్టుతోనే తలపడుతోంది. ఈమ్యాచ్‌లో సన్‌రైజర్స్ ఆటతీరు ఎలా ఉంటుందన్నది వేచిచూడాల్సిందే.

# మేరా భాయ్, మేరాజాన్..

## సారా సపోర్టు ఎవరికి గిల్‌కా, అర్జున్‌కా?

**ముంబయి:** టీమిండియా ఆటగాడు గుజరాత్‌టైటాన్స్ ఓపెనర్ శుభ్‌మన్‌గిల్, సచిన్ ముద్దుల తనయ సారా టెండూల్కర్‌లమధ్య మంచి ఫ్రెండ్‌షిప్ ఉన్నమాట నిజమే సోషల్‌మీడియాలో వీరిద్దరికీ మంచి ఫాలోయింగ్ ఉంది. గిల్, సారాలు ప్రేమాయణం సాగిస్తున్నారని ఎప్పటినుంచోప్రచారం జరుగుతోంది. వీరిద్దరూ ఎప్పుడూ స్పందించకపోయినా వీరిపై సోషల్‌మీడియాలో పోస్టులు తెగ వైరల్ అయ్యాయి. గిల్ మంచిఫామ్‌లో ఉన్నపుడల్లా సారాపేరు సోషల్‌మీడియాలో వైరల్ అయింది. గుజరాత్ ముంబయి మ్యాచ్ తర్వాత వీరిద్దరిపై మళ్లీట్రోలింగ్ మొదలయింది. సారా సోదరుడు అర్జున్ ఈసీజన్‌లోముంబయి తరపున



అరంగేట్రంచేసాడు. గిల్ గుజరాత్ టైటాన్స్ తరపున ఓపెనర్‌గా ఉన్నాడు. ఈపోరులో గిల్, అర్జున్ టెండూల్కర్ ప్రత్యర్థులుగా బరిలోకి దిగారు. గుజరాత్ ఇన్నింగ్స్ రెండో ఓవర్‌లో అర్జున్ వేసిన బంతులను గిల్ ఎదుర్కొన్నాడు.ఆ తర్వాత మళ్లీ ఛాన్స్‌రాలేదు. ముంబయి మ్యాచ్‌లో సారా ఎవరికి సపోర్టుచేసిందంటూ నెటిజన్లు ట్విట్టర్‌లోమీమ్స్ వైరల్‌చేస్తున్నారు. సారా సపోర్టు సోదరుడికా లేదా బాయ్‌ఫ్రెండ్‌కా అంటూ కామెంట్లు పెట్టారు. ఎవరికి సపోర్టుచేయాలో తెలియక గందరగోళంలో ఉందంటూ నెటిజన్లు మీమ్స్‌పోస్టుచేస్తున్నారు. ఈమ్యాచ్‌లో గిల్ అర్ధసెంచరీచేయగా సారా సంతోషపడిందంటూ సినిమాల్లోని క్లిప్పింగ్‌లను ఎడిట్‌చేసి సందర్భానికి అనుగుణంగా మార్చి పోస్టులుపెట్టారు. ముంబయి, గుజరాత్ జట్లు రెండూ గెలవాలని సారా కోరుకుంటున్నట్లు మీమ్స్ సృష్టించి వదులుతుండటం విశేషం.

# లక్షల కోట్లతో బంగారం కొంటున్న ఆర్‌బిఐ

**ముంబై, ఏప్రిల్ 26:** కరోనా తర్వాత ఆర్థిక వ్యవస్థలో రిస్క్ అవర్షన్ ఏర్పడింది. దీని వల్ల ఆర్థికవ్యవస్థలు తీవ్రంగా ప్రభావితం అవుతాయి. ఇలాంటి అనిశ్చితులను ఎదుర్కోవడంలో బంగారం కీలక పాత్ర పోషిస్తుంది. ఇలాంటి ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొనేందుకు రిజర్వ్ బ్యాంకు ఆఫ్ ఇండియా తన వద్ద బంగారం నిల్వలను పెంచుకుంది. ఆర్‌బిఐ డేటాను పరిశీలిస్తే మార్చి 2020లో విదేశీ నిల్వల్లో కేవలం బంగారం వాటా 6 శాతంగా ఉంది. అయితే మార్చి 24, 2024న రిజర్వ్ బ్యాంకు బంగారం నిల్వలు 7.85 శాతానికి పెరిగాయి. అంటే విలువ ప్రకారం రూ.2.09లక్షల కోట్లు విలువైన బంగారం 2020లోఉండగా, ప్రస్తుతం దాదాపు రూ.3.75లక్షల కోట్ల ఖరీదైన గోల్డ్ ఉంది. ప్రపంచవ్యాప్తంగా ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు కొనసాగుతున్న తరుణంలో చాలా దేశాల సెంట్రల్ బ్యాంకులు బంగారం నిల్వలను పెంచుకునేందుకు చర్యలు చేపడుతున్నాయి. 2022లో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు తమ నిల్వలకు దాదాపు 70 బిలియన్ డాలర్ల విలువైన 1,136 టన్నుల బంగారాన్ని జోడించాయని వరల్డ్ గోల్డ్ కౌన్సిల్ డేటా వెల్లడించింది. అనిశ్చితితో కూడిన ఆర్థిక పరిస్థితుల్లో బంగారం అత్యంత సురక్షితమైనది, క్రాస్ బోర్డర్ కరెన్సీ మాదిరిగా పనిచేస్తుంది కాబట్టి సెంట్రల్ బ్యాంకులు పసిడి నిల్వలను పెంచుకున్నాయి. విదేశీ




పెట్టుబడిదారులు తమడబ్బును వెనక్కి తీసుకోవడం, యుఎస్ ఫెడ్ దూకుడుగా రేట్ల పెంపు వంటి కారణాలతో రూపాయి విలువ 2022లో భారీగా పడిపోయింది. డాలర్‌తో మారకపు విలువ 83 మార్కును దాటడం ఆందోళనను కలిగించింది. అలాగే బంగారం నిల్వలు భారీగా పెరగడానికి కరోనా మహమ్మారి, ఉక్రెయిన్ రష్యా యుద్ధం, అధిక ద్రవ్యోల్బణం, వడ్డీరేట్ల పెంపు వంటి అనేక కారణాలుగా నిలిచాయి. ఈ తరుణంలో బంగారం నిల్వలు పెరిగే ట్రెండ్ కొనసాగే అవకాశం ఉందని డీలర్లు అంచనా వేస్తున్నారు. చాలా సెంట్రల్ బ్యాంకులు కేవలం విదేశీ మారక నిల్వల్లో కరెన్సీలనే కాకుండా బంగారాన్ని కలిగిఉండేందుకు మొగ్గు చూపడమే కొనుగోళ్లకు అసలు కారణంగా నిలుస్తోంది.

## దాయాదికి ఆర్థికవేత్తల సలహా..

**ఇస్లామాబాద్, ఏప్రిల్ 26:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ పరిస్థితి రోజు రోజుకూ క్షీణిస్తోంది. మోయలేని అప్పుల భారానికి ద్రవ్యోల్బణం తోడై ఖర్చులు అమాంతం పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈక్రమంలో తనను తాను కాపాడుకుందుకు పాక్ భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫాలో అయిన మార్గాన్నే ఎంచుకోవాలని చూస్తోంది. ప్రస్తుత ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేందుకు చలామణిలో ఉన్న అత్యధిక విలువ కలిగిన 5వేల రూపాయల నోటును రద్దు చేయాలని పాకిస్థాన్‌కు చెందిన ఆర్థిక వేత్త ఒకరు సూచించారు. ఈ మార్గాన్ని అనుకరించిన భారతదేశంలో అద్భుత ఫలితాలు రావడంతో పాటు పన్ను వసూళ్లు కూడా పెరిగాయని వారు అన్నారు. విదేశీ మారక నిల్వల



క్షీణతను ఎదుర్కొంటున్న పాక్ ద్రవ్యోల్బణంతో పాటు పన్ను రాబడి తగ్గడాన్ని ఎదుర్కొంటోంది. ఈ క్రమంలో ఐఎంఎఫ్ నుంచి నిధులు రాకపోతే శ్రీలంక మాదిరిగానే డిఫాల్ట్ అయ్యే ప్రమాదంలో పడనుందని ఆర్థిక వేత్తలు హెచ్చరిస్తున్నారు. భౌతిక కరెన్సీ చెల్లింపుల వినియోగం వల్ల పన్నులు చెల్లించని అనధికారిక ఆదాయం పాక్ ఆర్థిక వ్యవస్థలో ఎక్కువైందని ఆర్థిక వేత్త చెప్పారు. ఈ క్రమంలో అధిక విలువ కలిగిన కరెన్సీ నోట్లను చెలామణి నుంచి రద్దు చేయాలని వీటిని ఎక్కువగా కలిగి ఉండేది ధనవంతులేనని వారు చెబుతున్నారు. రియల్ ఎస్టేట్ వంటి రంగాల్లో ఎక్కువగా పన్ను చెల్లించని డబ్బురొటేట్ అవుతోందని ఆర్థికవేత్త అన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో లావాదేవీలకు పాకిస్థాన్ కరెన్సీ వినియోగాన్ని తగ్గించి డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించాలని అన్నారు. దీనికి ముందు భారతప్రభుత్వం 2016లో రూ.500, రూ.1000 కరెన్సీనోట్లను రద్దు చేసింది. ఆర్థిక వ్యవస్థలోని నల్లధనాన్ని వెలికి తీయటమే లక్ష్యంగా మోడీప్రభుత్వం ఈ సాహసాన్ని చేసింది. ఆతర్వాత యుపిఐ సేవలను అందుబాటులోకి తీసుకురావడంతో డిజిటల్ చెల్లింపుల యుగం విజయవంతంగా కొనసాగుతోంది.

## కాగ్నిజెంట్ సిఇఒ తొలగింపు

**వాషింగ్టన్, ఏప్రిల్ 26:** బ్రియాన్ హంఫ్రీస్‌ను సిఇఒ పదవి నుంచి తొలగించినట్లు అమెరికాకు చెందిన ప్రముఖ దిగ్గజ టెక్ కంపెనీ కాగ్నిజెంట్ ప్రకటించింది. స్టాక్ ఎక్ఛేంజీ ఫైల్స్‌లో ఈ విషయాన్ని వెల్లడించిన కంపెనీ, హంఫ్రీస్ తొలగింపునకు గల స్పష్టమైన కారణాలు వెల్లడించలేదు. ఈ యేడాది కాగ్నిజెంట్ బోర్డ్ సభ్యులు సంస్థ వేగంగా పురోగమించడం, వ్యాపార కార్యకలాపాల్ని వేగవంతం చేయడం, ఆదాయ వృద్ధి వంటి అంశాలపై దృష్టి సారించింది. కాబట్టే సిఇఒ పదవీ బాధ్యతల్లో మార్పులు అవసరమని తాము విశ్వసిస్తున్నట్లు ఆ సంస్థ బోర్డ్ చైర్మన్ స్టీఫెన్ జె రోహ్లెడర్ తెలిపారు. సిఇఒ పదవి నుంచి తొలగించడంతో జనవరి 12 నుంచి మార్చి 15 వరకు కాగ్నిజెంట్‌లో సలహాదారులుగా పనిచేశారు. హంఫ్రీస్ సిఇఒ పదవి నుంచి తొలగించడంతో ఆయన స్థానాన్ని భారత్‌కు చెందిన టెక్ జాయింట్ ఇన్ఫోసిస్‌కు ప్రెసిడెంట్‌గా పని చేసిన రవికుమార్ భర్తీ చేసిన విషయం విదితమే. హంఫ్రీస్‌ను ఫైర్ చేయడానికి అనేక కారణాలు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆదాయం పడిపోవడం, వైస్ ప్రెసిడెంట్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్‌లు సంస్థను విడిచిపెట్టడం, వార్షిక ప్రాతిపదికన అట్రిషన్ రేటు పెరిగిపోవడం వంటి అంశాలు వెలుగులోకి వచ్చాయి. సిఇఒగా బాధ్యతలు నిర్వహించే సమయంలో హంఫ్రీస్‌కు



చెల్లించే పరిహారం భారీగా తగ్గినట్లు పలు నివేదికలు పేర్కొన్నాయి. 2021తో పోలిస్తే 2022లో హంఫ్రీస్ పరిహారం 9శాతం తగ్గిందని ప్రకటనలో తెలిపింది.

## లాభాల్లో సెన్సెక్స్, నిఫ్టీలు

**ముంబై, ఏప్రిల్ 26:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం లాభాల్లో ముగిసాయి. మాంద్యం భయాలతో అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు రావడంతో ఉదయం నష్టాలతో ప్రారంభమైన సూచీలు, తర్వాత క్రమంగా కోలుకుని వరుసగా ఐదో సెషన్‌లోనూ లాభాల్లో ముగిసాయి. చివరికి సెన్సెక్స్ 170 పాయింట్లు పెరగ్గా, నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగింది. ఉదయం 60,087 పాయింట్ల వద్ద సెన్సెక్స్ స్వల్ప నష్టాలతో ప్రారంభమై చివరికి 60,300.58 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 44.35 పాయింట్లు పెరిగి 17,813.60 పాయింట్ల వద్ద నిలిచింది. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఎల్‌అండ్‌టి, నెస్లే ఇండియా, హెచ్‌సిఎల్ టెక్నాలజీ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫిన్‌సర్వ్, ఎన్‌టిపిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటక్ మహీంద్రా బ్యాంకు, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు క్షీణించాయి. మంగళవారం ముగింపుతో పోలిస్తే బుధవారం డాలరుతో మారకంలో రూపాయి విలువ 15పైసలు పెరిగి 81.76 రూపాయల వద్ద నిలిచింది.




వాణిజ్యం

## దేశంలో తగ్గిపోతున్న బ్లూ కాలర్ ఉద్యోగులు!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగాల ఖాళీలు ఈ యేడాది మార్చి నాటికి 57.1 లక్షలకు పెరిగాయని ఓ నివేదిక తెలిపింది. 2021-22 ఆర్థిక సంవత్సరానికి ఖాళీల సంఖ్య 53.3 లక్షలుగా ఉండేది. గత కొన్నేళ్లలో బ్లూ కాలర్ ఉద్యోగాలకు డిమాండ్ గణనీయంగా పడిపోయిందని క్వెస్ కార్ప్ అనుబంధ సంస్థ బిలియన్ కెరీర్స్ డేటా వెల్లడించింది. దేశంలో బ్లూ కాలర్ ఉద్యోగుల సంఖ్య 2021-22లో 33.4 లక్షల నుంచి గత ఆర్థిక సంవత్సరానికి 20.1 లక్షలకు తగ్గిందని డేటా తెలిపింది. ముఖ్యంగా డెలివరీ సేవలు, డ్రైవర్, బిపిఒ, కస్టమర్ కేర్, డేటా ఎంట్రీ వంటి ఉద్యోగాలకు గిరాకీ తగ్గింది. ఫీల్డ్ సేల్స్, బిజినెస్ డెవలప్‌మెంట్, హెచ్‌ఆర్, అడ్మిన్, సెక్యూరిటీ గార్డ్ వంటి విభాగాల్లో ఉద్యోగుల సంఖ్య పెరిగింది. ఈ యేడాది ఫిబ్రవరితో పోలిస్తే మార్చిలో ఈ ఉద్యోగాలు క్షీణించాయి. దేశంలోని ప్రధాన నగరాల్లో బ్లూ కాలర్ ఉద్యోగాలకు అత్యధిక డిమాండ్ ఢిల్లీలో 54 శాతం పెరగ్గా, ఇ-కామర్స్, డెలివరీ సేవలు, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్ రంగాల్లో పెట్టుబడులు పెరగడం వల్ల ఢిల్లీలో గిరాకీ పుంజుకుందని కూడా గణాంకాలు తెలిపాయి. బెంగళూరు, హైదరాబాద్, పుణె నగరాల్లో గిరాకీ క్షీణించిందని బిలియన్ కెరీర్స్ నివేదిక తెలిపింది. ఇక దేశంలోని మొత్తం బ్లూ కాలర్ ఉద్యోగుల్లో మహిళలు కేవలం 15.74శాతం మాత్రమే ఉన్నారని, 84.26శాతం మంది పురుషులు ఉన్నట్లు నివేదిక పేర్కొంది.

## రతన్ టాటా వద్దకు పైలట్ల పంచాయతీ!

**న్యూఢిల్లీ, ఏప్రిల్ 26:** మానవ వనరుల విభాగం ఏకపక్ష నిర్ణయాలతో తమకు అన్యాయం జరుగుతోందని, వెంటనే జోక్యం చేసుకోవాలని కోరుతూ ఎయిరిండియా పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బంది 1500 సంతకాలతో కూడిన పిటిషన్‌ను ఎయిరిండియా మాతృసంస్థ, టాటా గ్రూప్ చైర్మన్ రతన్ టాటాకు పంపారు. ఈ యేడాది ఏప్రిల్ 17న పైలెట్లు, క్యాబిన్ క్రూ సిబ్బందికి చెల్లించేజీతాలు, కాంట్రాక్ట్‌లను ఎయిరిండియా సవరించింది. ఈనిర్ణయాన్ని పైలట్ల యూనియన్లు ఇండియన్ కమర్షియల్ పైలెట్ అసోసియేషన్, ఇండియన్ పైలట్స్ గిల్డ్‌లు వ్యతిరేకించాయి. తమని సంప్రదించకుండా హెచ్‌ఆర్ విభాగం కాంట్రాక్ట్ సవరణ, జీతభత్యాలపై నిర్ణయం తీసుకుందని ఆరోపించాయి. ఎట్టి పరిస్థితుల్లో ఈ కొత్త చెల్లింపుల్ని అంగీకరించబోమని స్పష్టం చేశాయి. రతన్ టాటాకు పంపిన పిటిషన్‌లో ఎయిరిండియా హెచ్‌ఆర్ విభాగం తీరుపై పైలట్లు అసంతృప్తి వ్యక్తం చేశారు. సంస్థలో తమకు విలువ లేదని, శ్రమకు తగ్గ గౌరవంలేదని వాపోయారు. ఆ కారణంతోనే విధులు నిర్వహించే సమయంలో శక్తి, సామర్థ్యాలపై ప్రతికూల ప్రభావంపడుతుందని పిటిషన్‌లో వెల్లడించారు. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విమానయాన సంస్థగాతీర్చిదిద్దుతున్న ఎయిరిండియా విజయంలో తాము భాగస్వాములమేనని, ప్రయాణికులకు సరికొత్త ఎక్స్‌పీరియన్స్ అందించేలా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత పరిస్థితుల్లో విమానయాన రంగం ఎదుర్కొంటున్న క్లిష్ట పరిస్థితుల్ని తాము అర్థం చేసుకున్నామని చెప్పారు. సమస్యల్ని పరిష్కరించుకుంటూ సంస్థతో కలిసి పని చేసేందుకు కట్టుబడి ఉన్నట్లు స్పష్టం చేశారు.



## రెట్టింపవుతున్న టిసిఎస్ జీతాలు!

**ముంబై, ఏప్రిల్ 26:** అంతర్జాతీయంగా నెలకొన్న ఆర్థిక అస్థిరతల నేపథ్యంలో టెక్ కంపెనీలు ఎలాంటి సంచలన ప్రకటనలు చేస్తాయోనని ఉద్యోగులు కొంత కాలంగా భయపడుతున్నారు. ఇలాంటి తరుణంలో దేశీయ ఐటి దిగ్గజం టిసిఎస్ గుడ్‌న్యూస్ అందించింది. ఇటీవల నాలుగో త్రైమాసిక ఫలితాలను విడుదల చేసిన అతిపెద్ద ఐటి సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ తాజాగా ఉద్యోగుల నైపుణ్యాలను పెంచడం, వారి వేతనాలను రెట్టింపు చేయాలని చూస్తోందని తెలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా 6 లక్షల మంది ఉద్యోగులను కలిగి ఉన్న సంస్థ జీతాల విషయంలో ఉన్న అసమానతలను తగ్గించాలని కంపెనీ యోచిస్తోంది. కరోనా తర్వాత అట్రిషన్ భారీగా పెరిగిన తరుణంలో కొత్త నియామకాలకు ఎక్కువ వేతనాలు ఆఫర్ చేయడం కంటే ఉద్యోగులకు మంచి హైక్స్ ఇవ్వడం ఉత్తమంగా భావిస్తోంది. కరోనా వల్ల పెరిగిన ఐటి ఉద్యోగుల డిమాండ్ కారణంగా ఒక కంపెనీలో ఉద్యోగులు మరో కంపెనీలో ఎక్కువ శాతం జీతం ఆఫర్ చేస్తున్నారంటూ కంపెనీలు మారుతూ వచ్చారని టిసిఎస్ ముఖ్య మానవ వనరుల అధికార మిలింద్ లక్కడ్ అన్నారు. అయితే ప్రస్తుతం కంపెనీ అంతర్గతంగా ఉద్యోగుల్లో ఉన్న జీతాల అసమానతను తగ్గించేందుకు పరిహారాన్ని వివిధ కార్యక్రమాల ద్వారా అప్‌గ్రేడ్ చేసుకునే అవకాశాన్ని పొందేలా ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఉద్యోగుల అట్రిషన్ రేటు పెరుగుతున్న సమయంలో వారి జీతం రెండింతలు అయ్యేందుకు అవకాశం కల్పిస్తూ, కంపెనీలోని వివిధ ప్రోగ్రాముల్లో ఎక్కువ మందిని ప్రవేశపెడుతోంది. వీటిని క్లియర్ చేసి ఉద్యోగుల సంఖ్య దాదాపు యేడాదికి కేవలం 10శాతంగానే ఉందని తెలుస్తోంది. ప్రస్తుతం కంపెనీలో 150 దేశాలకు చెందిన ఉద్యోగులు ఉండగా, వారిలో మహిళలసంఖ్య దాదాపు 35.7శాతమని కంపెనీ వెల్లడించింది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.